
مبرة الآل والأصحاب

# దైవప్రవక్త కుటుంబీకులు మరియు సహచరులు (రజి)

## ప్రేమ మరియు సామీప్యం

దైవప్రవక్త (స) కుటుంబీకులు మరియు సహచరుల (రజి) మధ్య గల మనోజ్ఞమయిన పరస్పర సంబంధాలను వెల్లడించే పోస్టర్లు




క్రోడీకరణ మరియు కూర్పు

**అలీ బిన్ హమ్ద్ తమీమీ**

మర్కజుల్ బుహూస్ వద్దరాసాత్ ఉపాధ్యక్షులు

తెలుగు అనువాదం :

**అఫ్రోజ్ అహ్మద్**



అల్‌మబర్రతుల్ ఆల్ వల్ అస్‌హాబ్

Ashshamiyah - KUWAIT

ప్రచురణ

అల్‌ఫారూఖ్ పబ్లికేషన్స్,

20/373, మస్తాన్‌వలీ స్ట్రీట్, కడప, ఆంధ్రప్రదేశ్

మబ్రతుల్ ఆల్ వల్ అస్హాబ్

# దైవప్రవక్త (స) కుటుంబీకులు మరియు సహచరులు (రజి)

# ప్రేమ మరియు సామీప్యం

## ప్రవక్త (స) కుటుంబీకులు మరియు సహచరుల (రజి) మనోజ్ఞమయిన పరస్పర సంబంధాలను వెల్లడించే పోస్టర్లు

క్రోడీకరణ మరియు కూర్పు

అలీ బిన్ హమ్ద్ తమీమీ

'మర్కజుల్ బుహూస్ వద్దరాసాత్ ' ఉపాధ్యక్షులు

తెలుగు అనువాదం :

అఫ్రోజ్ అహ్మద్

www.afroz.in

ప్రకాశకులు :

అల్‌ఫారూఖ్ పబ్లికేషన్స్,

20 / 373, మస్తాన్‌వలీ స్ట్రీట్, కడప. ఆంధ్రప్రదేశ్. ఇండియా

ఫోన్ : (08562) 245161

9440708070, 9441403883,

# మబ్రతుల్ ఆల్ వల్ అస్హాబ్

Post Box : 12421, Ashshamiyah - Code No. 7165 - KUWAIT

Ph : 2560203 - 2552340 - Fax : 2560346

www.almabarrah.net. Email : almabarrah@gmail.com

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

అమిత దయామయుడు, అమేయ కారుణ్యశీలి అయిన అల్లాహ్ పేరుతో...

ఎటువంటి మార్పులూచేర్పులు లేకుండా ఈ పుస్తకాన్ని ప్రచురించుకునే హక్కు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) కుటుంబీకులను మరియు సహచరులను (రజి) ప్రేమించేవారందరికీ ఉంది. ఒకవేళ ఇందులో ఏమయినా మార్పులు చేసి ప్రచురించదలుచుకుంటే మా కేంద్రం నుంచి వ్రాతపూర్వకమైన అనుమతిని పొందడం తప్పనిసరి.

తొలి ముద్రణ

హిజ్రీశకం 1439 - క్రీ.శ. 2018

మబర్రతుల్ ఆల్ వల్ అస్హాబ్

ISBN : 978-99906-674-1-7

అల్ఫారూఖ్ పబ్లికేషన్స్,

20 / 373, మస్తాన్వలీ స్ట్రీట్, కడప. ఆంధ్రప్రదేశ్. ఇండియా

ఫోన్ : (08562) 245161

9440708070, 9441403883

# Details of the Book

All rights are reserved with the Publisher


| | | |
|---|---|---|
| Original Book | : | Ahl-e-Baith aur Sahabah... Muhabbath aur Qaraabath |
| Author | : | Ali Bin Hamd Thameemee, Vice-President,<br>Vice-President of Markazul Buhoos Vaddaraasaath |
| Telugu Book | : | Daiva Pravaktha (S) Kutumbeekulu mariyu Sahacharulu<br>Prema mariyu Saameepyam |
| Telugu Translator | : | Afroz Ahmad (www.afroz.in)<br>Email : afrozahmad2014@gmail.com. Ph : 9160502153 |
| First Edition | : | April, 2018 |
| Copies | : | 5000 |
| Price | : | |
| Publisher | : | Al-Farooq Publications<br>D.No. 20 / 373, Mastanvali Street, Kadapa, A.P. India<br>Emails : alfarooqpublications@gmail.com<br>ciwskadapa@gmail.com Website : kadapaciws.org |
| Sponsor | : | Mabarrathul Aal Val Ashaab<br>Postbox : 12421, Ashshamiyah- Code No. 7165. KUWAIT<br>Ph : 2560203 - 2552340 - Fax : 2560346<br>www.almabarrah.net Email : almabarrah@gmail.com |
| Printing & Supervised by | : | Al-Baseer Graphics Ph: 9441055065 |

# విషయసూచిక

1. మబర్రహ్ స్థాపన మరియు దాని లక్ష్యాలు 6
2. ముందుమాట 7
3. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) మరియు ధార్మిక ప్రతినిధుల (ఖులఫాయె రాషిదీన్) మధ్య బంధుత్వాలు 9
4. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) కుమార్తెలు 11
5. హజ్రత్ అలీ (రజి) మరియు హజ్రత్ ఫాతిమహ్ (రజి) గారి శుభప్రదమైన వివాహం 13
6. హజ్రత్ అలీ (రజి) కు మరియు ఆయన సంతతికి ఇష్టమైన కొన్ని పేర్లు 15
7. దైవప్రవక్త (స) మరియు హజ్రత్ అబూబకర్ (రజి) ల మధ్య బంధుత్వాలు 17
8. ఇమామ్ జాఫర్ సాదిఖ్ గారి వాక్కు 19
9. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సంతతి మరియు హజ్రత్ ఉమర్ (రజి) ల మధ్య బంధుత్వాలు 21
10. నేను ఇద్దరు ఖలీఫాల కుమారుడిని 23
11. హజ్రత్ ఉస్మాన్ (రజి) దైవప్రవక్త (స) వంశంలో... 25
12. హజ్రత్ హసన్ బిన్ అలీ (రజి) 26
13. హజ్రత్ హుసైన్ బిన్ అలీ (రజి) 28
14. దైవప్రవక్త (స) సంతతి మరియు ఉస్మాన్ (రజి) సంతతి మధ్య బంధుత్వాలు 31
15. దైవప్రవక్త (స) సంతతి మరియు వారి పినతండ్రి కుమారుల మధ్య బంధుత్వాలు 33
16. హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ దైవప్రవక్త (స) వంశంలో 35
17. హజ్రత్ అలీ (రజి) సంతతి మరియు హజ్రత్ జుబైర్ (రజి) సంతతి మధ్య బంధుత్వాలు 37
18. హజ్రత్ అలీ (రజి) సంతతి మరియు హజ్రత్ తల్హ (రజి) సంతతి మధ్య బంధుత్వాలు 39
19. హుసైన్ బిన్ అలీ బిన్ అబూతాలిబ్ అల్లుళ్ళు దైవప్రవక్త సహచరుల (రజి) సంతానం నుంచి 41
20. ముహమ్మద్ అల్ బాఖర్ 43
21. ఇమామ్ జాఫర్ సాదిఖ్ 45
22. స్వర్గలోక ప్రవేశపు శుభవార్తను పొందిన పదిమంది దైవప్రవక్త సహచరులు (రజి) 47
23. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సతీమణులు 49
24. దైవప్రవక్త (స) సహచర్యం మరియు సామీప్యం... రెండింటినీ పొందినవారు 51
25. ఖలీఫాల (ఇస్లామీయ ధార్మిక ప్రతినిధులు), తల్హ (రజి) మరియు జుబైర్ (రజి) ల మనుమరాలు (కుమారుని కుమార్తె మరియు కుమార్తె యొక్క కుమార్తె) 53
26. ఖలీఫాల (ఇస్లామీయ ధార్మిక ప్రతినిధులు) ఆఖరి పరిపాలనా కాలం వరకు ఇస్లామీయ విజయాలు 55

# మబర్రహ్ స్థాపన మరియు దాని లక్ష్యాలు

' మబర్రతుల్ ఆల్ వల్ అస్హాబ్ ' అనేది కువైట్ ప్రభుత్వ గుర్తింపు పొందిన ఒక వైజ్ఞానిక మరియు పరిశోధనాత్మక సంస్థ. ఇది క్రీ.శ. 2005 లో స్థాపించబడింది. ఈ సంస్థ యొక్క ప్రధాన ఆశయాలు మరియు లక్ష్యాలు క్రింద పేర్కొనబడుతున్నాయి.

( 1 ) పవిత్రులయిన దైవప్రవక్త (స) కుటుంబీకులు మరియు సహచరుల (రజి) పట్ల ప్రేమను ముస్లింల హృదయాలలో జనింపజేయడం.

( 2 ) సమాజంలో ఇస్లామీయ ధర్మశాస్త్రీయ విజ్ఞానాన్ని వ్యాపింపజేయడం, ముఖ్యంగా దైవప్రవక్త (స) కుటుంబీకులు మరియు సహచరుల (రజి) ఆరాధనలు మరియు సామాజిక వ్యవహార సరళికి సంబంధించిన విజ్ఞానాన్ని వ్యాపింపజేయడం.

( 3 ) దైవప్రవక్త (స) కుటుంబీకులు మరియు సహచరుల (రజి) ఘనకార్యాలను వెల్లడించడం మరియు వారు ఖుర్ఆన్ మరియు సున్నత్‌ను వ్యాపింపజేసేందుకై, ముస్లింలను సంరక్షించేందుకై మరియు ధర్మాన్ని సంరక్షించేందుకై చేసిన త్యాగాల గురించి ప్రస్తావించడం.

( 4 ) దైవప్రవక్త (స) కుటుంబీకులు మరియు సహచరుల (రజి) విషయంలో ముస్లింలు ఎటువంటి అపోహలనయితే కలిగి ఉన్నారో వాటిని తొలగిస్తూ వివిధ ఇస్లామీయ వర్గాలను దగ్గరయ్యేలా చేయడం మరియు ముస్లిం సమాజ సమైక్యతకు దోహదపడే వాతావరణాన్ని స్థిరంగా నిలిపి ఉంచేందుకై కృషి చేయడం.

# ముందుమాట

సకల స్తోత్రాలూ తన సందేశహరుడిని మార్గదర్శకత్వం మరియు సత్యధర్మాన్ని ఇచ్చి, తద్వారా దానిని ధర్మాలన్నింటిపై ప్రాబల్యం వహించేలా చేసేందుకై పంపిన పరమ ప్రభువు కొరకే. సాక్ష్యం కొరకు ఆయన ఒక్కడే చాలు. ఆయన ఎవరినయితే మానవులందరి వైపుకు శుభవార్తను మరియు హెచ్చరికను అందజేసేవానిగా చేసి పంపాడో ఆ కారుణ్యమూర్తి అయిన దైవప్రవక్త (స) పై శుభాలు మరియు శాంతి వర్షించుగాక. అలాగే దైవప్రవక్త (స) కుటుంబీకులపై, ఆయన (స) సహచరులపై (రజి) మరియు తమ ప్రవక్త (స) యొక్క సున్నత్ (సంప్రదాయం) ను మన వరకు చేర్చిన పుణ్యాత్ములపై సైతం శాంతిశ్రేయాలు వర్షించుగాక.

ఈ ఇరవై నాలుగు పోస్టర్లు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) కుటుంబీకులు మరియు సహచరులు (రజి) పరస్పరం బంధువులనే విషయాన్ని ఋజువు చేస్తాయి. వారు ఖుర్ఆన్‌లో " వారు పరస్పరం కరుణాంతరంగులు " ( ఖుర్ఆన్, సూరతుల్ ఫతహ్ : 29 ) అని వర్ణించబడిన రీతిలోనే ఖచ్చితంగా మెలిగారు. దైవప్రవక్తల నాయకులయిన హజ్రత్ ముహమ్మద్ (స) సహచర్యంలో గడిపిన ఆ సహచరులే (రజి) మానవులలో ఉత్తములుగా పరిగణించబడతారు. వారి విశిష్టత ఏమిటంటే వారికి స్వయంగా దైవప్రవక్తే (స) తర్ఫీదునిచ్చారు. ఆ విధంగా దైవప్రవక్త (స) చేతుల మీదుగా తర్ఫీదును, శిక్షణను పొందిన ఆ వర్గానికి చెందినవారు మానవాళికి బోధకులుగా రూపొందారు :

ఈ పుస్తకంలో మేము దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) కుటుంబీకులు మరియు సహచరులకు చెందిన ఐదు లేదా ఆరు తరాల వరకు కొనసాగినటువంటి యాభైకి మించిన బంధుత్వాల గురించి పేర్కొన్నాము. ఇది వారి పరస్పర సంబంధాలు ఎంతో మనోజ్ఞంగా ఉండేవనే విషయానికి, వారు పరస్పరం స్నేహాన్ని మరియు ప్రేమను కలిగి ఉండేవారనే విషయానికి స్పష్టమైన ప్రమాణంగా నిలుస్తుంది.

పోస్టర్ ద్వారా విషయం క్లుప్తంగానే అయినా సులభమైన రీతిలో బోధపడుతుంది మరియు మనోమస్తిష్కాలలో నాటుకుపోతుంది. అందుకే 'మబ్రహ్' సంస్థ దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) మరియు సహచరుల (రజి) పరస్పర మనోజ్ఞమైన సంబంధాల స్పష్టీకరణ కొరకు ఈ విధానాన్ని అవలంబించడం జరిగింది.

ఇక్క అటువంటి కొన్ని విషయాలను సూచించడం ఆవశ్యకం :

( 1 ) ఈ పేర్లు మరియు బంధుత్వాలకు సంబంధించిన ప్రస్తావన షియా మరియు సున్నీ అనే రెండు వర్గాలకు చెందిన విశ్వసనీయ గ్రంథాలలో ఉన్నది.


( 2 ) చరిత్ర మరియు జీవిత చరిత్రలకు సంబంధించిన గ్రంథాలలో వివాహాలు కేవలం స్థూలంగా మాత్రమే ప్రస్తావించబడి ఉన్నాయి. వాస్తవానికి వారి మధ్య ఇంకా ఎన్నో బంధుత్వాలు నెలకొని ఉండేందుకు అవకాశముంది. కానీ వాటికి సంబంధించిన ప్రస్తావనను మనం కనుగొనలేకపోయి ఉండవచ్చు లేదా అసలు మన వద్దకు వాటికి సంబంధించిన సమాచారం చేరియుండకపోవచ్చు.

( 3 ) అరబ్బు సమాజంలో వివాహం మరియు అత్తవారింటి తరఫు బంధుత్వానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. వారు మంచి వంశచరిత్రను కలిగియున్నవారితోనే బంధుత్వాన్ని నెలకొల్పుకుంటారు. ఇస్లాం సైతం ఈ విషయాన్ని నిలిపియుంచింది. కానీ అది ధర్మపరాయణతను మరియు దైవభీతిని ప్రాధాన్యత ఇవ్వబడేందుకై ప్రామాణికమైనవిగా పేర్కొన్నది. కనుక అత్యుత్తమ వివాహ సంబంధాన్ని ఎంపిక చేయడమనేది ప్రాచీన ఇస్లామీయ సూత్రం. అది నేటికీ అదేవిధంగా స్థిరంగా ఉంది.

( 4 ) కేవలం ముస్లింలు మాత్రమే కాకుండా ప్రతి వ్యక్తీ తన పిల్లల కొరకు మంచి మరియు ప్రియమైన పేర్లను ఎంపిక చేస్తాడు. అలాగే ప్రియమైన వ్యక్తుల పేర్లనే తన పిల్లలకు పెట్టడాన్ని ఇష్టపడతాడు.

( 5 ) హాషిమ్ సంతతికి చెందినవారు ధర్మం మరియు వంశం విషయంలో తమకు కుఫూ (సామ్యం) గా పరిగణించబడేవారినే వివాహమాడతారు. అంతేకాకుండా తమకు కుఫూ (సామ్యం) గా పరిగణించబడనివారితో జరిగిన హాషిమ్ సంతతికి చెందినవారి వివాహాన్ని వారి కార్యనిర్వాహకులు తెంచేసేవారు. ఈ విషయానికి సంబంధించిన ఎన్నో దృష్టాంతాలు మనకు చరిత్రలో కనిపిస్తాయి.

సర్వ సృష్టికర్త అయిన అల్లాహ్ ఈ పుస్తకం యొక్క ప్రయోజనాన్ని సర్వత్రా వ్యాపింపజేయుగాక మరియు ముస్లింలను సత్యం ప్రాతిపదికన సమీకరించుగాక. ఆమీన్.


దైవప్రవక్త (స) కుటుంబీకులు
మరియు సహచరులు (రజి)
పరస్పరం బంధువులు మరియు స్నేహితులు
مبرة الآل والأصحاب
దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స)
మరియు ధార్మిక ప్రతినిధుల మధ్య బంధుత్వాలు
ఇద్దరు అల్లుళ్ళు
దైవప్రవక్త (స) యొక్క ఇద్దరు మామలు మరియు సమాధి సహచరులు
జున్నూరైన్
హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి)
వీరమరణం హి్జ్రీ. 35 లో
వివాహం హిజ్రత్ కు ముందు జరిగింది
రుఖయ్యాహ్ (రజి)
వివాహం బద్ర్ యుద్ధం తర్వాత జరిగింది
ఉమ్మె కుల్సూమ్ (రజి)
ముహమ్మద్
(సల్లల్లాహు అలైహి వసల్లమ్)
వివాహం బద్ర్ యుద్ధం తర్వాత జరిగింది
ఫాతిమహ్ (రజి)
హజ్రత్
అలీ బిన్ అబీ తాలిబ్ (రజి)
వీరమరణం హి్జ్రీ. 40 లో
అబూబకర్ సిద్దీఖ్ (రజి)
మరణం హి్జ్రీ. 13 లో
వివాహం హిజ్రత్ కు ముందు జరిగింది
ఆయిషహ్ (రజి)
హఫ్సహ్ (రజి)
వివాహం హి్జ్రీ. 3 లో
అల్‌ఫారూఖ్
ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి)
వీరమరణం హి్జ్రీ. 23 లో
తండ్రీకూతుళ్ళ సంబంధం
వివాహ సంబంధం
దైవప్రవక్త (స) కుమార్తెలు
దైవప్రవక్త (స) సతీమణులు
దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ఈ విధంగా పేర్కొన్నారు :
నా సున్నత్ (సంప్రదాయం) మరియు మార్గదర్శకత్వాన్ని పొందినటువంటి నా ధార్మిక ప్రతినిధుల (ఖులఫాయె
రాషిదీన్) సున్నత్ (సంప్రదాయం) ను గట్టిగా పట్టుకోండి. ( సుననె అర్‌బఅహ్, ముస్నద్ అహ్మద్ )
www.almabarrah.net. E-mail : almabarrah@gmail.com. Ph : 2560203 - 2552340 - Fax : 2560346. Post Box G 12421, Asshamia - Code No: 71655 - Kuwait

# మొదటి పోస్టర్

## దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) మరియు ధార్మిక ప్రతినిధుల (ఖులఫాయె రాషిదీన్) మధ్య బంధుత్వాలు

ఈ పోస్టర్ ద్వారా దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) మరియు నలుగురు ధార్మిక ప్రతినిధుల (ఖులఫాయె రాషిదీన్) మధ్య ఉండిన సామాజిక సంబంధాల గురించి తెలుస్తుంది. అందరికంటే ముందు ఇస్లాంను స్వీకరించిన హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) తమ ప్రియతమ కుమార్తె అయిన హజ్రత్ ఆయిషహ్ (రజి) గారికి దైవప్రవక్త (స) తో వివాహం జరిపించారు. ఆవిడ (రజి) దైవప్రవక్త (స) కు చెందిన, పిన్న వయస్కురాలయిన, అవివాహితురాలిగా ఉండిన సమయంలో వివాహమాడిన ఏకైక సతీమణిగా, మూడవ సతీమణిగా పరిగణించబడతారు. కానీ ఆయన (స) సతీమణులందరిలోకెల్లా అందరికంటే ఎక్కువగా హదీసులను ఆవిడే ఉల్లేఖించారు. చివరకు దైవప్రవక్త (స) సహచరులు (రజి) సైతం ఆవిడ (రజి)నే ధార్మిక అంశాల విషయంలో సంప్రదించేవారు.

దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) మరణం వరకు విశ్వాసుల మాతృమూర్తి అయిన హజ్రత్ ఆయిషహ్ (రజి) ఆయన (స) వైవాహిక బంధంలోనే ఉన్నారు. హిజ్రీశకం 57 లో ఆవిడ (రజి) ఈ ప్రపంచం నుంచి నిష్క్రమించారు.

దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ఆవిడ (రజి) వంతు రోజే, ఆవిడ (రజి) ఒడిలోనే పరమపదించారు మరియు ఆవిడ (రజి) గదిలోనే ఖననం చేయబడ్డారు. దీనిద్వారా విశ్వాసుల మాతృమూర్తి అయిన హజ్రత్ ఆయిషహ్ (రజి) గారు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) తో కలిగి ఉండిన సామీప్యాన్ని మరియు ప్రేమను చక్కగా అంచనా వేయవచ్చు.

ఈ విధంగా హజ్రత్ అబూబకర్ (రజి) దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) కు మామగారవుతారు. అలాగే ఆయన (రజి) మరణించిన తర్వాత దైవప్రవక్త (స) ప్రక్కనే ఖననం చేయబడి ఆయన (స) సహచర్యాన్ని స్థిరంగా కొనసాగించినవారయ్యారు. సర్వ సృష్టికర్త అయిన అల్లాహ్ పవిత్రమైన, గౌరవనీయ వ్యక్తి ప్రక్కన కేవలం తనకు ప్రియమైన వ్యక్తికి మాత్రమే స్థానాన్ని ప్రసాదిస్తాడు.

అదేవిధంగా హజ్రత్ ఉమర్ (రజి) గారి కుమార్తె అయిన, అత్యధికంగా ఉపవాసాలు పాటించే మరియు తహజ్జుద్ నమాజ్ చదివే హజ్రత్ హఫ్సహ్ (రజి) కు విశ్వాసుల మాతృమూర్తి అయ్యే (అనగా దైవప్రవక్త (స) సతీమణి అయ్యే) గౌరవం ప్రాప్తమయింది. ఆవిడను దైవప్రవక్త (స) హిజ్రీశకం 3 లో వివాహమాడారు. దైవప్రవక్త (స) పరమపదించేంత వరకు ఆవిడ (రజి) ఆయన (స) వైవాహిక బంధంలోనే ఉన్నారు. ఆవిడే హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) మరియు ఇతర సహచరులు (రజి) క్రోడీకరించిన ఖుర్ఆన్ వ్రాతప్రతిని సంరక్షించారు. ఆ ఖుర్ఆన్ ప్రతి ఆవిడ (రజి) వద్దే ఉంచబడింది.

ఇస్లాంను స్వీకరించినప్పటి నుంచి నేటివరకు హజ్రత్ ఉమర్ (రజి) దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) తో కలిగియుండిన సహవాసం స్థిరంగా ఉన్నది. ప్రళయదినాన సైతం ప్రజలు తమ సమాధుల నుంచి లేపబడే సమయంలోనూ ఆయన (రజి) యొక్క సహవాసం స్థిరంగా ఉంటుంది. ఎందుకంటే ఆయన (రజి) సైతం దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ప్రక్కనే ఖననం చేయబడి ఉన్నారు. ఇది వారి పరస్పర మనోజ్ఞమయిన సంబంధాలకు సంబంధించిన స్పష్టమైన దృష్టాంతం.

దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) తో హజ్రత్ ఉస్మాన్ (రజి) మరియు హజ్రత్ అలీ (రజి) లు కలిగియుండిన సామాజిక మరియు సామూహిక సంబంధాలకు సంబంధించిన వివరణ ఇన్షా అల్లాహ్ (అల్లాహ్ చిత్తమయితే) పోస్టర్ రూపంలో ముున్ముందు పొందుపరచబడుతుంది.

# రెండవ పోస్టర్

## దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) కుమార్తెలు

ఈ పోస్టర్ లో దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) కుమార్తెల జీవిత చరిత్రను క్లుప్తంగా పేర్కొనడం జరిగింది. ఆయన (స) కుమార్తెలందరూ విశ్వాసులే. వారందరికీ హిజ్రత్ ( మక్కా నుంచి మదీనహ్‌కు అల్లాహ్ ఆదేశానుసారం వలసపోవడాన్ని ఇస్లామీయ పరిభాషలో 'హిజ్రత్' అని పేర్కొంటారు) చేసే సౌభాగ్యం లభించింది. వారందరి మాతృమూర్తి మహిళల నాయకురాలయిన, విశ్వాసుల మాతృమూర్తి అయిన హజ్రత్ ఖదీజహ్ బిన్‌తె ఖు యలిద్ (రజి).

అందరిలోకెల్లా పెద్ద కుమార్తె పేరు జైనబ్ (రజి). ఆవిడ (రజి) దైవదౌత్యానికి పది సంవత్సరాల పూర్వం ప్రభవించారు. ఆవిడ అబ్దె మునాఫ్ సంతతికి చెందిన, తమ పినతల్లి కుమారుడయిన అబుల్ ఆస్ బిన్ రబీత్ ను వివాహమాడారు. ఆయన ద్వారా ఆవిడకు 'అలీ' అనే ఒక కుమారుడు, ఉమామహ్ అనే కుమార్తె పుట్టారు. అలీ బాల్యంలోనే మరణించారు. ఉమామహ్ (రజి) ను హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ (రజి) హజ్రత్ ఫాతిమహ్ (రజి) పరమపదించిన తర్వాత వివాహమాడారు.

ఆ తర్వాత రెండవ కుమార్తె పేరు హజ్రత్ రుఖయ్యహ్ (రజి). ఆవిడకు హిజ్రత్ చేసే సౌభాగ్యం ప్రాప్తమయింది. ఆవిడ (రజి) దైవదౌత్యానికి ఏడు సంవత్సరాల ముందు పుట్టారు. ఆవిడ (రజి) అబూలహబ్ కుమారుడితో విడాకులు పొందిన తర్వాత హజ్రత్ ఉస్మాన్ (రజి) ను వివాహమాడారు. ఆవిడ (రజి) తమ భర్త అయిన హజ్రత్ ఉస్మాన్ (రజి) తో కలిసి అబీసీనియాకు హిజ్రత్ చేశారు. ఆయన ద్వారా ఆవిడకు 'అబ్దుల్లాహ్' అనే ఒక కుమారుడు పుట్టారు. (ఆ కుమారుడు బాల్యంలోనే మరణించడం జరిగింది) ఆ తర్వాత ఆవిడ (రజి) మదీనహ్ వైపుకు హిజ్రత్ చేశారు. బద్ర్ యుద్ధ సమయంలో హిజ్రీ. 2 వ సంవత్సరంలో ఆవిడ (రజి) ఈ నశ్వరమయిన ప్రపంచం నుంచి నిష్క్రమించారు.

ఆవిడ (రజి) తర్వాత మూడవ కుమార్తె పేరు ఉమ్మె కుల్‌సూమ్ (రజి). ఆవిడ (రజి) దైవదౌత్యానికి ముందు మరియు హజ్రత్ రుఖయ్యహ్ (రజి) తర్వాత ప్రభవించారు. ఆవిడ (రజి) కూడా మదీనహ్ వైపుకు హిజ్రత్ చేశారు. ఆవిడ (రజి) సోదరి అయిన హజ్రత్ రుఖయ్యహ్ (రజి) మరణించినప్పుడు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) హజ్రత్ ఉమ్మె కుల్‌సూమ్ (రజి) ను హజ్రత్ ఉస్మాన్ (రజి) కు ఇచ్చి వివాహం జరిపించారు. ఆవిడకు సంతానం కలుగలేదు. ఆవిడ (రజి) హిజ్రీ. 9 వ సంవత్సరంలో పరమపదించారు.

ఆ తర్వాత నాల్గవ కుమార్తె మహిళలందరికీ నాయకురాలయిన, రెండు కుసుమాలయిన హజ్రత్ హసన్ (రజి) మరియు హజ్రత్ హుసైన్ (రజి) ల మాతృమూర్తి అయిన హజ్రత్ ఫాతిమహ్ (రజి). ఆవిడ (రజి) దైవదౌత్యానికి ఒక సంవత్సరం పూర్వం పుట్టారు. ఆవిడ (రజి) దైవప్రవక్త (స) కుమార్తెలందరిలోకెల్లా చిన్నవారయినప్పటికీ అందరిలోకెల్లా శ్రేష్ఠులయిన కుమార్తె. ఆవిడ (రజి) వివాహం హిజ్రీ. 2 వ సంవత్సరంలో ధార్మిక ప్రతినిధి అయిన హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ (రజి) తో జరిగింది. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) పరమపదించిన ఆరునెలలకే ఆవిడ (రజి) సైతం హిజ్రీ 11 వ సంవత్సరంలో ఈ ప్రపంచం నుంచి నిష్క్రమించారు.

హజ్రత్ ఫాతిమహ్ (రజి) కాకుండా దైవప్రవక్త (స) యొక్క మిగిలిన ముగ్గురు కుమార్తెలూ దైవప్రవక్త (స) జీవితకాలంలోనే మరణించడం జరిగింది. హజ్రత్ ఫాతిమహ్ (రజి) దైవప్రవక్త (స) మరణం తర్వాత ఆరు నెలల వరకు ఈ ప్రపంచంలో సజీవంగా ఉన్నారు. విశ్వసనీయమైన మరియు ప్రామాణికమైన చారిత్రక గ్రంథాలు వీరందరూ దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) కుమార్తెలనే విషయం పట్ల ఏకీభావాన్ని కలిగి ఉన్నాయి. ఈ విషయాన్నే సూచిస్తూ ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ పదాన్ని ( 'బనాత్ ' అనగా 'కుమార్తెలు') ఉపయోగించాడు. ఈ పదం (బనాత్) బహువచనాన్ని సూచిస్తుంది. హదీసులలోనూ ఈ విషయానికి సంబంధించిన ఋజువు లభిస్తుంది. ప్రాచీన కాలానికి చెందిన ఇస్లామీయ పండితులు సైతం ఈ విషయంలో ఏకీభవించియున్నారు. మేము ఈ పోస్టర్‌లో (27) వివిధ రకాల ఆధారాలను పేర్కొన్నాము. వాటి ద్వారా ఈ విషయం వెల్లడవుతుంది. ఇక ఎవరయితే ' కేవలం హజ్రత్ ఫాతిమహ్ (రజి) మాత్రమే దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) యొక్క ఏకైక కుమార్తె, మిగిలినవారందరూ ఆయన (స) పెంపుడు కుమార్తెలు' అని పేర్కొంటారో వారి వాదం నిరాధారమయినది మరియు తప్పయినది.

దైవప్రవక్త (స) కుటుంబీకులు
మరియు సహచరులు
ప్రేమ మరియు సామీప్యం...

# హజ్రత్ అలీ బిన్ అబూతాలిబ్ (రజి) మరియు హజ్రత్ ఫాతిమహ్ (రజి) యొక్క శుభప్రదమైన వివాహం

## స్థలకాలములు : (1)



బద్ర్ యుద్ధం నుంచి వెనుదిరిగి వచ్చిన తర్వాత హి్జ్రీ. 2 లో మదీనాలో ఈ వివాహం జరిగింది

## వివాహ సందేశం :



హజ్రత్ అబూబకర్ (రజి), హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) మరియు హజ్రత్ సఅద్ బిన్ మఆజ్ (రజి) లు హజ్రత్ అలీ (రజి) కు వివాహ సందేశాన్ని అందజేయవలసిందిగా సలహా ఇచ్చారు. ( 1 )

## (2) వలీమహ్ :

హజ్రత్ సఅద్ (రజి) వలీమహ్ కొరకు ఒక పొట్టేలును జబహ్ చేశారు. కొంతమంది అన్సారీలు కొన్ని సాత్ (234 తులాల బరువు) ల మొక్కజొన్నను తీసుకొచ్చారు (2)



## ఇల్లు :



దైవప్రవక్త సహచరులయిన హజ్రత్ హారిసహ్ బిన్ నుఅ్మాన్ అన్సారీ (రజి) ఆయనకు తమ ఇంటిని కానుకగా సమర్పించారు. (3) (5)

## మహర్ :




హజ్రత్ అలీ (రజి) చే హజ్రత్ ఉస్మాన్ (రజి) చేతుల మీదుగా నాలుగు వందలదిర్హములకు తమ కవచాన్ని అమ్మారు. ఆయన (రజి) 400 దిర్హములను తీసుకున్నప్పుడు హజ్రత్ ఉస్మాన్ (రజి) ఆ కవచాన్ని ఆయనకు కానుకగా తిరిగి ఇచ్చేశారు. హజ్రత్ అలీ (రజి) దిర్హములను మరియు కవచాన్ని రెండింటినీ స్వీకరించారు. ( 4 )


## పెళ్ళి ఏర్పాటు :



దైవప్రవక్త (స) ఆదేశానుసారం అబూబకర్ (రజి), బిలాల్ (రజి) మరియు సల్మాన్ ఫార్సీ (రజి) వస్తుసామగ్రినంతటినీ కొన్నారు. అవి : దుప్పటి, కొన్ని చర్మపు ముక్కలు, నీటితో నిండిన తోలుసంచి, కడవలు, ఖైబర్ చొక్కాయ మరియు తిరగలి (4)



(٢) فضائل الصحابة للإمام أحمد بن حنبل حديث (١١٧٨)



(١) كشف الغمة للأربلي ٢٤٢/١





# మూడవ పోస్టర్

## హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ మరియు హజ్రత్ ఫాతిమహ్ (రజి) గారి శుభప్రదమైన వివాహం

ఈ పోస్టర్ లో పలు ప్రామాణికమైన గ్రంథాల ఆధారంగా (వాటికి సంబంధించిన స్కాన్ చేయబడిన ఫోటోలు క్రింద పొందుపరచబడ్డాయి) మీరు హజ్రత్ అలీ (రజి) మరియు హజ్రత్ ఫాతిమహ్ (రజి) ల వివాహంలో దైవప్రవక్త (స) సహచరులు ఎంతగా ముందడుగు వేసి పాలుపంచుకున్నారో గ్రహించి ఉంటారు. దానికి కారణంగా ప్రేమ మరియు స్నేహం తప్ప మరేది కాగలదు? ఈ కొన్ని వాస్తవాలు మీ ముందు ఉన్నాయి. అప్పుడు మీరే స్వయంగా నిర్ణయించండి :

1 - హిజ్రీ 2 వ సంవత్సరంలో బద్ర్ యుద్ధం తర్వాత హజ్రత్ అలీ (రజి) కు హజ్రత్ ఫాతిమహ్ (రజి) ను వివాహం చేసుకోవలసిందిగా సలహాను ఇచ్చిన సహచరలు వీరే : హజ్రత్ అబూబకర్ (రజి), హజ్రత్ ఉమర్ (రజి) మరియు హజ్రత్ సఅద్ బిన్ మఆజ్ (రజి).

2 - హజ్రత్ అలీ (రజి) యొక్క మహర్ హక్కును స్వయంగా హజ్రత్ ఉస్మాన్ (రజి) చెల్లించారు. అది ఏవిధంగానంటే హజ్రత్ అలీ (రజి) గారి కవచాన్ని హజ్రత్ ఉస్మాన్ (రజి) నాలుగు వందల దిర్హములకు కొన్నారు. అలాగే హజ్రత్ అలీ (రజి) గారి ఆత్మ గౌరవాన్ని దృష్టిలో ఉంచుకుంటూ, మేలు మరియు శ్రేష్ఠతల భావన లేకుండా హజ్రత్ అలీ (రజి) దిర్హములను తీసుకున్నప్పుడు హజ్రత్ ఉస్మాన్ (రజి) ఆ కవచాన్ని ఆయన సేవలో కానుకగా సమర్పించేశారు.

3 - అన్సార్లు ( మదీనాకు హిజ్రత్ చేసి వచ్చిన మక్కాకు చెందిన ముస్లింలకు సహకరించిన మదీనాకు చెందిన ముస్లింలను 'అన్సార్లు' అని పిలుస్తారు) ఆ వివాహం పట్ల ఎంతగా సంతోషించారంటే హజ్రత్ సఅద్ (రజి) ఒక పొట్టేలును జబహ్ (ధర్మశాస్త్రానుసారం జంతువును వధించడాన్ని 'జబహ్ చేయడం' అని పేర్కొంటారు) చేసి వలీమహ్ విందుకు సంబంధించిన ఏర్పాట్లు కావించారు. అలాగే కొంతమంది అన్సార్లు సైతం మొక్కజొన్నను తీసుకొచ్చారు.

4 - అన్సార్లు అంతటితో సరిపుచ్చలేదు. మరొక అన్సారీ అయిన హజ్రత్ హారిసహ్ బిన్ నుఅమాన్ అన్సారీ (రజి) దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) కు పొరుగున ఉన్న తమ ఇంటిని హజ్రత్ అలీ (రజి) మరియు హజ్రత్ ఫాతిమహ్ (రజి) ల సేవలో కానుకగా సమర్పించేశారు.

5 - అంతేగాకుండా ఆ నవ దంపతుల కొరకు దైవప్రవక్త సహచరులు (రజి) ఇంటి సామగ్రిని సైతం కొనుగోలు చేశారు. వారిలో హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) అగ్రగామిగా ఉన్నారు !

ఆ నవ దంపతుల సుఖం కొరకు దైవప్రవక్త సహచరులు (రజి) ఏ అవకాశాన్ని జారవిడిచారు?

అసలు ఏ ఆచరణలు వారిని ఇందుకై ప్రేరేపించాయి ? వారు దేనిని ఆశించారు ?

ఏమీ లేదు. అదంతా దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) మరియు ఆయన (స) కుటుంబీకుల పట్ల వారు కలిగియుండిన ప్రేమ మరియు స్నేహం యొక్క వ్యక్తీకరణ తప్ప మరేమీ కాదు.


దైవప్రవక్త (స) సంతతి మరియు సహచరులు

ప్రేమ మరియు సామీప్యం...

# హజ్రత్ అలీ (రజి) కు మరియు ఆయన సంతతికి ఇష్టమైన కొన్ని పేర్లు

### ప్రేమ మరియు విశ్వసనీయత

ఈ రెండు విషయాలే హజ్రత్ అలీ (రజి) ను, ఆయన సంతనాన్ని మరియు ఆయన సంతతిని తమ పిల్లలకు ఈ పేర్లను పెట్టేలా ప్రేరేపించాయి. ఎందుకంటే ఒక వ్యక్తి తన పిల్లలకు తాను ద్వేషించే, తనకు శత్రువులయినవారి పేర్లను పెట్టడు. అతడు తన దృష్టిలో అన్నింటికంటే శ్రేష్ఠమయిన, ఇష్టమైన, ప్రీతిపాత్రమయిన పేర్లనే వారికి తన పిల్లల కొరకు ఎంపిక చేస్తాడు.




**గమనిక :** ఈ వంశవృక్షం కేవలం కొన్ని నామాలు మరియు సంతతితో కూడుకొని ఉంది. హజ్రత్ అలీ (రజి) గారి సంతానం మరియు ఆయన సంతతికి చెందిన ఎందరివో పేర్లు స్థలాభావం కారణంగా ప్రస్తావించబడలేదు. వారిలో ప్రస్ఫుటమైనవి (ఫాతిమహ్), (జైనబ్) మరియు (జాఫర్).

తండ్రి మరియు సంతానం మధ్య గల సంబంధం

దైవప్రవక్త సహచరులు (సహాబీ)

### ప్రధాన ఆధార గ్రంథాలు

- తారీఖె దమష్ఖ్ అజ్ ఇబ్నె అసాకిర్
- అత్తబఖాతుల్ కుబ్రా అజ్ ఇబ్నె సఅద్
- జమ్హరహ్ అన్సాబుల్ అరబ్ అజ్ ఇబ్నె హజబ్
- నస్బె ఖురైష్ అజ్ జుబైర్ బిన్ బకార్
- ఉమ్దతుత్తాలిబ్ అజ్ ఇబ్నె అన్బహ్
- అన్సాబుల్ అష్రఫ్ అజ్ బలాజరీ
- తారీఖుల్ యాఖూబీ
- మఖాతిలుత్తాలిబీన్ అజ్ ఇబ్నె ఫరజ్ అస్ఫిహానీ
- మున్తహియుల్ ఆమాల్ అజ్ అబ్బాస్ ఖమీ
- అల్ మహ్బర్ అజ్ ఇబ్నె హబీబ్
- అల్ అసీలీ అజ్ ఇబ్నె తఖ్తఖీ
- కష్ఫుల్ గమహ్ అజ్ అర్బలీ
- అల్ ఇర్షాద్ అజ్ ముఫీద్
- ముఅ్జమ్ రిజాలుల్ హదీస్ అజ్ ఖూఈ
- ముస్తద్రికాత్ ఇల్ముర్రిజాల్ అజ్ అలీ
- నమాజీ షాహర్వదీ

# నాల్గవ పోస్టర్

**హజ్రత్ అలీ (రజి) కు మరియు ఆయన సంతతికి ఇష్టమైన కొన్ని పేర్లు**

కాస్త ఈ శుభప్రదమైన వంశవృక్షాన్ని పరిశీలించండి !

అబూబకర్, ఉమర్ మరియు ఉస్మాన్ లు కర్బలా యుద్ధంలో పాల్గొని వీరమరణామృతాన్ని గ్రోలుతారు !

అలీ బిన్ అబూతాలిబ్ కుమారులయిన అబూబకర్, హసన్ బిన్ అలీ బిన్ అబూతాలిబ్ కుమారులయిన అబూబకర్ మరియు ఉమర్, హుసైన్ బిన్ అలీ బిన్ అబూతాలిబ్ కుమారులయిన ఉమర్ మరియు ఉమ్ముల్ బనీన్ కలాబియహ్ కడుపున పుట్టిన అలీ బిన్ అబూ తాలిబ్ (రజి) యొక్క మరో ఇద్దరు కుమారులయిన అబ్బాస్ మరియు ఉస్మాన్ లు కర్బలా యుద్ధంలో పాల్గొని అదే యుద్ధంలో వీరమరణం కూడా పొందారు.

ఇంకా మేము అలీ బిన్ అబూతాలిబ్ (రజి), అందరికంటే చివరగా మరణించిన కుమారులయిన ఉమర్ బిన్ అలీ మరియు హుసైన్ బిన్ అలీ (రజి) కుమారులయిన ఉమర్ మరియు ఉస్మాన్ లను కూడా విస్మరించలేదు.

ఈ వ్యవహారం ఇక్కడితో నిలిచిపోదు. ఆరవ సంతతితో సంబంధాన్ని కలిగియున్న మూసా బిన్ కాజిమ్ సైతం తన ఇద్దరు కుమారులకు అబూబకర్ మరియు ఉమర్ అని పేర్లు పెట్టారు !

ఒకవేళ మీరు ముహాజిర్లను (మక్కా నుంచి మదీనహ్‌కు హిజ్రత్ చేసిన ముస్లింలు) మరియు అన్సార్లను (మక్కా నుంచి మదీనాకు హిజ్రత్ చేసి వచ్చిన ముస్లింలకు సహకరించిన మదీనాకు చెందిన ముస్లింలు) మరియు దైవప్రవక్త సహచరులను (రజి) నిజమైన రీతిలో ప్రేమించే, వారి విలువను, స్థాయిని గుర్తించిన దైవప్రవక్త (స) కుటుంబీకులను చూడాలనుకుంటే ఇలా చూడండి !

జాఫర్ సాదిఖ్ తమ కుమార్తెకు 'ఆయిషహ్' అని పేరు పెట్టారు !

మూసా కాజిమ్ తమ కుమార్తెకు 'ఆయిషహ్' అని పేరు పెట్టారు !

జాఫర్ బిన్ మూసా అల్ కాజిమ్ తమ కుమార్తెకు 'ఆయిషహ్' అని పేరు పెట్టారు !

అలీ అర్రజా తన కుమార్తెకు 'ఆయిషహ్' అని పేరు పెట్టారు !

అలీ అల్‌హాదీ బిన్ ముహమ్మద్ అల్ జవ్వాద్ తన కుమార్తెకు 'ఆయిషహ్' అని పేరు పెట్టారు !

పాఠకులారా !... విశ్వసనీయమైన గ్రంథాలు వీరి పరస్పర సంబంధాలు, ప్రేమ మరియు సామరస్యానికి సంబంధించిన దృష్టాంతాలతో నిండియున్నాయి. ఆ తర్వాత కూడా మీరు మమ్మల్ని మోసకారులయిన ప్రాచ్యపండితులు మరియు వారికి వత్తాసు పలికే వ్యక్తులు పలికే 'దైవప్రవక్త (స) కుటుంబీకులు మరియు ఆయన సహచరులు (రజి) పరస్పరం శత్రువులు మరియు అసూయ చెందేవారు' అనే మాటను అంగీకరించవలసిందిగా కోరుతారా?

లేదు. ఎంతమాత్రం కాదు. మేము ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ మాటను అంగీకరించలేము. అలాగే ముస్లింల విషయంలో వారు పాల్పడే మోసాల నుంచి మరియు కుతంత్రాల నుంచి మేము అల్లాహ్ సన్నిధిలో విముక్తిని ప్రకటిస్తున్నాము.

దైవప్రవక్త (స) సంతతి మరియు సహచరులు

ప్రేమ మరియు సామీప్యం...

# దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) మరియు హజ్రత్ అబూబకర్ (రజి) సంతతి మధ్య బంధుత్వాలు

مبرة الآل والأصحاب

అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు: " హజ్రత్ ముహమ్మద్ (స) అల్లాహ్ యొక్క ప్రవక్త. ఆయనతో పాటు ఉన్నవారు అవిశ్వాసుల పట్ల కఠినంగా వ్యవహరిస్తారు మరియు పరస్పరం కరుణాంతరంగులు " (సూరతుల్ ఫతహ్ / 29 ). మరొకచోట అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు: " మీరుఇలా చెప్పెయ్యండి: నేను దీనికిగాను మీ నుంచి ఎటువంటి ప్రతిఫలాన్నీ కోరడం లేదు, బంధుత్వపు ప్రేమను తప్ప" (సూరతుష్షూరా, 23). ఈ వంశవృక్షం ప్రాతిపదికన ముస్లింలకు చెందిన విశ్వసనీయమైన గ్రంథాలు 'దైవప్రవక్త (స) సంతతి మరియు దైవప్రవక్త సహచరుల (రజి) మధ్య ఏకీభావ సంబంధం ఉంది. ఇరువురూ తమ సంతానానికి ఒకరికి చెందిన పేర్లను మరొకరు పెట్టుకున్నారు. ఉపద్రవం తలెత్తడానికి ముందు మరియు తర్వాత సైతం వారి మధ్య బంధుత్వాలు స్థిరంగా ఉన్నాయి.' అనే విషయానికి సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. దీనినిబట్టి దైవప్రవక్త (స) సంతతి, దైవప్రవక్త సహచరులు (రజి) మరియు వారి తర్వాత ప్రభవించినవారి మధ్య నిత్యం మంచి స్నేహపూర్వక సంబంధాలు స్థిరంగా కొనసాగాయనే విషయానికి మరింత మద్దతు లభిస్తుంది. కనుక చరిత్రలో జరిగిన కుట్రల పట్ల, మోసాల పట్ల అప్రమత్తులయి ఉండాలి.

ఇస్లామీయ చరిత్రలో కొన్ని సంఘటనలు : (1) దైవప్రవక్త (స) మరణం హిజ్రీ 11 లో. (2) సఖీఫహ్ సంఘటన హిజ్రీ 11 లో. (3) జమల్ యుద్ధం : హిజ్రీ 36 లో జమాదియుల్ ఆఖిర్ నెలలో (4) సిఫ్ఫీన్ యుద్ధం : హిజ్రీ 37 లో సఫర్ మాసంలో. (5) హజ్రత్ అలీ (రజి) వీరమరణం హిజ్రీ 40 లో రమజాన్ నెలలో. (6) హజ్రత్ హసన్ బిన్ అలీ (రజి) మరణం హిజ్రీ 49 లో (7) హజ్రత్ హుసైన్ (రజి) వీరమరణం : కర్బలా లో హిజ్రీ 61 లో ముహర్రమ్ నెలలో.

పాఠకులారా ! మీరు ఈ ఆరు బంధుత్వాలను పరిశీలించినప్పుడు విదితమయ్యే విషయమేమిటంటే ఈ శుభప్రదమైన బంధుత్వాలలో పురుషులందరూ దైవప్రవక్త (స) సంతతికి చెందినవారు మరియు స్త్రీలందరూ అబూబకర్ సిద్దీఖ్ (రజి) సంతతికి చెందినవారు. దీనినిబట్టి వారందరి మధ్య పరస్పరం గాఢమైన సంబంధాలున్నట్లుగా విదితమవుతుంది. విశేషమేమిటంటే ఎన్నో వివాహాలు కర్బలా ఉపద్రవం తర్వాత జరిగాయి.

ఇక్కడ పేర్కొనబడిన బంధుత్వం గురించి తెలుసుకునేందుకై (అ) మరియు (ఆ) అనే సంకేతాలు వాడబడ్డాయి మరియు రెండు గడులలో పేర్కొనబడ్డ ఆరు బంధుత్వాలను పరస్పర బంధుత్వాన్ని వెల్లడించేందుకై ఒకే రంగు ఉపయోగించబడింది. భర్తను (అ) అనే సంకేతం ద్వారా గుర్తించవచ్చు. భార్యను (ఆ) అనే సంకేతం ద్వారా గుర్తించవచ్చు.

ఈ శుభప్రదమైన వివాహాలను షేఖ్ ముఫీద్ తమ గ్రంథం (అల్ ఇర్‌షాద్, పేజీ / 270) లో, ముహమ్మదుల్ అత్‌లమీ హాఇరీ (తరాజిమ్ అత్‌లామున్నిసా, పేజీ / 278) లో, ఇబ్నె అన్‌బహ్ (ఉమ్‌దతుత్తాలిబ్, పేజీ / 225) లో, ఇబ్నె తఖ్‌తఖీ ( అల్ అసీలీ, పేజీ / 149) లో మరియు మస్‌అబ్ అజ్జుబైరీ (నస్‌బె ఖురైష్) లో ధృవీకరించారు.

- అబ్దుల్ ముత్తలిబ్
  - అబ్దుల్లాహ్
    - ముహమ్మద్ (స) — అ - 1
      - హిజ్రత్ కు పూర్వం ఆయిషహ్ (రజి) తో వివాహమయింది మరియు హిజ్రత్ తర్వాత అత్తవారింటికి చేరుకోవడం జరిగింది
  - అబూ తాలిబ్
    - జాఫర్
      - అబ్దుల్లాహ్
        - ఇస్‌హాఖ్ * — అ-3 — కర్బలా తర్వాత ఉమ్మె హాకీమ్‌ను వివాహమాడారు
    - అలీ బిన్ అబూతాలిబ్
      - హసన్ అస్సబత్ — అ-2 — హిజ్రీ. 49 కు పూర్వం హాఫ్సహ్ ను వివాహమాడారు
        - హసన్ ముసన్నా
          - అబ్దుల్లాహ్ మహజ్
            - మూసా అల్‌జూన్ * — అ-5 — హిజ్రీ. 154 కు పూర్వం ఉమ్మె సల్‌మహ్‌ను వివాహమాడారు
      - హుసైన్ షహీద్
        - అలీ జైనుల్ ఆబిదీన్
          - ముహమ్మద్ బాఖర్ * — అ-4 — హిజ్రీ. 80 కు పూర్వం ఉమ్మె ఫర్వహ్ తో వివాహమయింది
          - అబ్దుల్లాహ్
            - ఇస్‌హాఖ్ — అ-6 — హిజ్రీ రెండవ శతాబ్దం మధ్యకాలంలో కుల్‌సుమ్‌ను వివాహమాడారు

- అబూబకర్ సిద్దీఖ్
  - అబ్దుర్రహ్మాన్
    - అబ్దుల్లాహ్
      - తల్‌హ
        - ముహమ్మద్
          - ఉమ్మె సల్‌మహ్ — ఆ - 5
    - హాఫ్సహ్ — ఆ 2
  - ముహమ్మద్
    - ఖాసిమ్ ఫఖీహ్
      - ఉమ్మె హకీమ్ — ఆ - 3
      - ఉమ్మె ఫర్వహ్ — ఆ - 4
      - అబ్దుర్రహ్మాన్
        - ఇస్మాఈల్
          - కుల్‌సుమ్ — ఆ-6
  - విశ్వాసుల మాతృమూర్తి ఆయిషహ్ — ఆ - 1

# ఐదవ పోస్టర్

## దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) మరియు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) ల మధ్య బంధుత్వాలు

ఈ పోస్టర్ ద్వారా మనకు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) మరియు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) ల మధ్య ఏర్పడిన ఆరు బంధుత్వాల గురించి తెలుస్తుంది.

ఇందులో అన్నింటికంటే గొప్పదయిన, శ్రేష్ఠమయిన బంధుత్వాన్ని పొందే భాగ్యం దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) మరియు హజ్రత్ ఆయిషహ్ (రజి) ల వైవాహిక జీవితానికి ప్రాప్తమయింది. హిజ్రత్‌కు ఒక సంవత్సరం ముందు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) తో హజ్రత్ ఆయిషహ్ (రజి) వివాహం జరిగింది. హి॥జ్రీ. 2 వ సంవత్సరంలో హజ్రత్ ఆయిషహ్ (రజి) మెట్టినింటిలోకి అడుగుపెట్టారు. దైవప్రవక్త (స) పరమపదించేంత వరకు ఆవిడ (రజి) దైవప్రవక్త (స) వైవాహిక బంధంలోనే ఉన్నారు. అయితే బంధుత్వానికి సంబంధించిన ఈ పరంపర ఇంతటితో నిలిచిపోతుందా? లేదు. ఎంతమాత్రం కాదు. ఈయన దైవప్రవక్త (స) మనుమడు. హసన్ మరియు కొన్ని మూలాలలో హుసైన్ హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) గారి మనుమరాలిని (హఫ్సహ్ బిన్తె అబ్దుర్రహ్మాన్ ) వివాహమాడారు. ( చూడండి : అన్సాబుల్ అష్రాఫ్ అజ్ బలాజరీ 1 / 381, మరియు అల్‌మహ్‌బర్ అజ్ ఇబ్నె హబీబ్ ( 448 )

ఆ తర్వాత హజ్రత్ హసన్ (రజి) గారి మునిమనుమడు ( మూసా అల్‌జూన్ బిన్ అబ్దుల్లాహ్ అల్‌మహజ్ బిన్ హసన్ అల్‌ముసన్నా) హజ్రత్ అబూబకర్ (రజి) గారి మనుమడి యొక్క మనుమడి కుమార్తెను ( ఉమ్మె సల్మహ్ బిన్తె ముహమ్మద్ బిన్ తల్హ బిన్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూ బకర్ సిద్దీఖ్ (రజి)) వివాహం చేసుకున్నారు. ( అన్సాబుల్ అష్రాఫ్ 1 / 407, నస్బె ఖురైష్ 1 / 20, అల్ ఫఖ్రీ ఫీ అన్సాబ్ అత్తాలిబీన్

1 / 36, ఉమ్దతుత్తాలిబ్, పేజీ / 113 )

ఆ తర్వాత హుసైన్ (రజి) వంశంతో సంబంధాన్ని కలిగియున్న ముహమ్మద్ అల్ బాఖర్ (రజి) దాదాపుగా హి॥జ్రీ. 80 లో ఉమ్మె ఫర్వహ్ బిన్తె ఖాసిమ్ బిన్ ముహమ్మద్ బిన్ అబూబకర్ ను వివాహం చేసుకున్నారు. ఆయనకే జాఫర్ సాదిఖ్ పుట్టారు. ( మూలగ్రంథాలన్నీ ఈ విషయంలో ఏకీభవించి ఉన్నాయి )

అదేవిధంగా ఇస్హాఖ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ అలీ బిన్ హుసైన్ కుల్సుమ్ బిన్తె ఇస్మాఈల్ బిన్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఖాసిమ్ బిన్ ముహమ్మద్ బిన్ అబూబకర్ ను వివాహం చేసుకున్నారు. ( నస్బె ఖురైష్ 1 / 24 )

అలాగే జాఫర్ తయ్యార్ వంశంతో సంబంధాన్ని కలిగియున్న ఇస్హాఖ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ జాఫర్ బిన్ అబూ తాలిబ్ గారు జాఫర్ సాదిఖ్ మాతృమూర్తి (ఉమ్మె ఫర్వహ్) సోదరిని (ఉమ్మె హకీమ్ బిన్తె ఖాసిమ్ బిన్ ముహమ్మద్ బిన్ అబూబకర్) వివాహం చేసుకున్నారు. ఆవిడ జాఫర్ సాదిఖ్ గారికి పినతల్లి అవుతుంది. ( అష్జరతుల్ ముబారకహ్ అజ్ ఫఖ్రుర్రాజీ )

ఈ పోస్టర్‌లో క్రింద పేర్కొనబడిన విషయాలు గమనార్హమయినవి :

( 1 ) వీటిలో అత్యధిక బంధుత్వాలు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) గారి మరణం తర్వాతే ఏర్పడ్డాయి. కనుక ఈ బంధుత్వాలు ఏర్పడడానికి ఏవయినా రాజకీయ లేదా ఆర్థిక విషయాలు కారకమయ్యాయని చెప్పలేము. వాస్తవానికి ఇవి ఆ రెండు సంతతుల మధ్య గల పరస్పర ప్రేమ మరియు స్నేహానికి బుజువులుగా నిలుస్తాయి.

( 2 ) పురుషులందరూ దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సంతతితో సంబంధాన్ని కలిగియుంటే, స్త్రీలు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) సంతతితో సంబంధాన్ని కలిగియున్నారు. అమ్మాయి తరఫువారికి వివాహ సంబంధిత సందేశం అబ్బాయి తరఫువారి నుంచి అందుతుందనే విషయం సుస్పష్టం. దీనినిబట్టి దైవప్రవక్త (స) సంతతికి చెందినవారి ఆసక్తి స్పష్టమైన రీతిలో వెల్లడవుతుంది.

( 3 ) సఖీఫహ్, సిఫ్ఫీన్, జమల్ మరియు కర్బలా వంటి సంఘటనల తర్వాత సైతం వారి మధ్య వైవాహిక సంబంధాలు ఏర్పడడమనేది ముస్లిం సమాజం సర్వ సాధారణంగా మరియు దైవప్రవక్త (స) సంతతికి చెందినవారు ప్రత్యేకంగా విభేదాలకు దూరంగా ఉన్నారనే విషయానికి స్పష్టమైన ఆధార ప్రమాణంగా నిలుస్తుంది. కానీ కొంతమంది ప్రాచ్య పండితులు మరియు వారికి వత్తాసు పలికేవారు నేటికీ ముస్లిం సమాజపు సమైక్యతను ఛిన్నాభిన్నం చేసి ఉపద్రవాన్ని రేకెత్తించే ఉద్దేశ్యంతో ఈ సంఘటనలను అతిశయోక్తితో పొందుపరిచేందుకు ప్రయత్నించడంలో నిమగ్నులయి ఉన్నారు.


మబ(్రతుల్ ఆల్ వల్ అస్హాబ్

# ఇమామ్ జాఫర్ సాదిఖ్ (రజి) గారి వాక్కు

## (నాకు అబూబకర్ సిద్దీఖ్ (రజి) రెండు పర్యాయాలు పుట్టుకనిచ్చారు) *

మొదటి పుట్టుక : ఇమామ్ జాఫర్ సాదిఖ్ గారి తల్లి అయిన ఉమ్మె ఫర్వహ్ బిన్తె ఖాసిమ్ బిన్ ముహమ్మద్ బిన్ అబూబకర్ (రజి) గారి ద్వారా

రెండవ పుట్టుక : ఇమామ్ జాఫర్ సాదిఖ్ గారి అమ్మమ్మ అయిన అస్మా బిన్తె అబ్దుర్రహ్మాన్ బిన్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) గారి ద్వారా




అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు: " హజ్రత్ ముహమ్మద్ (స) అల్లాహ్ యొక్క (ప్రవక్త. ఆయనతో పాటు ఉన్నవారు అవిశ్వాసుల పట్ల కఠినంగా వ్యవహరిస్తారు మరియు పరస్పరం కరుణాంతరంగులు " (సూరతుల్ ఫతహ్ / 29 ). మరొకచోట అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు: " మీరుఇలా చెప్పెయ్యండి: నేను దీనికిగాను మీ నుంచి ఎటువంటి (ప్రతిఫలాన్నీ కోరడం లేదు, బంధుత్వపు (ప్రేమను తప్ప" (సూరతుష్షూరా, 23). ఈ వంశవృక్షం (ప్రాతిపదికన ముస్లింలకు చెందిన విశ్వసనీయమైన (గ్రంథాలు 'దైవ(ప్రవక్త (స) సంతతి మరియు దైవ(ప్రవక్త సహచరుల (రజి) మధ్య ఏకీభావ సంబంధం ఉంది. ఇరువురూ తమ సంతానానికి ఒకరికి చెందిన పేర్లను మరొకరు పెట్టుకున్నారు. ఉప(ద్రవం తలెత్తడానికి ముందు మరియు తర్వాత సైతం వారి మధ్య బంధుత్వాలు స్థిరంగా ఉన్నాయి.' అనే విషయానికి సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. దీనినిబట్టి దైవ(ప్రవక్త (స) సంతతి, దైవ(ప్రవక్త సహచరులు (రజి) మరియు వారి తర్వాత (ప్రభవించినవారి మధ్య నిత్యం మంచి స్నేహపూర్వక సంబంధాలు స్థిరంగా కొనసాగాయనే విషయానికి మరింత మద్దతు లభిస్తుంది. కనుక చరి(త్రలో జరిగిన కు(ట్రల పట్ల, మోసాల పట్ల అ(ప్రమత్తులయి ఉండాలి.

* ఉమ్దతుత్తాలిబ్ ఫీ నస్బె ఆలె అబీ తాలిబ్ అజ్ ఇబ్నె అన్బహ్, పేజీ / 345 - కష్ఫుల్ గమహ్ ఫీ మఅ్రిఫతుల్ అఇమ్మహ్ అజ్ అర్బలీ 2 / 347 - అల్ అసీలీ ఫీ అన్సాబుత్తాలిబీన్ అజ్ ఇబ్నె తఖ్తఈ, పేజీ / 149
తహ్జీబుల్ కమాల్ అజ్ మజీ, 5 / 75 - తహ్జీబ్ అత్తహ్జీబ్ అజ్ ఇబ్నె హజర్ అస్ఖలానీ - అల్కాషిఫ్ అజ్ జహబీ, 1 ( 295 ( నెంబర్ 798 )

- ఈ ఇద్దరి పుట్టుకకు సంబంధించిన (ప్రస్తావన ఎన్నో ఆధార (గ్రంథాలలో ఉన్నది. ఉదాహరణకు : కష్ఫుల్ గమహ్ అజ్ అర్బలీ, 2 / 347 ( తా / దారుల్ అజ్వాత్ )

ఇస్లామీయ చరి(త్రలో కొన్ని సంఘటనలు : (1) దైవ(ప్రవక్త (స) మరణం హి(జీ 11 లో. (2) సఖీఫహ్ సంఘటన హి(జీ 11 లో. (3) జమల్ యుద్ధం : హి(జీ 36 లో జమాదియుల్ ఆఖిర్ నెలలో (4) సిఫ్ఫీన్ యుద్ధం : హి(జీ 37 లో సఫర్ మాసంలో. (5) హజ్రత్ అలీ (రజి) వీరమరణం హి(జీ 40 లో రమజాన్ నెలలో. (6) హజ్రత్ హసన్ బిన్ అలీ (రజి) మరణం హి(జీ 49 లో (7) హజ్రత్ హుసైన్ (రజి) వీరమరణం : కర్బలా లో హి(జీ 61 లో ముహ(రమ్ నెలలో.

# ఆరవ పోస్టర్

**నాకు హజ్రత్ అబూబకర్ (రజి) రెండు పర్యాయాలు పుట్టుకనిచ్చారు.**

**రండి ! నేను మీకు ఒక విచిత్రమైన విషయాన్ని తెలుపుతాను.**

ఈయన జాఫర్ బిన్ ముహమ్మద్ బిన్ అలీ బిన్ హుసైన్ బిన్ అలీ బిన్ అబూ తాలిబ్ (రజి). ఈయన 'సాదిఖ్' అనే బిరుదుతో ప్రసిద్ధులయ్యారు. ఈయన తమ తాతగారయిన అబూబకర్ సిద్దీఖ్ (రజి) పట్ల గర్విస్తారు. ఈయన వంశవృక్షం రెండు రీతులలో అబూబకర్ (రజి) వరకు చేరుతుంది. ఈయన మాతృమూర్తి పేరు ఉమ్మె ఫర్వహ్ బిన్తె ఖాసిమ్ (ఫఖీహ్ మదీనహ్) బిన్ ముహమ్మద్ బిన్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) ( ఇది మొదటి పుట్టుక )

ఉమ్మె ఫర్వహ్ బిన్తె ఖాసిమ్ మాతృమూర్తి అస్మా బిన్తె అబ్దుర్రహ్మాన్ బిన్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) ( ఇది రెండవ పుట్టుక ).

దైవభీతిపరుడు కాని వ్యక్తితో తాను సంబంధాన్ని కలిగియుండడం పట్ల జాఫర్ సాదిఖ్ గారు గర్వించేందుకు అవకాశముందా?

ముహమ్మద్ అల్ బాఖర్ ను ఏ విషయం ఉమ్మె ఫర్వహ్‌ను వివాహమాడేలా ప్రేరేపించింది?

పాఠకులారా ఈ వివాహం ఎప్పుడు జరిగిందో కాస్త పరిశీలించారా? ఈ వివాహం దాదాపుగా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) మరణించిన 70 సంవత్సరాల జరిగింది !

కనుక ఈ వివాహానికి దోహదపడిన కారకం రాజకీయమైనదీ కాదు, ఆర్థికమైనదీ కాదు. కేవలం ప్రేమ, విశ్వసనీయత మరియు అత్యుత్తమ మహిళ అన్వేషణంలో ఈ వివాహం జరిగింది.


నిజంగానే ఆ మహిళ ఒక ఇమామ్‌ను కన్నారు. ఎవరా ఇమాము ? ఆ ఇమామ్; జాఫర్ సాదిఖ్ గారు !

ఇస్లామీయ ధర్మశాస్త్రం (ఫిఖహ్) మరియు ఇతర శాస్త్రాలలో ఆయన ప్రసిద్ధి చెందడం మాత్రమే కాకుండా సహీహ్ ముస్లిమ్ మరియు సుననె అర్బఅహ్ లో ఎన్నో హదీసులు ఆయన ద్వారా ఉల్లేఖించబడ్డాయి.

అలా ఎందుకు జరగదు, ఆయన తండ్రి ముహమ్మద్ అల్ బాఖర్ అయినప్పుడు. అలాగే ఆయన మేనమామ ఖాసిమ్ బిన్ ముహమ్మద్ మదీనహ్‌కు చెందిన ప్రసిద్ధ ఇస్లామీయ ధర్మశాస్త్ర పండితులు. ఆయన ఎక్కడయితే పోషించబడ్డారో, ఎక్కడయితే ఖననం చేయబడ్డారో ఆ మదీనహ్ నగరమూ జ్ఞానం మరియు జ్ఞానులతో కూడిన ఊయలగా విరాజల్లింది.

# దైవప్రవక్త (స) సంతతి మరియు ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) సంతతి మధ్య బంధుత్వాలు

దైవప్రవక్త సంతతి మరియు
సహచరుల మధ్య ప్రేమ మరియు సామీప్యం




దైవప్రవక్త సహచరుడు (సహాబీ) (రజి) మరియు సహచరురాలు (రజి) - నెంబర్, సంకేత రూపం మరియు రంగు యొక్క సారూప్యత దైవప్రవక్త (స) సంతతి మరియు హజ్రత్ ఉమర్ (రజి) సంతతికి చెందిన ఇరువురు గౌరవనీయ వ్యక్తుల మధ్య గల బంధుత్వాన్ని వెల్లడిస్తుంది.

ప్రధాన ఆధార గ్రంథాలు మరియు మూలాలు

-అల్ మఆరిఫ్ అబ్ ఇబ్నె ఖతీబహ్, పేజీ / 232 - అత్తబఖాతుల్ కుబ్రా అబ్ ఇబ్నె సఅద్, 3 ( 332
-వసాయిలుష్షీఅహ్ అబ్ హురుల్ ఆమిలీ, 20 / 240 - నస్బె ఖురైష్ అబ్ జుబైర్, పేజీ / 25
- ఉమ్దతుత్తాలిబ్ పేజీ / 344 - అన్సాబుల్ అష్రాఫ్ అబ్ బలాజరీ 1 / 474
- ముఖ్తలిఫుష్షీఅహ్ అబ్ హలీ 2 / 308 - అల్ మబ్సూత్ అబ్ తూసీ 4 / 270
- అల్ అసీలీ అబ్ ఇబ్నె తఖ్తఖీ పేజీ / 58 - బహారుల్ అన్వార్ అబ్ మజ్లిసీ 44 / 168 - 45 / 329

**ఆవశ్యక గమనిక : ఈ పవిత్ర వంశవృక్షంలో కొన్ని బంధుత్వాలు మరియు వంశాలు ప్రస్తావించబడ్డాయి. అన్నింటినీ ప్రస్తావించడం జరగలేదు**

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: " హజ్రత్ ముహమ్మద్ (స) అల్లాహ్ యొక్క ప్రవక్త. ఆయనతో పాటు ఉన్నవారు అవిశ్వాసుల పట్ల కఠినంగా వ్యవహరిస్తారు మరియు పరస్పరం కరుణాంతరంగులు " (సూరతుల్ ఫతహ్ / 29 ). ఈ పవిత్ర వంశవృక్షం ప్రాతిపదికన ముస్లింలకు చెందిన విశ్వసనీయమైన గ్రంథాలు 'దైవప్రవక్త (స) సంతతి మరియు దైవప్రవక్త సహచరుల (రజి) ల మధ్య గల స్నేహం మరియు ప్రేమ వారి సంతతిలోనూ పరంపరానుగతంగా స్థిరంగా కొనసాగాయి' అనే విషయానికి సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. కనుక చరిత్రలో జరిగిన కుట్రల పట్ల, మోసాల పట్ల అప్రమత్తులయి ఉండాలి.

# ఏడవ పోస్టర్

## దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సంతతి మరియు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) ల మధ్య బంధుత్వాలు

'హదీసు ఉల్లేఖకుల చరిత్ర గ్రంథాలు' (కుతుబె రిజాల్) మరియు 'వంశ చరిత్రల గ్రంథాల' (కుతుబె అన్సాబ్) ద్వారా మనకు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సంతతి మరియు హజ్రత్ ఉమర్ (రజి) సంతతి మధ్య గల మూడు బంధుత్వాలు విదితమవుతాయి. వాటిలో అన్నింటికంటే ఉత్తమమైన మరియు అన్నింటిలోకెల్లా ప్రసిద్ధమయిన సంబంధం దైవప్రవక్త (స) హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కుమార్తె అయిన హజ్రత్ హఫ్సహ్ (రజి) ను వివాహమాడడం మరియు ఆవిడ (రజి) దైవప్రవక్త (స) యొక్క వైవాహిక సంబంధంలోనే స్థిరంగా కొనసాగడమే. ఈ శుభప్రదమైన వివాహం హిజ్రీ. 3 వ సంవత్సరంలో లో జరిగింది.

ఇక వారి మధ్య గల రెండవ బంధుత్వం విషయానికొస్తే అది హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) దైవప్రవక్త (స) కు చెందిన ప్రియమైన మనుమరాలయిన, హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ (రజి) మరియు హజ్రత్ ఫాతిమహ్ (రజి) ల ప్రియమైన కుమార్తె (ఉమ్మె కుల్సూమ్) ను వివాహం చేసుకోవడమే. ఉమ్మె కుల్సూమ్ (రజి) దైవప్రవక్త (స) జీవితకాలంలోనే ప్రభవించారు. హిజ్రీ. 20 వ సంవత్సరానికి ముందు హజ్రత్ ఉమర్ (రజి) తో ఆవిడ (రజి) వివాహం జరిగింది. ( చూడండి పోస్టర్ : 'నేను ఇద్దరు ఖలీఫాల పుత్రుడిని )

ఆవిడ తండ్రి అయిన హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ (రజి) హతమార్చబడినప్పుడు ఆవిడ ఇలా పలికారు: ( ఫజ్ర్ నమాజ్‌తో నేను కలిగియున్న ఎటువంటి సంబంధమిది?)

దీనికి కారణమేమిటంటే ఆవిడ భర్త అయిన హజ్రత్ ఉమర్ (రజి) ఫజ్ర్ నమాజ్ సమయంలోనే ఒక అగ్ని ఆరాధకుడయిన 'అబూ లుత్‌లుత్ ఫేరోజ్ ' అనే వ్యక్తి చేతిలో హతమయ్యారు. అయితే ఆవిడ తండ్రి అయిన హజ్రత్ అలీ బిన్ అబూతాలిబ్ (రజి) కూడా ఫజ్ర్ నమాజ్ సమయంలోనే 'అబ్దుర్రహ్మాన్ బిన్ మల్జమ్' అనే ఒక నేరస్తుని చేతిలో హతమయ్యారు. అల్లాహ్ ఏవిధంగా చేశాడంటే ఆవిడ కుమారుడయిన జైద్ బిన్ ఉమర్ సైతం ఫజ్ర్ నమాజ్ సమయంలోనే మరణించారు. అలాగే ఆవిడ సైతం స్వయంగా ఆ క్షణంలోనే ఈ ప్రపంచం నుంచి నిష్క్రమించారు. చివరకు ఎవరు ఎవరికి వారసులవుతారో విదితమవలేదు ? ! ( రియాజుల్ మస్‌తతాబ్ అజ్ తబాతబాయీ : 12 / 664, ముస్తదరుష్షీఅహ్ అజ్ నరాఖీ : 19 / 452, తారీఖె దమష్క్, అలీ బిన్ అబూ తాలిబ్ రజియల్లాహు అన్హు కీ సవానిహ్ )

హజ్రత్ ఉమర్ (రజి) వీరమరణం తర్వాత ఆవిడను ఔన్ బిన్ జాఫర్ బిన్ అబూతాలిబ్ వివాహమాడారు. ఆయన మరణించిన తర్వాత ఆయన సోదరుడయిన ముహమ్మద్ బిన్ జాఫర్ ఆవిడను వివాహం చేసుకున్నారు. ఆయన మరణించిన తర్వాత ఆయన సోదరుడయిన అబ్దుల్లాహ్ బిన్ జాఫర్ ఆవిడను వివాహం చేసుకున్నారు. ఆయనతో వైవాహిక సంబంధం కొనసాగుతున్న కాలంలోనే హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ (రజి) మరణించారు. ఆవిడ ఈ విధంగా పేర్కొంటూ ఉండేవారు: ( నాకు అస్మా బిన్తె అమీస్ (రజి) పట్ల సిగ్గు వస్తోంది. ఆవిడ యొక్క ఇద్దరు కుమారులు నా వద్దే మరణించారు. ఇప్పుడు మూడవ కుమారుని విషయంలోనూ నాకు భయం కలుగుతోంది ) కానీ ఆవిడ స్వయంగా అస్మా బిన్తె అమీస్ (రజి) యొక్క మూడవ కుమారునితో వైవాహిక బంధంలో కొనసాగుతున్న కాలంలోనే ఈ ప్రపంచం నుంచి నిష్క్రమించారు. వీరిలో ఎవరి వల్లా ఆవిడకు సంతానం కలుగలేదు. (ఇబ్నె హజర్ 'అల్ అసాబహ్' అనే గ్రంథంలో హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ (రజి) గారి జీవిత చరిత్రను వ్రాస్తూ ఈ విషయాన్ని పేర్కొన్నారు )


మూడవ బంధుత్వం : పూర్వీకులతో కలిగియున్న ఈ ప్రేమ మరియు సోదరభావాన్ని కొనసాగిస్తూ వారికి చెందిన ఐదవతరంలో హుసైన్ బిన్ అలీ బిన్ అలీ బిన్ హుసైన్ బిన్ అలీ బిన్ అబూతాలిబ్ హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) గారి మనుమడి మనుమరాలయిన జువైరియహ్ బిన్తె ఖాలిద్ బిన్ అబూబకర్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ను వివాహం చేసుకున్నారు.

దైవప్రవక్త (స) సంతతి
మరియు సహచరులు (రజి)...
ప్రేమ మరియు సామీప్యం...

హజ్రత్ జైద్ బిన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (ర)
ఈ విధంగా పేర్కొన్నారు:

مبرة الآل والأصحاب

# నేను ఇద్దరు ఖలీఫాల కుమారుడిని




ఆయన మరియు ఆయన మాతృమూర్తి (ఉమ్మె కుల్సూమ్ (రజి))
దాదాపుగా హి.జ్రీ. 45 లో ఒకే సమయంలో మరణించారు.

---

అల్లాహ్ ఈ విధంగా పేర్కొన్నాడు : ( హజ్రత్ ముహమ్మద్ (స) అల్లాహ్ యొక్క ప్రవక్త మరియు ఆయనతో పాటు ఉన్నవారు అవిశ్వాసుల పట్ల కఠినంగా వ్యవహరించేవారు మరియు పరస్పరం కరుణాంతరంగులు) (సూరతుల్ ఫతహ్ / 29 ). ఈ పవిత్రమైన వంశవృక్షం ప్రాతిపదికన ముస్లింలకు చెందిన ప్రామాణిక గ్రంథాలు 'హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) మరియు హజ్రత్ అలీ బిన్ అబూతాలిబ్ (రజి) ల మధ్య ఎంతో ప్రేమపూర్వక స్నేహసంబంధాలు ఉండేవి' అనే విషయానికి సాక్ష్యం పలుకుతున్నాయి. కనుక చరిత్రలో జరిగిన మోసాల పట్ల, కుతంత్రాల పట్ల అప్రమత్తులుగా ఉండాలి.

---

## ప్రధాన ఆధార గ్రంథాలు

- బహారుల్ అన్వార్ అజ్ మజ్లిసీ 78 / 382
- తారీఖుల్ ఇస్లామ్ అజ్ జహబీ సన్ హి.జ్రీ. 45 కే వాఖిఆత్
- అజ్జరీఅహ్ అజ్ ఆగా బుజ్రుగ్ తహ్రానీ 5 / 184
- రియాజుల్ మసాఇల్ అజ్ తబ్తబాఈ 12 / 664
- అత్తబఖాతుల్ కుబ్రా అజ్ ఇబ్నె సఅద్ 8 / 463
- కిఫాయతుల్ అహ్కామ్ అజ్ సబ్జ్వారీ 2 / 879
- అల్వాఫీ ఫిల్ వఫియాత్ అజ్ సఫదీ 15 / 23
- వసాఇలుష్షీఅహ్ అజ్ హర్ అల్ ఆమిలీ 26 / 314
- అల్ అస్బీలీ అజ్ ఇబ్నె తఖ్తఖీ పేజీ / 58
- అల్ బదాయహ్ వన్నహాయహ్ అజ్ హాఫిజ్ ఇబ్నె కసీర్
- తారీఖె దమష్ఖ్ అజ్ ఇబ్నె అసాకిర్ : జైద్ బిన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ కీ సవానిహ్
- అత్యానుష్షీఅహ్ అజ్ ముహ్సినుల్ అమీన్ 3 / 486
- సైరె అత్లామున్నబ్లా అజ్ జహబీ 3 / 502
- కష్ఫుష్షామ్ అజ్ ఫాజిల్ అల్ హిందీ 9 / 525
- అల్వాఫీ ఫిల్ వఫియాత్ అజ్ సఫదీ 15 / 23
- ముఖ్తలిఫుష్షీఅహ్ అజ్ హిల్లీ 2 / 308

# ఎనిమిదవ పోస్టర్

## నేను ఇద్దరు ఖలీఫాల కుమారుడిని

జైద్ బిన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ తమ తండ్రి మరియు తాతయ్య (తల్లి యొక్క తండ్రి) పట్ల గర్విస్తూ ఈ విధంగా పలికేవారు : " నేను ఇద్దరు ఖలీఫాల కుమారుడిని " ఎందుకంటే ఆయన మాతృమూర్తి హజ్రత్ అలీ బిన్ అబూతాలిబ్ మరియు హజ్రత్ ఫాతిమహ్ (రజి) ల కుమార్తె అయిన హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ (రజి).

హాకిమ్ తమ ఆధార ప్రమాణం ద్వారా జాఫర్ బిన్ ముహమ్మద్ (అస్సాదిఖ్) ద్వారా, ఆయన తన తండ్రి (బాఖర్) ద్వారా ఆయన ఈ విధంగా పేర్కొన్నట్లుగా ఉల్లేఖించారు : " హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) హజ్రత్ అలీ (రజి) వద్దకు ఉమ్మె కుల్సూమ్‌ను తాను వివాహమాడే విషయంలో సందేశాన్ని పంపుతూ ఈ విధంగా పలికారు: 'ఆవిడను నాకిచ్చి వివాహం చేయండి' అప్పుడు హజ్రత్ అలీ (రజి) ఈ విధంగా సమాధానమిచ్చారు: 'నేను ఆమెను నా సోదరుడయిన జాఫర్ కుమారుని కొరకు ఉంచాను. ' అప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) ఈ విధంగా పలికారు: ' అల్లాహ్ సాక్షిగా ! ఈ విషయంలో నేను ఎంతటి స్థాయిలో కోరికను కలిగియున్నానో అంతటి స్థాయిలో మరెవరూ కలిగిలేరు " కనుక హజ్రత్ అలీ (రజి) ఆయనకు ఉమ్మె కుల్సూమ్‌ను ఇచ్చి వివాహం జరిపించారు. ఆ తర్వాత హజ్రత్ ఉమర్ (రజి) ముహాజిర్ల (మక్కా నుంచి మదీనహ్‌కు హిజ్రత్ చేసి వచ్చిన ముస్లింలు) వద్దకు వచ్చి ఇలా పలికారు: " మీరు నాకు శుభాకాంక్షలు తెలుపరా ?" ముహాజిర్లు ఇలా ప్రశ్నించారు: ' ఓ విశ్వాసుల నాయకుడా ! ఏ విషయానికి సంబంధించి శుభాకాంక్షలు తెలపాలి? " ఆయన (రజి) ఇలా పలికారు: " హజ్రత్ ఫాతిమహ్ బిన్తె రసూలుల్లాహ్ (రజి) మరియు హజ్రత్ అలీ బిన్ అబూతాలిబ్ ల కుమార్తె అయిన ఉమ్మె కుల్సూమ్‌తో నా వివాహం విషయంలో శుభాకాంక్షలు. ఎందుకంటే నేను దైవప్రవక్త (స) ను ఈ విధంగా పలుకుతూ ఉండగా వినియున్నాను : నా సంతతి మరియు పరంపర తప్ప ప్రళయదినాన అన్ని సంతతులు మరియు పరంపరలు తెగిపోతాయి. కనుక దైవప్రవక్త (స)తో నేను సైతం ఏదయినా పరంపరను మరియు సంతతిని స్థిరపరచుకోవాలని అభిలషించాను "

ఆవిడ ద్వారా జైద్ మరియు రుఖయ్యహ్ లు పుట్టారు. కానీ జైద్ సరిగ్గా యవ్వనావస్థలో అడుగుపెట్టినప్పుడు హి.శ్రీ. **45** లో మరణించారు. (మృత్యువుకు కారణం ఈ విధంగా పేర్కొనబడుతుంది): బనూ అదీ ( ఆయన మేనమామకు చెందిన వంశం) కి చెందిన రెండు కుటుంబాలు పరస్పరం కలహించుకుంటూ ఉండేవి. ఆయన వాటి మధ్య సయోధ్య కుదిర్చే ఉద్దేశ్యంతో బయలుదేరారు. కానీ అకస్మాత్తుగా ఎక్కడినుంచో ఒక రాయి వచ్చి ఆయన తలకు బలంగా తగిలింది. దానితో ఆయన మృత్యువు సంభవించింది. ఆయన మరియు ఆయన మాతృమూర్తి అయిన ఉమ్మె కుల్సూమ్ లు ఒకే సమయంలో మరణించడం జరిగింది.

ఆయన జనాజహ్ నమాజ్‌ను ఆయన సోదరుడయిన అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ చదివించారు. అలాగే ఆయన యొక్క ఇద్దరు మేనమామలయిన హజ్రత్ హసన్ (రజి) మరియు హజ్రత్ హుసైన్ (రజి) లు సైతం జనాజహ్ నమాజ్‌లో పాల్గొన్నారు.


(తారీఖె దమష్ఖ్ అజ్ ఇబ్నె అసాకిర్, జైద్ బిన్ ఉమర్ కీ సవానిహ్ )

హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ (రజి) కడుపున పుట్టిన, హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కుమార్తె అయిన రుఖయ్యహ్ బిన్తె ఉమర్ ను అదీ సంతతికి చెందిన 'ఇబ్రాహీమ్ బిన్ నఈమ్ బిన్ నహామ్ ' అనే వ్యక్తి వివాహమాడారు.

( అల్ అసాబహ్ అజ్ ఇబ్నె హజర్, ఇబ్రాహీమ్ బిన్ నఈమ్ బిన్ నహామ్ కీ సవానిహ్ )

దైవప్రవక్త (స) సంతతి
మరియు సహచరులు (రజి)...
ప్రేమ మరియు సామీప్యం...

# హజ్రత్ ఉస్మాన్ (రజి) దైవప్రవక్త వంశంలో




మూలాలు : జీవితచరిత్రలు, హదీసు ఉల్లేఖకుల జీవితచరిత్రలు మరియు అన్నిరకాల గ్రంథాలలోనూ ఈ విషయానికి సంబంధించిన ప్రస్తావన కనిపిస్తుంది.

ఒక ఉదాహరణ :

- తారీఖుల్ ఇస్లామ్ అజ్ జహబీ హిజ్రీ. 35 కి సంబంధించిన సంఘటనలు
బహారుల్ అన్వార్ అజ్ మజ్లిసీ 22 / 201
- అల్వాఫీ బిల్ వఫియాత్ అజ్ సఫదీ 20 / 28
- తారీఖుల్ యాఖూబీ 2 / 162

ఈ పట్టిక ద్వారా దైవప్రవక్త (స) వంశంతో (కుటుంబంతో) హజ్రత్ ఉస్మాన్ (రజి) కలిగియుండిన గాఢమైన సంబంధాల గురించి వెల్లడవుతుంది:

(1) దైవప్రవక్త (స) తాతయ్య అయిన అబ్దె మునాఫ్ బిన్ ఖసీ బిన్ కిలాబ్ వద్దకు ఆయన వంశం దైవప్రవక్త (స) తో పాటు చేరుకుంటుంది.

(2) ఆయన దైవప్రవక్త (స) యొక్క ఇద్దరు కుమార్తెలను రుఖయ్యహ్ (రజి) మరియు కుల్సూమ్ (రజి) లను వివాహమాడారు. (3) ఆయన అమ్మమ్మ అయిన ఉమ్మె హకీమ్ బైజా బిన్తె అబ్దుల్ ముత్తలిబ్ దైవప్రవక్త (స) కు మేనత్త మరియు దైవప్రవక్త (స) తండ్రి అయిన అబ్దుల్లాహ్‌కు స్వంత కవల సోదరి

# తొమ్మిదవ పోస్టర్

## హజ్రత్ ఉస్మాన్ (రజి) దైవప్రవక్త (స) వంశంలో

విశ్వాసుల నాయకులయిన, మూడవ ఖలీఫహ్ (ధార్మిక ప్రతినిధి) అయిన, స్వర్గలోకపు శుభవార్తను పొందిన, అబీసీనియా మరియు మదీనహ్ రెండింటి వైపుకు హిజ్రత్ చేసే సౌభాగ్యాన్ని పొందిన హజ్రత్ ఉస్మాన్ (రజి) అజ్ఞానకాలంలోనూ, ఇస్లాం కాలంలోనూ గౌరవనీయులుగా, నాయకులుగానే కొనసాగారు. ఆయన కొరకే వృక్షం క్రింద (బైతె రిజ్వాన్) సంఘటన సంభవించింది. ఇది మాత్రమే కాకుండా ఆయనకు చెందిన విశిష్ఠతలు ఎన్నో ఉన్నాయి:

క్రింద పేర్కొనబడిన బంధుత్వాల ద్వారా దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సంతతితో హజ్రత్ ఉస్మాన్ (రజి) గాఢమైన సంబంధాలను కలిగియున్నట్లుగా విదితమవుతుంది :

( 1 ) దైవప్రవక్త (స) తాతయ్య యొక్క తాతయ్య అయిన అబ్దె మునాఫ్ బిన్ ఖుసై వద్దకు ఆయన వంశం దైవప్రవక్త (స) యొక్క వంశంతో కలుస్తుంది. ఈ విధంగా ఆయన దైవప్రవక్త (స) కు పినతండ్రి కుమారుని వరస అవుతారు. ఆయన వంశవృక్షం ఈ విధంగా ఉంది : ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ బిన్ అబిల్ ఆస్ బిన్ ఉమయ్యహ్ బిన్ అబ్దె షమ్స్ బిన్ అబ్దె మునాఫ్.

( 2 ) హజ్రత్ ఉస్మాన్ (రజి) మాతృమూర్తి అయిన అర్వా బిన్తె కరీజ్ మాతృమూర్తి బైజా బిన్తె అబ్దుల్ ముత్తలిబ్. ఆవిడ దైవప్రవక్త (స) తండ్రి గారయిన అబ్దుల్లాహ్ యొక్క స్వంత తోబుట్టువు మాత్రమే కాదు, కవల సోదరి కూడా.

( 3 ) ఇక ఆయనకు చెందిన మరొక సాటిలేని విశిష్ఠత ఈ విధంగా ఉంది : హిజ్రత్ కు ముందు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) కుమార్తె అయిన హజ్రత్ రుఖయ్యహ్ (రజి) ను ఆయన వివాహమాడారు. ఆవిడతో పాటే కలిసి ఆయన అబీసీనియా మరియు మదీనహ్ వైపుకు హిజ్రత్ చేశారు. చివరకు దైవప్రవక్త (స) ఆదేశంతో ఆయన బద్ర్ యుద్ధం సందర్భంలో తమ సతీమణికి సేవ చేయడంలోనే నిమగ్నులయ్యారు.

( 4 ) హజ్రత్ రుఖయ్యహ్ (రజి) మరణించినప్పుడు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) యొక్క రెండవ కుమార్తె అయిన హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ (రజి)ను ఆయనకిచ్చి వివాహం చేసివేశారు. ఆవిడ తాను మరణించేంతవరకు (హిజ్రీ. 9 వ సంవత్సరం వరకు) ఆయనతో గల వైవాహిక సంబంధంలోనే కొనసాగారు.

దైవప్రవక్త (స) కుటుంబీకులతో హజ్రత్ ఉస్మాన్ (రజి) మరియు హజ్రత్ ఉస్మాన్ (రజి) సంతతికి చెందినవారు కలిగియుండిన సంబంధాలకు మరియు బంధుత్వాలకు సంబంధించిన మరింత ప్రస్తావన రాబోయే పుటలలో ఉన్నది.

దైవప్రవక్త (స) కుటుంబీకులు మరియు సహచరులు (రజి) ప్రేమ మరియు సామీప్యం

# హసన్ బిన్

## విశ్వాసుల నాయకులు

( హిజ్రీ.3 -

### హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) తో ఆయన కలిగియుండిన సంబంధాలు

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) పరిపాలనా కాలంలో హజ్రత్ హసన్ (రజి) వయస్సుదాదాపు 9 సంవత్సరాలు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) ఆయనను ప్రేమించడానికి సంబంధించిన సంఘటన సహీహ్ బుఖారీ గ్రంథంలో ఈ విధంగా పేర్కొనబడి ఉంది: అఖ్‌బహ్ బిన్ హారిస్ (రజి) ఇలా పేర్కొన్నారు: అబూబకర్ (రజి) అస్ర్ నమాజ్ చదివి మస్జిద్ నుంచి నిష్క్రమించినప్పుడు హజ్రత్ హసన్ (రజి) పిల్లలతో కలిసి ఆడుకుంటూ ఉండడాన్ని చూశారు. ఆయన హజ్రత్ హసన్ (రజి) ను తమ భుజం మీద కూర్చోబెట్టుకొని ఈ విధంగా పలికారు: " నా తండ్రి మీ కొరకు సమర్పితమగు గాక. మీలో దైవప్రవక్త (స) స్వరం ఉంది, అలీది కాదు." అప్పుడు హజ్రత్ అలీ (రజి) నవ్వసాగారు. (11)

### హజ్రత్ ఉమర్ (రజి) తో ఆయన కలిగియుండిన సంబంధాలు

హసన్ (రజి) తమ వయస్సు 11 సం॥ నుంచి 21 సం॥ వరకు చేరుకునేంత వరకు గల మధ్యకాలంలో హజ్రత్ ఉమర్ (రజి) గారి పరిపాలనా కాలాన్ని పొందారు. హజ్రత్ ఉమర్ (రజి) హసన్ (రజి) మరియు ఆయన సోదరులయిన హుసైన్ (రజి) పట్ల కలిగియుండిన ప్రేమకు సంబంధించిన కొన్ని నమూనాలు క్రింద పేర్కొనబడుతున్నాయి:

(1) ఆయన ఎంతటి ఉపకారవేతనాన్నయితే బద్ర్ యుద్ధంలో పాల్గొన్న దైవప్రవక్త సహచరుల (రజి) కొరకు నిర్ణయించారో అంతే స్థాయిలో హసన్ (రజి) మరియు హుసైన్ (రజి) కొరకు కూడా నిర్ణయించారు. అంతేగాకుండా ఇరాన్ కు చెందిన యుద్ధసొత్తు చేరినప్పుడు ఇతర దైవప్రవక్త సహచరులందరి కంటే ముందు ఆయన హసన్ (రజి) మరియు హుసైన్ (రజి) లకు ఆ సొత్తు నుంచి ప్రసాదించారు (12)

(2) యమన్ నుంచి వస్త్రాలు వచ్చినప్పుడు హసన్ (రజి) మరియు హుసైన్ (రజి) ల కొరకు సముచితమైన వస్త్రాలేమీ వాటిలో లేవు. కనుక ఆయన తమ ప్రతినిధిని యమన్‌కు పంపి వారిద్దరి కొరకు వస్త్రాలను తెప్పించారు. ఆ తర్వాత ఆయన ఇలా పేర్కొన్నారు: " ఇప్పుడు నా హృదయానికి శాంతి చేకూరింది. " (13)

(3) ఉపకార వేతనాలను పంపిణీ చేసే సమయంలో ఆయన తమ కుమారుడయిన అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కంటే హసన్ (రజి) మరియు హుసైన్ (రజి) లకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడు అబ్దుల్లాహ్ (రజి) ఇలా పలికారు:"తమరు వారిద్దరికీ నా కంటే అధికంగా ప్రాధాన్యతనిస్తున్నారు. అయితే నాకు దైవప్రవక్త (స) సహచర్యం మరియు హిజ్రత్ అనే రెండు గౌరవాలూ ప్రాప్తమయ్యాయి" అప్పుడు ఉమర్ (రజి) ఇలా బదులిచ్చారు: " ఇక ఆపండి. ఆ ఇద్దరి తండ్రి మీ తండ్రి కంటే, వారిద్దరి మాతృమూర్తి మీ మాతృమూర్తి కంటే శ్రేష్ఠులు. (14)

### హజ్రత్ ఉస్మాన్ (రజి) తో ఆయన కలిగియుండిన సంబంధాలు

హసన్ (రజి) తమ వయస్సు 30 సంవత్సరాలకు చేరుకునేంతవరకు హజ్రత్ ఉస్మాన్ (రజి) గారి పరిపాలనా కాలాన్ని పొందారు. ఆయన ఖలీఫహ్ అయిన హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) పట్ల కలిగియుండిన ప్రేమను ఆయనను ఉపద్రవకారులు చుట్టుముట్టినప్పుడు హజ్రత్ హసన్ (రజి) తమ రెండు కరవాలాలను దూసి ఆయనను సంరక్షించేందుకై బయటికి వచ్చారు. అయితే హజ్రత్ ఉస్మాన్ (రజి) ఆయనను తమ కరవాలాన్ని ఒరలో పెట్టి తమ తండ్రి వద్దకు వెళ్ళిపోవలసిందిగా అభ్యర్థించారు. కానీ ఆయన అందుకు నిరాకరించారు. చివరకు గాయపడిన స్థితిలో ఆయనను అక్కడి నుంచి తీసుకెళ్ళడం జరిగింది. (15)

### ఖిలాఫత్ పట్ల నిరాసక్తత మరియు ముస్లింల రక్తాన్ని పరిరక్షించడం

దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు: " నా ఈ కుమారుడు నాయకుడు. బహుశా ఇతడి ద్వారా అల్లాహ్ ముస్లింలకు చెందిన రెండు పెద్ద సమూహాల మధ్య సయోధ్యను కుదిర్చే అవకాశముంది. " (16). ఆ భవిష్యవాణిని నెరవేరుస్తూ ఆ యువనేత శక్తిని కలిగియున్నప్పటికీ తమ ప్రభువు ప్రసన్నతను పొందేందుకై ముస్లింల రక్తాన్ని పరిరక్షించేందుకై తమ ఖిలాఫత్ మొదలయి ఐదు నెలలు గడచిన తర్వాత హిజ్రీ. 40 లో ముఆవియహ్ (రజి) కొరకు తమ ఖిలాఫత్‌ను విసర్జిస్తున్నట్లుగా ప్రకటించారు. అందుకే ఆ సంవత్సరం 'ఆముల్ జమాఅహ్' అనగా 'సమైక్యతా సంవత్సరం' గా పిలువబడింది. ఎందుకంటే ముస్లింలందరూ విభేదం తర్వాత ఒక పరిపాలకుని పాలన క్రింద సమీకృతులయ్యారు. హసన్ బిన్ అలీ (రజి) ప్రజలతో ఇలా పలికారు: ప్రజలు 'తమరు ఖిలాఫత్‌ను కోరుకుంటున్నారు' అని పలుకగా ఆయన ఇలా పేర్కొన్నారు: 'అరబ్బులు నా వెంట ఉన్నారు. నేను ఎవరితోనయితే పోరాడుతానో వారు అతడితో పోరాడుతారు. నేను ఎవరితోనయితే సంధి కుదుర్చుకుంటానో వారు సైతం సంధి కుదుర్చుకుంటారు. కానీ నేను అల్లాహ్ కొరకు ఖిలాఫత్‌ను విసర్జించాను. ( 17 )




### ప్రధాన ఆధార గ్రంథాలు


1. సునన్ అబూదావూద్ (4647). - సుననె తిర్మిజీ 3 / 341 (2226), ముస్‌నద్ అహ్మద్ 5 / 220 (21969 )
హసన్ (రజి) జీవితచరిత్రపై 'మబర్రహ్' నుంచి ప్రచురితమైన పుస్తకాన్ని అధ్యయంన చేయగలరు.
2. ఆయన ఐదవ ఖలీఫహ్ అవడానికి సంబంధించిన వివరణ క్రింద పేర్కొనబడిన గ్రంథాలలో ఉంది : 'అల్‌బదాయహ్ వన్నహాయహ్ (8 / 15), షరహుత్తహావియహ్ (545), అహ్‌కాముల్ ఖుర్‌ఆన్ ఇబ్నుల్ అరబీ (4 / 1720), షరహున్నవవీ అలీ సహీహ్ ముస్లిమ్ (12 / 201), ఉమ్‌దతుల్ ఖారీ షరహ్ సహీహ్ బుఖారీ (24 / 24). ఫైజుల్ ఖదీర్ (2/409), అస్సవాఇఖుల్ ముహ్‌రిఖహ్ (2/397)
3. అల్‌మజదీ ఫీ అన్‌సాబుత్తాలిబీన్ తహ్‌ఖీఖ్ మహదీ రజాఈ (పేజీ / 202)
4. అల్‌మజదీ ఫీ అన్‌సాబుత్తాలిబీన్ (పేజీ / 201 - 202), లుబాబుల్ అన్‌సాబ్ అజ్ బైహఖీ (పేజీ / 343)
5. ఉఖాదుజ్జహబ్ ఫీ జమ్‌హరహ్ అన్‌సాబుల్ అరబ్ అజ్ ఇబ్నె హజమ్ (పేజీ / 185), తహ్‌జీబుల్ అన్‌సాబ్ అజ్ అబీదలీ (పేజీ / 33 )
6. చూడండి : 'మబర్రహ్' నుంచి ప్రచురించబడిన 'అల్‌హసన్ అల్ ముసన్నా వ ఇబ్నె అబ్దుల్లాహ్' అనే పుస్తకం
7. తారీఖె దమష్ఖ్ (మున్‌జిర్ బిన్ జబీర్ కే హాలాత్), అల్‌ముహ్‌బర్ అజ్ ఇబ్నె హబీబ్ (పేజీ/448)
8. జమ్‌హరహ్ అన్‌సాబుల్ అరబ్ అజ్ ఇబ్నె హజమ్ (పేజీ / 38), అబ్‌నాఉల్ ఇమామ్ ఫీ మిస్ర్ వష్షామ్ అజ్ ఇబ్నె తబాతబా (పేజీ / 77 )


www.almabarrah.net. E-mail : almabarrah@gmail.com. Ph : 2560203 - 2552340 -

# అలీ (రజి)

## మరియు ఐదవ ఖలీఫహ్

## హి|జ్రీ. 49)

مبرّة الآل والأصحاب


## ఆయనకు చెందిన కొన్ని విశిష్టతలు

హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఈ విధంగా ఉల్లేఖించారు: దైవప్రవక్త (స) హజ్రత్ హసన్ (రజి) గురించి ఇలా పేర్కొన్నారు: ( ఓ అల్లాహ్ నీవు ఇతడిని ప్రేమించు మరియు ఇతడిని ప్రేమించేవారిని సైతం ప్రేమించు)

( సహీహ్ బుఖారీ, హదీస్ నెం (2016), సహీహ్ ముస్లిం, హదీస్ నెం ( 2421 ) )

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) ఇలా ఉల్లేఖించారు: దైవప్రవక్త (స) హజ్రత్ హసన్ (రజి) మరియు హజ్రత్ హుసైన్ (రజి) ల గురించి ఇలా పేర్కొన్నారు: ( ఇద్దరూ ప్రపంచంలో నాకు చెందిన రెండు కుసుమాలు).
( సహీహ్ బుఖారీ, హదీస్ నెం ( 3543 )

హజ్రత్ అబూ సఈద్ ఖుద్రీ (రజి) దైవప్రవక్త (స) ఈ విధంగా పేర్కొన్నట్లుగా ఉల్లేఖించారు: ( హసన్ మరియు హుసైన్ లు స్వర్గలోకపు యువకులకు నాయకులు ) ముస్నద్ అహ్మద్, హదీస్ నెం (11012), అస్సుననుల్ కుబ్రా అజ్ నసాఈ, హదీస్ నెం ( 8525 ), తిర్మిజీ, హదీస్ నెం ( 3768 )





## ఐదవ ఖలీఫా (ధార్మిక ప్రతినిధి)

దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) యొక్క సేవకులయిన సఫీనహ్ ఈ విధంగా ఉల్లేఖించారు : దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు: నా అనుచర సమాజంలో 30 సంవత్సరాలపాటు ఖిలాఫత్ (ధార్మిక ప్రాతినిధ్య వ్యవస్థ) కొనసాగుతుంది. దాని తర్వాత రాజరికం ఉంటుంది. (1).

దైవప్రవక్త (స) తర్వాత నలుగురు ఖలీఫాల ధార్మిక ప్రాతినిధ్య వ్యవస్థ (ఖిలాఫత్) మరియు హజ్రత్ హసన్ (రజి) గారి ఐదునెలల ధార్మిక ప్రాతినిధ్యాన్ని (ఖిలాఫత్) గణించిన పక్షంలో మొత్తం 30 నెలలు పూర్తవుతాయి (2). ఆ ఐదు నెలల తర్వాత హజ్రత్ హసన్ (రజి) ముఆవియహ్ చేతిలో ఆయన ధార్మిక ప్రాతినిధ్యాన్ని (ఖిలాఫత్) అంగీకరించలేదు. ఈ విధంగా పైన ఉటంకించబడిన హదీసులోని భవిష్యవాణి పూర్తిగా నెరవేరింది.

| సంతానం | | భార్య |
|---|---|---|
| తల్‌హ (3) | వారికి పుట్టినవారు | ఉమ్మె ఇస్‌హాఖ్ బిన్‌తె తల్‌హ బిన్ ఉబైదుల్లాహ్ (రజి) |
| అబూబకర్ బిన్ హసన్ (రజి) కర్బలాలో వీరమరణం పొందినవారు<br>ఉమ్మె హసన్ బిన్‌తె హసన్ (రజి) (4)<br>అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ బిన్ అవామ్ ఆవిడను వివాహమాడారు | వారికి పుట్టినవారు | మలీకహ్ బిన్‌తె అహ్‌నఫ్ బిన్ ఖైస్ |
| జైద్ (రజి) (5) | వారికి పుట్టినవారు | ఉమ్మె బషీర్ బిన్‌తె అబీ మస్‌ఊద్ అన్‌సారీ బదరీ (రజి) |
| హసన్ అల్ ముసన్నా (see chart below) | వారికి పుట్టినవారు | ఖౌలహ్ బిన్‌తె మన్‌జూర్ ఫజారీ (6) |
| | | హఫ్‌సహ్ బిన్‌తె అబ్దుర్రహ్మాన్ బిన్ అబూబకర్ (రజి) (7)<br>జాఫర్ సాదిఖ్ (ర) గారి మాతృమూర్తి అయిన ఉమ్మె ఫర్‌వహ్ కు ఈవిడ పినతల్లి. అలాగే హుసైన్ (రజి) ఈవిడను వివాహం చేసుకున్నారని కూడా చెబుతారు |
| | | హసన్ (రజి) కు దాదాపుగా 16 మంది పిల్లలు. వారిలో 11 మంది మగపిల్లలయితే మిగిలినవారు కుమార్తెలు. ( 8 ) |




ఆయన సంతతి నుంచే :

- సూడాన్ దేశంలోని ఘానాలో బనూ సాలిహ్ బిన్ మూసా బిన్ అబ్దుల్లాహ్ అస్సాఖీ రాజ్యం
- మక్కాలో బనూ నమీ బిన్ సఅద్ బిన్ ఖతాదహ్ రాజ్యం

(*) ఈ విభజన 'తారీఖ్ ఇబ్నె ఖల్‌దూన్' నుంచి గ్రహించబడింది

9. తారీఖె తిబ్‌రీ (5 / 270), అల్‌కామిల్ ఫిత్తారీఖ్ (హి|జ్రీ. 30 లో జరిగిన సంఘటనలు), తారీఖ్ ఇబ్నె ఖల్‌దూన్ ( 2 / 135)
10. తారీఖ్ ఇబ్నె ఖల్‌దూన్ (2 / 128 )
11. సహీహ్ బుఖారీ (3349)
12. అల్‌ఖరాజ్ అజ్ ఇబ్నె యూసుఫ్ (పేజీ / 43), రచయిత అబ్దుర్రజ్జాఖ్ (11/100), సైరె అత్‌లాముస్నబ్‌లా (3/259)
13. షరహ్ నహజుల్ బలాగహ్ అజ్ ఇబ్నె అబిల్ హదీద్ (12 / 215)
14. బహారుల్ అన్‌వార్ అజ్ మజ్లిసీ (10 / 38), మనాఖిబె ఆల్ అబీ తాలిబ్ అజ్ ఇబ్నె షహర్ ఆషూబ్ (2 / 269)
15. ముసన్నిఫ్ ఇబ్నె అబీ షీబహ్ (15/224), తారీఖె దమష్ఖ్ (ఉస్మాన్ (రజి) కే హాలాత్) (39/390) ముస్‌నద్ ఇస్‌హాఖ్ బిన్ రాహవియహ్ (2088), కితాబుష్షరీఅహ్ అజ్ ఆజరీ (434) అల్‌బదాయహ్ వన్నహాయహ్ (8 / 36)
16. సహీహ్ బుఖారీ (2704). హజ్రత్ అబూబకర్ (రజి) చే ఉల్లేఖించబడినవి.
17. అన్‌సాబుల్ అష్‌రాఫ్ అజ్ బలాజరీ ( 3 / 49 )

దైవప్రవక్త (స) కుటుంబీకులు
మరియు సహచరుల మధ్య
పరస్పర ప్రేమ మరియు సామీప్యం

# హుసైన్ బిన్

## దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు: స్వర్గలోకపు యువకుల (ముస్నద్ అహ్మద్, తిర్మిజీ,

## ఆయనతో పోరాడినవారు

యుద్ధానికి ముందు : తమ సంతానంతో కలిసి ఆయనతో పోరాడేందుకై బయలుదేరిన కూఫావారు (6)

ప్రత్యక్షంగా యుద్ధంలో : ఉబైదుల్లాహ్ బిన్ జియాద్ (ఆయనతో పోరాడవలసిందిగా ఆదేశించిన వ్యక్తి), ఉమర్ బిన్ సఅద్ (సైన్యానికి నాయకుడు) మరియు ఆయనతో పోరాడిన సైన్యం మరియు ముఖ్యంగా ఆయనను హతమార్చిన ఇద్దరు దౌర్భాగ్యులు ...

- సనాన్ బిన్ అనస్ నఖ్ఈ
- షమర్ బిన్ జిల్ జౌషన్ (7)

## ఆయనను విడచిపెట్టినవారు

1. ఆయనకు ఉత్తరాలు వ్రాసి ఆయన బయలుదేరేలా చేసిన కూఫాకు చెందినవారు (8)
2. యజీద్ బిన్ ముఆవియహ్ (ఇతడు ఆయనను హతమార్చినవారితో ప్రతీకారం తీర్చుకోనూలేదు, వారిని శిక్షించనూ లేదు. కేవలం ఉబైదుల్లాహ్ బిన్ జియాద్‌ను మందలించడంతో మరియు హుసైన్ (రజి) సంతతికి ఆర్థిక ప్రతిఫలాన్ని అందజేయడంతో సరిపుచ్చాడు. (9)

## ఆయనకు సహకరించినవారు

యుద్ధానికి ముందు : ఆయనను బయలుదేరవద్దని సలహా ఇచ్చినటువంటి దైవప్రవక్త సహచరులు (రజి) మరియు దైవప్రవక్త (స) కుటుంబీకులు. ఉదా ॥ ఇబ్నె అబ్బాస్ (రజి), అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి), అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (రజి), ముహమ్మద్ బిన్ అలీ (రజి)(ఇబ్నె హనీఫహ్), అబ్దుల్లాహ్ బిన్ జాఫర్ బిన్ అబూతాలిబ్ (రజి), అబ్దుల్లాహ్ బిన్ ముతీఅ్ (రజి), అబ్దుల్లాహ్ బిన్ అయాష్ (రజి), యజీద్ బిన్ అల్ అసమ్ మరియు అబూ వాఖద్ అల్‌యసీ (రజి). (10)


ప్రత్యక్షంలో యుద్ధంలో : ఆయన సోదరులు, ఉదా ॥ అబూబకర్, అబ్బాస్, జాఫర్ మరియు అబ్దుల్లాహ్. ఆయన కుమారులు, సోదరుని కుమారులు, ఇంకా ఆయనకు చెందిన కొంతమంది సహచరులు, ఉదా॥ హుర్‌బిన్ యజీద్ తమీమీ (11)

యుద్ధం తర్వాత : ఆయనను హతమార్చినవారిని పాపాత్ములుగా, అన్యాయవాదులుగా నిర్ధారించిన ఇస్లామీయ పండితులు. వారిలో కొందరి పేర్లు క్రింద పేర్కొనబడుతున్నాయి :

అబూబకర్ బిన్ ఖిలాల్. ఆయన ఇలా పేర్కొన్నారు: హుసైన్ బిన్ అలీని హతమార్చినవారిపై అల్లాహ్ అభిశాపం విరుచుకుపడుగాక. అలాగే ఉమర్ బిన్ ఖత్తాబ్‌ను, ఉస్మాన్‌ను మరియు అలీని హతమార్చినవారిపై సైతం అభిశాపం విరుచుకుపడుగాక (12)

తఖియుద్దీన్ ఇబ్నె తైమియహ్. ఆయన ఇలా పేర్కొన్నారు : హుసైన్ (రజి)ను హతమార్చిన, లేక హంతకులకు సహకరించిన లేదా ఆయన హత్య పట్ల సంతుష్టిని ప్రకటించినవారందరిపై అల్లాహ్ యొక్క, ఆయన దూతల మరియు ప్రజలందరి అభిశాపం విరుచుకుపడుగాక. (13)

ఖుర్తుబీ. ఆయన హుసైన్ (రజి) మరియు ఆయన హంతకుల గురించి ఇలా పేర్కొన్నారు: అల్లాహ్ ఆయనను కరుణించుగాక. ఆయన హంతకులను కరుణించకుండుగాక. ఇంకా ఇలా పేర్కొన్నారు: అల్లాహ్ ఆయనతో సంతుష్టి చెందుగాక మరియు ఆయన హంతకులతో సంతుష్టి చెందకుండుగాక. (14)




## ప్రధాన ఆధార గ్రంథాలు



1. సైరె అత్‌లాముస్సుబ్‌లా ( 5 / 314), నస్‌బె ఖురైష్ అజ్ ఇబ్నె బకార్ (5 / 57)
2. అల్ ఇర్‌షాద్ అజ్ ముఫీద్ (పేజీ / 248), తారీఖె తిబ్‌రీ (4 / 359), నస్‌బె ఖురైష్ (2 / 40)
3. తారీఖె తిబ్‌రీ (5 / 270), అల్ కామిల్ ఫిత్తారీక్ అజ్ ఇబ్నె అసీర్ (హి॥జ్రీ. 40 లో జరిగిన సంఘటనలు. తారీఖ్ ఇబ్నె ఖల్‌దూన్ (2 / 135)
4. అల్‌బదాయహ్ వన్నహాయహ్ అజ్ ఇబ్నె కసీర్ ( 8 / 151), తారీఖె తిబ్‌రీ ( 6 / 148), బగియ్యతుత్తలబ్ ఫీ తారీక్ హలబ్ అజ్ ఇబ్నె అదీమ్ ( 3 / 8 )
5. తారీఖ్ ఇబ్నె ఖల్‌దూన్ ( 2 / 128 )
6. మున్‌తహియల్ ఆమాల్ అజ్ ఖమీ ( పేజీ / 568), నఫ్‌సుల్ మహ్‌మూమ్ అజ్ అబ్బాస్ ఖమీ (పేజీ / 365)
7. తారీఖె తిబ్‌రీ ( 4 / 346), మఖాతిలుత్తాలిబీన్ అజ్ అబూ ఫరజ్ అస్‌ఫిహానీ ( పేజీ / 80), అమాలిస్సదూఖ్ (పేజీ / 226)
8. బహారుల్ అన్‌వార్ అజ్ మజ్లిసీ (44 /333), తారీఖె దమష్క్ అజ్ ఇబ్నె అసాకిర్ (14 / 216), అత్‌యానుష్షిఅహ్ (పేజీ / 26), అల్ మల్‌హమతుల్ హుసైనియహ్ అజ్ ముర్తజా మజ్‌హరీ ( 1 / 129 )

# అలీ (రజి)

مبرّة الآل والأصحاب

## “ హసన్ మరియు హుసైన్ నాయకులు ”

నసాఈ, ఇబ్నెమాజహ్)




9. మిన్హాజుస్సున్నహ్ అజ్ ఇబ్నె తైమియహ్ ( 4 / 557), తారీఖె తిబ్రీ ( 3 / 339), బగియ్యతుత్తాలిబ్ ఫీ తారీఖ్ హలబ్ అజ్ ఇబ్నె అదీమ్ ( 3 / 38 ), అల్ ఇర్షాద్ అజ్ ముఫీద్ ( 2 / 122 ), బహారుల్ అన్వార్ అజ్ మజ్లిసీ ( 45 / 146 )

10. అల్ బదాయహ్ వన్నహాయహ్ ( 8 / 174), తారీఖె దమష్ఖ్ ( 14 / 201), అల్ ఫుసూలుల్ ముహిమహ్ అజ్ ఇబ్నె సబాగ్ ( 2 / 802)

మఖాతిలుత్తాలిబీన్ అజ్ అస్ఫిహానీ ( పేజీ / 73), బహారుల్ అన్వార్ అజ్ మజ్లిసీ ( 44 / 185)

11. తారీఖె తిబ్రీ ( 4 / 343), అత్‌యానుష్షీఅహ్ అజ్ ముహ్సినుల్ అమీన్ ( 2 / 302 ), షరహుల్ అఖ్బార్ అజ్ నుత్‌మానీ ( 3 / 177) మఖాతిలుత్తాలిబీన్ అజ్ అస్ఫిహానీ ( పేజీ / 75 )

12. అస్సున్నహ్ అజ్ ఇమామ్ ఖిలాల్ ( 3 / 522 )

13. మజ్మూఅహ్ అల్ ఫతావా అజ్ ఇబ్నె తైమియహ్ ( 4 / 487), మిన్హాజుస్సున్నతున్నబవియ్యహ్ అజ్ ఇబ్నె తైమియహ్ ( 4 / 550 )

## ఆయన సంతానం :

అలీ (జైనుల్ ఆబిదీన్), ముహమ్మద్, జాఫర్, అలీ అల్‌అక్బర్, సకీనహ్ మరియు ఫాతిమహ్ ( ఉమర్, అబ్దుల్లాహ్ అ|రజీహ్ మరియు అలీ అస్గర్ ల విషయంలో అభి|ప్రాయభేదముంది ) (1)

## ఆయన సోదరులు మరియు సోదరీమణులు:

అలీ బిన్ అబూతాలిబ్ (రజి) కు ఎందరో కుమారులున్నారు. వారిలో |ప్రసిద్ధులయిన కొంతమంది పేర్లు |క్రింద పేర్కొనబడుతున్నాయి :

- హసన్ (రజి) (స్వంత సోదరుడు)
- ముహమ్మద్ (ఇబ్నె అల్ హనీఫహ్)
- అబూబకర్, అబ్బాస్, ఉస్మాన్, జాఫర్ మరియు అబ్దుల్లాహ్ (వీరందరూ హుసైన్ (రజి)తో పాటే వీరమరణాన్ని పొందారు
- ఉమర్ బిన్ అలీ ( అలీ (రజి) కుమారులలో అందరికంటే చివర మరణించిన వారు )

ఆయన సోదరీమణులెందరో ఉన్నారు. వారిలో |ప్రసిద్ధులయినవారి పేర్లు |క్రింద పేర్కొనబడుతున్నాయి :
జైనబ్, ఉమ్మె కుల్‌సూమ్, ఖదీజహ్, మైమూనహ్, రమ్‌లహ్ మరియు జమానహ్ (2)

## ఆయన అల్లుళ్ళు :

### సకీనహ్ (రజి)

ఆవిడ భర్తలు

1. అబ్దుల్లాహ్ బిన్ అల్ హసన్ ఇబ్నె అలీ బిన్ అబీ తాలిబ్ (రజి) 2
2. ముస్‌అబ్ బిన్ అల్‌జుబైర్ ఇబ్నె అల్ అవామ్ (రజి) 2
3. అల్ అస్‌బగ్ బిన్ అబ్దుల్ అజీజ్ ఇబ్నె మర్వాన్ బిన్ అల్ హకమ్ 3
4. జైద్ బిన్ అమ్ర్ ఇబ్నె ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) 4
5. అబ్దుల్లాహ్ బిన్ ఉస్మాన్ బిన్ అబ్దుల్లాహ్ ఇబ్నె హాకీమ్ బిన్ హజ్జామ్ (రజి) 5
6. ఇబ్రాహీమ్ బిన్ అబ్దుర్రహ్మాన్ ఇబ్నె ఔఫ్ (రజి) 6

### ఫాతిమహ్ (రజి)

ఆవిడ భర్తలు


1. అల్‌హసన్ బిన్ అల్ హసన్ ఇబ్నె అలీ బిన్ అబీ తాలిబ్ (రజి) 1
2. అల్‌హసన్ బిన్ అల్ హసన్ ఇబ్నె అలీ బిన్ అబీ తాలిబ్ (రజి) 1

తారీఖె బగ్దాద్ అజ్ ఖతీబ్ బగ్దాదీ (5/368), సైరె అత్‌లామున్నబ్‌లా (11/265), అన్సాబుల్ అష్రాఫ్ అజ్ బలాజరీ (హుసైన్ (రజి) కుమారుల వివరణ), అత్‌యానుష్షీఅహ్ అజ్ ముహ్సినుల్ అమీన్ (3 /492), అత్తారీఖుల్ ఔసత్ అజ్ ఇమామ్ బుఖారీ(1/345) తారీఖె దమష్ఖ్ అజ్ ఇబ్నె అసాకిర్ ( 9 / 170), అల్ ముహ్‌బర్ అజ్ ఇబ్నె హబీబ్ ( పేజీ /( 4438), మిరాతుల్ జనాన్ అజ్ యాఫఈ ( 1 / 117), మఖాతిలుత్తాలిబీన్ (పేజీ / 120). ( చరి|త్రకారుల మధ్య సకీనహ్ భర్తల |క్రమం విషయంలో అభి|ప్రాయభేదం ఉంది. గుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే వారిలో ముగ్గురయితే వివాహం జరిగిన కొద్దికాలానికే మరణించారు. )

దైవప్రవక్త కుటుంబీకులు
మరియు సహచరుల
పరస్పర ప్రేమ మరియు సామీప్యం

# దైవప్రవక్త (స) సంతతి మరియు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) ల మధ్య బంధుత్వాలు

مبرة الآل والأصحاب




నెంబర్, సూచనాత్మక రూపం మరియు రంగు యొక్క సారూప్యత దైవప్రవక్త (స) సంతతి మరియు ఉస్మాన్ (రజి) సంతతికి చెందిన గౌరవనీయ వ్యక్తుల మధ్య గల సంబంధాలను వ్యక్తీకరిస్తుంది.

దైవప్రవక్త సహచరులు (సహాబీ)

**ప్రధాన ఆధార గ్రంథాలు మరియు మూలాలు**

- మున్తహియుల్ ఆమాల్ అజ్ అబ్బాస్ ఖమీ
- అల్‌మహబర్ ఇబ్నె హబీబ్
- అల్ అసీలీ అజ్ ఇబ్నె తఖ్‌తఖీ
- కష్ఫుల్ గమహ్ అజ్ అర్‌బలీ
- ఉమ్‌దతుత్తాలిబ్ అజ్ ఇబ్నె అన్‌బహ్
- అన్‌సాబుల్ అష్‌రాఫ్ అజ్ బలాజరీ
- తారీఖుల్ యాఖూబీ
- మఖాతిలుత్తాలిబీన్ అజ్ అబుల్ ఫరజ్ అస్‌ఫిహానీ
- తారీఖె దమష్క్ అజ్ ఇబ్నె అసాకిర్
- అత్తబఖాతుల్ కుబ్‌రా అజ్ ఇబ్నె సఅద్
- జమ్‌హరహ్ అన్‌సాబుల్ అరబ్ అజ్ ఇబ్నె హజమ్
- నస్‌బె ఖురైషీ అజ్ జుబైర్ బిన్ బకార్

ముఖ్య గమనిక : ఈ శుభప్రదమైన వంశవృక్షంలో కొన్ని బంధుత్వాలు మరియు వంశాలు ప్రస్తావించబడలేదు.

అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు : ముహమ్మద్ (స) అల్లాహ్ యొక్క ప్రవక్త మరియు ఆయనతో పాటు ఉన్నవారు అవిశ్వాసుల పట్ల కఠినంగా వ్యవహరించేవారు మరియు పరస్పరం కరుణాంతరంగులు (సూరతుల్ ఫతహ్ / 29)

ఈ పవిత్ర వంశవృక్షం ప్రాతిపదికన ముస్లింలకు చెందిన ప్రామాణిక గ్రంథాలు ‘ దైవప్రవక్త (స) సంతతికి చెందినవారు మరియు ఆయన సహచరులు పరస్పరం ఏకీభావంతో ఉండేవారు. ఉపద్రవానికి ముందు మరియు తర్వాత సైతం వారి మధ్య బంధుత్వాలు స్థిరంగా కొనసాగమనేది వారి పరస్పర స్నేహం మరియు ప్రేమ వారి సంతానంలోనూ పరంపరానుగతంగా స్థిరంగా కొనసాగాయి’ అనే విషయానికి సాక్ష్యం పలుకుతున్నాయి. కనుక చరిత్రలో జరిగిన మోసాల పట్ల అప్రమత్తులయి ఉండాలి.

www.almabarrah.net. E-mail : almabarrah@gmail.com. Ph : 2560203 - 2552340 - Fax : 2560346. Post Box G 12421, Asshamia - Code No: 71655 - Kuwait

# పన్నెండవ పోస్టర్

## దైవప్రవక్త (స) సంతతి మరియు హజ్రత్ ఉస్మాన్ (రజి) యొక్క సంతతి మధ్య బంధుత్వాలు

ఈ పోస్టర్ ద్వారా దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) మరియు హజ్రత్ ఉస్మాన్ (రజి) ల మధ్య నెలకొన్న ఎనిమిది అత్తవారింటి బంధుత్వాలు వెల్లడవుతాయి. అదేవిధంగా క్రింద పేర్కొనబడిన కొన్ని అంశాలు సైతం వెల్లడవుతాయి :

( 1 ) హజ్రత్ ఉస్మాన్ (రజి) మరియు ఆయన కుటుంబీకుల వంశం దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) గారి తాతయ్య యొక్క తాతయ్య అయిన అబ్దె మునాఫ్ తో కలుస్తుంది.

( 2 ) దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) యొక్క ఇద్దరు కుమార్తెలయిన హజ్రత్ రుఖయ్యాహ్ (రజి) మరియు హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ (రజి) ల వివాహం హజ్రత్ ఉస్మాన్ (రజి) తో జరిగింది.

( 3 ) వారి మధ్య పరస్పర బంధుత్వాలు ఒక సంతతి నుంచి మరొక సంతతి వైపుకు పరంపరానుగతంగా స్థిరంగా కొనసాగాయి. (పోస్టర్‌ను చూడగలరు)

( 4 ) వీటిలో రెండు వివాహాలు హజ్రత్ హసన్ (రజి) వంశంలో జరిగితే, మూడు వివాహాలు హజ్రత్ హుసైన్ (రజి) వంశంలో జరిగాయి.


తెలిసిన విషయమేమిటంటే వైవాహిక సంబంధాల ద్వారా వంశాలు మరియు కుటుంబాల మధ్య సామీప్యం మరియు సంబంధాలు మరింతగా పటిష్ఠమవుతాయి. అలాగే బంధుత్వాల విస్తృతి పరస్పర ప్రేమకు మరియు స్వచ్ఛతకు తార్కాణమవుతుంది. మరి ఒక సంతతి నుంచి మరొక సంతతి వైపుకు పరంపరానుగతంగా దైవప్రవక్త (స) సంతతి మరియు ఆయన సహచరుల (రజి) మధ్య పరస్పరం కొనసాగిన అత్తవారింటి బంధుత్వాలు వారి పరస్పర ప్రేమ మరియు వారు దైవప్రవక్త (స) నుంచి పొందిన శిక్షణ యొక్క ప్రభావం కాదా ?

కాస్త ఆలోచించండి.... ఏ వ్యక్తి యొక్క నైతికత లేదా ధార్మికత రెండూ సందేహాస్పదంగా ఉన్నాయో లేదా ఎవని శత్రుత్వం పట్లనయితే మీకు అనుమానముందో అటువంటి వ్యక్తిని మీ అల్లుడిగా చేసుకుంటారా? లేదా స్వయంగా మీరు అతడి అల్లుడిగా మారతారా ?

ఒకవేళ మీరు అందుకు ఇష్టపడని పక్షంలో దైవప్రవక్త (స) సంతతి మరియు ఆయన సహచరులు (రజి) ఇంకా ఎక్కువ స్థాయిలో అందుకు ఇష్టపడరనే విషయాన్ని గుర్తుంచుకోండి.

# దైవప్రవక్త (స) కుటుంబీకులు మరియు ఆయన పినతండ్రి కుమారుల మధ్య బంధుత్వాలు

దైవప్రవక్త కుటుంబీకులు
మరియు సహచరుల
పరస్పర ప్రేమ మరియు సామీప్యం




మేము హజ్రత్ ఉస్మాన్ (రజి) మరియు ఆయన సంతతి దైవప్రవక్త (స) సంతతితో కలిగియుండిన బంధుత్వాల గురించి వాటి ప్రాధాన్యత మరియు విస్తృతి దృష్ట్యా ప్రత్యేకంగా ఒక పోస్టర్‌ను కేటాయించడం సముచితమని భావించాము.

ఆవశ్యక గమనిక : ఈ పవిత్ర వంశవృక్షంలో కొన్ని బంధుత్వాలు మరియు వంశాలు ప్రస్తావించబడలేదు. అన్నీ పేర్కొనబడలేదు.

అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు : ముహమ్మద్ (స) అల్లాహ్ యొక్క ప్రవక్త మరియు ఆయనతో పాటు ఉన్నవారు అవిశ్వాసుల పట్ల కఠినంగా వ్యవహరించేవారు మరియు పరస్పరం కరుణాంతరంగులు (సూరతుల్ ఫతహ్ / 29)

ఈ పవిత్ర వంశవృక్షం ప్రాతిపదికన ముస్లింలకు చెందిన ప్రామాణిక గ్రంథాలు ' దైవప్రవక్త (స) సంతతికి చెందినవారు మరియు ఆయన సహచరులు పరస్పరం ఏకీభావంతో ఉండేవారు. ఉపద్రవానికి ముందు మరియు తర్వాత సైతం వారి మధ్య బంధుత్వాలు స్థిరంగా కొనసాగమనేది వారి పరస్పర స్నేహం మరియు ప్రేమ వారి సంతానంలోనూ పరంపరానుగతంగా స్థిరంగా కొనసాగాయి' అనే విషయానికి సాక్ష్యం పలుకుతున్నాయి.

కనుక చరిత్రలో జరిగిన మోసాల పట్ల అప్రమత్తులయి ఉండాలి.

నెంబర్, సూచనాత్మక రూపం మరియు రంగు యొక్క సారూప్యత హాషిమ్ సంతతి మరియు వారి పినతండ్రుల కుమారులకు చెందిన గౌరవనీయ వ్యక్తుల మధ్య గల బంధుత్వాలను వ్యక్తీకరిస్తుంది.

దైవప్రవక్త సహచరులు (సహాబీ)

- మున్తహియుల్ ఆమాల్ అజ్ అబ్బాస్ ఖమీ
- అల్‌మహ్‌బర్ ఇబ్నె హబీబ్
- అల్ అసీలీ అజ్ ఇబ్నె తఖ్‌తఖీ
- కష్‌ఫుల్ గమహ్ అజ్ అర్‌బలీ
- ఉమ్‌దతుత్తాలిబ్ అజ్ ఇబ్నె అన్‌బహ్
- అన్‌సాబుల్ అష్‌రాఫ్ అజ్ బలాజరీ
- తారీఖుల్ యాఖూబీ
- మఖాతిలుత్తాలిబీన్ అజ్ అబుల్ ఫరజ్ అస్‌ఫిహానీ
- తారీఖె దమష్క్ అజ్ ఇబ్నె అసాకిర్
- అత్తబఖాతుల్ కుబ్‌రా అజ్ ఇబ్నె సఅద్
- జమ్‌హరహ్ అన్‌సాబుల్ అరబ్ అజ్ ఇబ్నె హజమ్
- నసబె ఖురైషీ అజ్ జుబైర్ బిన్ బకార్

# పదమూడవ పోస్టర్

## దైవప్రవక్త (స) సంతతి మరియు వారి పినతండ్రి కుమారుల మధ్య బంధుత్వాలు

ఈ పోస్టర్ లో ఎంతో ఎక్కువ వైజ్ఞానిక సమాచారం నిక్షిప్తమయి ఉంది. అలాగే మేము ఇందులో మరిన్ని అత్తవారింటి బంధుత్వాల గురించి పేర్కొన్నాము. అయితే హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) సంతతికి చెందిన బంధుత్వాలను మేము ఒక ప్రత్యేకమైన పోస్టర్‌లో పేర్కొన్నాము. ఈ పోస్టర్ ద్వారా మీకు ఎన్నో వాస్తవాలు వెల్లడవుతాయి. వాటిలో కొన్ని క్రింద పేర్కొనబడుతున్నాయి:

( 1 ) దైవప్రవక్త (స) సంతతికి చెందినవారు సమాజం నుంచి వేరుగా ఉండలేదు. ఒక సంతతి నుంచి మరొక సంతతి వైపుకు పరంపరానుగతంగా వారికి మరియు వారి పినతండ్రి కుమారుల మధ్య బంధుత్వాలు నెలకొనసాగాయి.

( 2 ) ఒకవేళ మనం హజ్రత్ ఉస్మాన్ (రజి) ను సైతం పరిగణనలోకి తీసుకున్న పక్షంలో దైవప్రవక్త (స) యొక్క ముగ్గురు కుమార్తెలు ఖురైష్ తెగకు చెందిన అదే వంశంలో వివాహం చేయబడ్డారు.

( 3 ) దైవప్రవక్త (స) సంతతికి చెందిన ఎనిమిది అత్తింటివారి బంధుత్వాలు హజ్రత్ ఉస్మాన్ (రజి) తో, ఆరు మర్వాన్ బిన్ హకమ్ తో మరియు నాలుగు అబూ సుఫ్యాన్ (రజి) సంతతికి చెందినవారితో నెలకొన్నాయి.

( 4 ) పదమూడు అత్తింటివారి బంధుత్వాలు హజ్రత్ అలీ బిన్ అబూతాలిబ్ (రజి) సంతతికి చెందినవారితో నెలకొన్నాయి.

( 5 ) వాటిలో అత్యధిక బంధుత్వాలు జమల్ యుద్ధం, సిఫ్ఫీన్ యుద్ధం మరియు కర్బలా యుద్ధం తర్వాత ఏర్పడ్డాయి.


( 6 ) దైవప్రవక్త (స) సంతతి మరియు హజ్రత్ అబూ సుఫ్యాన్ (రజి) సంతతి నడుమ నెలకొన్న నాలుగు అత్తింటివారి బంధుత్వాలలో అన్నింటికంటే గొప్పదయిన మరియు ఉత్తమమైన బంధుత్వం ఉమ్మె హబీబహ్ బిన్తె అబూసుఫ్యాన్ (రజి) దైవప్రవక్త (స) ను వివాహమాడడమే.

( వంశం రీత్యా దైవప్రవక్త (స) కు అత్యంత సమీప బంధుత్వాన్ని కలిగియున్న సతీమణి )

దైవప్రవక్త కుటుంబీకులు
మరియు సహచరుల
పరస్పర ప్రేమ మరియు సామీప్యం

# హజ్రత్ జుబైర్ (రజి) దైవప్రవక్త (స) వంశంలో

مبرة الآل والأصحاب




మూలాలు : జీవిత చరిత్ర, హదీసు ఉల్లేఖకుల జీవిత చరిత్రలు, అన్ని చరిత్ర గ్రంథాలలోనూ దీని ప్రస్తావన లభిస్తుంది. క్రింద ఒక ఉదాహరణ పేర్కొనబడుతోంది :

- సైరె అత్‌లామున్నబ్‌లా అజ్ జహబీ 1 / 43
- అల్ అసాబహ్ ఫీ తమీజుస్సహాబహ్ అజ్ ఇబ్నె హజర్ (జుబైర్ (రజి) జీవితచరిత్ర)
- అల్‌ఖవాఇద్ వల్ ఫవాఇద్ అజ్ ముహమ్మద్ బిన్ మక్కీ ఆమిలీ 2 / 327
- ముస్తద్‌రికాత్ ఇల్‌ముల్ రిజాల్ అజ్ అలీ నమాజీ షాహర్‌వర్దీ 3 / 419

తండ్రి మరియు పిల్లల సంబంధం

పితామహుని సంబంధం

దైవప్రవక్త (స) సహచరులు (రజి)

ఈ పట్టిక ద్వారా దైవప్రవక్త (స) వంశంతో ఆయన సహచరులయిన జుబైర్ బిన్ అవామ్ (రజి) గారు కలిగియుండిన గాఢమైన సంబంధాలు వెల్లడవుతాయి :

(1) ఆయన దైవప్రవక్త (స) పినతండ్రి కుమారులు. ఎందుకంటే ఖసీ బిన్ కిలాబ్ వద్దకు ఆయన వంశం దైవప్రవక్త (స) వంశంతో కలుస్తుంది.

(2) ఆయన దైవప్రవక్త (స) మేనత్త అయిన సఫియ్యహ్ బిన్‌తె అబ్దుల్ ముత్తలిబ్ (రజి) కుమారులు.

(3) ఆయన విశ్వాసుల మాతృమూర్తి అయిన ఖదీజహ్ బిన్‌తె ఖూ యలిద్ (రజి) సోదరుని కుమారులు.

(4) ఆయన హజ్రత్ ఫాతిమహ్ (రజి) మేనమామ కుమారులు

# పదునాల్గవ పోస్టర్

## జుబైర్ బిన్ అవామ్ దైవప్రవక్త (స) వంశంలో

దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సహచరులు (ప్రత్యేకమైన మరియు సహాయకులు) అబూ అబ్దుల్లాహ్ జుబైర్ బిన్ అవామ్ బిన్ ఖువైలద్ బిన్ అసద్ బిన్ అబ్దుల్ ఉజ్జా బిన్ ఖుసై బిన్ కిలాబ్ ఖర్షీ అసదీ.

ఆయన దైవప్రవక్త (స) మేనత్త అయిన సఫియ్యహ్ బిన్తె అబ్దుల్ ముత్తలిబ్ కుమారులు. అలాగే ఆయన దైవప్రవక్త (స) పవిత్రమైన నోటి ద్వారా స్వర్గలోక ప్రవేశానికి సంబంధించిన శుభవార్తను విన్న పదిమంది సహచరులలో ఒకరు. ఆయన ఆరుగురు సభ్యులతో కూడిన సలహా మండలిలో చేరియున్నారు. ఆయన మాతృమూర్తి ఆయనను తన సోదరుడయిన జుబైర్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ ఉపనామమైన 'అబూ తాహిర్ ' అని పిలిచేవారు. కానీ ఆయన తన కుమారుడబయిన అబ్దుల్లాహ్ వైపుకు తనను తాను ఆపాదించుకుంటూ తన ఉపనామాన్ని 'అబూ అబ్దుల్లాహ్' అని ఉంచుకున్నారు మరియు ఆ నామమే ప్రసిద్ధమయింది.

ఆయన పన్నెండు సంవత్సరాల వయస్సులో లేదా ఎనిమిది సంవత్సరాల వయస్సులో ఇస్లాంను స్వీకరించారు.

దైవప్రవక్త (స) వంశంతో ఆయన ఎన్నోరకాలుగా సంబంధాలను కలిగియున్నారు :

( 1 ) దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) కు నాల్గవ నెంబర్లో ఉన్న తాతయ్య అయిన ఖుసై బిన్ కిలాబ్ వద్ద ఆయన వంశం దైవప్రవక్త (స) వంశంతో కలుస్తుంది.

( 2 ) ఆయన మాతృమూర్తి సఫియ్యహ్ బిన్తె అబ్దుల్ ముత్తలిబ్ బిన్ హాషిమ్ ఖర్షియహ్ హాషిమియహ్. ఆవిడ దైవప్రవక్త (స)కు స్వంత మేనత్త మరియు హజ్రత్ హమ్జహ్ (రజి) కు స్వంత తోబుట్టువు. అలాగే ఆయన మాతృమూర్తి దైవప్రవక్త (స) పినతల్లి అయిన హాలహ్ బిన్తె వహబ్. సఫియ్యహ్ (రజి) వివాహం మొదట హారిస్ బిన్ హరబ్ బిన్ ఉమయ్యహ్ తో జరిగింది. కానీ ఆయన మరణించిన తర్వాత అవామ్ బిన్ ఖువైలద్ బిన్ అసద్ బిన్ అబ్దుల్ ఉజ్జాతో ఆవిడ వివాహం జరిగింది. ఆయన ద్వారా ఆవిడకు జుబైర్ మరియు సాఇబ్ అనే ఇద్దరు కుమారులు కలిగారు. ఆవిడ ఇస్లామ్ను స్వీకరించారు మరియు తమ కుమారుడయిన జుబైర్తో కలిసి హిజ్రత్ చేశారు. ఆవిడ హజ్రత్ ఉమర్ (రజి) పరిపాలనాకాలం వరకు జీవించియున్నారు.

( 3 ) ఆయన మేనత్త విశ్వాసుల మాతృమూర్తి అయిన హజ్రత్ ఖదీజహ్ బిన్తె ఖువైలద్ ఆవిడ అందరికంటే ముందు విశ్వసించిన మహిళ. అలాగే ప్రపంచ మహిళలందరికీ ఆవిడ నాయకురాలు.


( 4 ) ఈ విధంగా హజ్రత్ ఫాతిమహ్ బిన్తె రసూలుల్లాహ్ (స) జుబైర్ బిన్ అవామ్ (రజి) మేనత్త కుమార్తె అవుతారు.

ఈ కారణంగానే మేము 'జుబైర్ దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) వంశంలో ఉన్నారు ! ' అని బాహాటంగా పేర్కొంటున్నాము.

దైవప్రవక్త (స) సంతతి మరియు సహచరుల మధ్య పరస్పర ప్రేమ మరియు సామీప్యం

مبرة الآل والأصحاب

# హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ (రజి) మరియు హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ (రజి) ల మధ్య బంధుత్వాలు




**ఆవశ్యక గమనిక :**
ఈ పవిత్ర వంశవృక్షంలో కొన్ని బంధుత్వాలు మరియు వంశాలు మాత్రమే పేర్కొనబడ్డాయి. అన్నీ పేర్కొనబడలేదు

వైవాహిక సంబంధం ○ | తండ్రి మరియు సంతానం యొక్క సంబంధం ← | దైవప్రవక్త సహచరులు (రజి)

అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు : ముహమ్మద్ (స) అల్లాహ్ యొక్క ప్రవక్త మరియు ఆయనతో పాటు ఉన్నవారు అవిశ్వాసుల పట్ల కఠినంగా వ్యవహరించేవారు మరియు పరస్పరం కరుణాంతరంగులు (సూరతుల్ ఫతహ్ / 29)

ఈ పవిత్ర వంశవృక్షం ప్రాతిపదికన ముస్లింలకు చెందిన ప్రామాణిక గ్రంథాలు ' దైవప్రవక్త (స) సంతతికి చెందినవారు మరియు ఆయన సహచరులు పరస్పరం ఏకీభావంతో ఉండేవారు. ఉపద్రవానికి ముందు మరియు తర్వాత సైతం వారి మధ్య బంధుత్వాలు స్థిరంగా కొనసాగమనేది వారి పరస్పర స్నేహం మరియు ప్రేమ వారి సంతానంలోనూ పరంపరానుగతంగా స్థిరంగా కొనసాగాయి' అనే విషయానికి సాక్ష్యం పలుకుతున్నాయి. కనుక చరిత్రలో జరిగిన మోసాల పట్ల అప్రమత్తులయి ఉండాలి.

## ప్రధాన ఆధార గ్రంథాలు మరియు మూలాలు

- నస్బె ఖురైష్ అజ్ జుబైరీ పేజీ / 19, 26
- అల్ మహ్బర్ అజ్ ఇబ్నె హబీబ్ పేజీ / 57
- ముస్తద్రికాత్ ఇల్ముర్రిజాల్ అజ్ నమాజీ సవానిహ్ (8226)
- అల్మజదీ ఫీ అన్సాబుత్తాలిబీన్ అజ్ అలీ బిన్ ముహమ్మద్ ఉల్వీ పేజీ / 195
- అత్తబఖాతుల్ కుబ్రా అజ్ ఇబ్నె సఅద్ 5 / 327
- అల్ మఆరిఫ్ అజ్ ఇబ్నె ఖతీబహ్, పేజీ / 224
- షజరయె తూబా అజ్ ముహమ్మద్ మహదీ హాఇరీ, పేజీ / 120
- జమ్హరహ్ అన్సాబుల్ అరబ్ అజ్ ఇబ్నె హజమ్, పేజీ / 22, 53, 55
- సిర్రుస్సిల్సిలతుల్ ఉలూవియహ్ అజ్ అబూ నసర్ బుఖారీ, పేజీ / 8, 69, 78, 79
- ముఅ్జమ్ రిజాలుల్ హదీస్ అజ్ ఖూఈ 12 / 76

# పదిహేనవ పోస్టర్

## హజ్రత్ అలీ (రజి) సంతతి మరియు హజ్రత్ జుబైర్ (రజి) సంతతి మధ్య బంధుత్వాలు

దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సంతతి మరియు ఆయన సహచరుల (రజి) మధ్య గల పరస్పర ప్రేమ గురించిన ప్రస్తావనను మరింతగా కొనసాగిస్తూ హజ్రత్ అలీ బిన్ అబూతాలిబ్ (రజి) సంతతి మరియు హజ్రత్ జుబైర్ (రజి) సంతతి మధ్య గల పరస్పర ప్రేమకు ప్రత్యేకంగా ఈ పోస్టర్ లో స్థానం కల్పించడం జరిగింది. ఇందులో క్రింద పేర్కొనబడిన కొన్ని అంశాలు పరిశీలించదగినవి :

( 1 ) ఈ బంధుత్వాలన్నీ జమల్ సంఘటన ( హిజ్రీ. 36 ) తర్వాత నెలకొన్నాయి. ఇది ' స్వయంగా జమల్ సంఘటన తర్వాత సైతం వారి సంబంధాలు చెడిపోలేదు. పైగా వారి మధ్య పరస్పర ప్రేమ స్థిరంగా ఉన్నది ' అనే విషయానికి గాను స్పష్టమైన ఆధార ప్రమాణంగా నిలుస్తుంది. కనుక ప్రాచ్య పండితులు 'వారు పరస్పరం శత్రువులుగా, పరస్పరం అసూయ చెందేవారిగా ఉన్నారు' అని పేర్కొనడం కేవలం అసత్యమైన మరియు నిరాధారమైన ఆరోపణ తప్ప మరేమీ కాదు.

( 2 ) కేవలం ఒక్క శతాబ్దపు స్వల్ప కాలపరిమితిలోనే ఆరు తరాల మధ్య పదునాలుగు (14) బంధుత్వాలు నెలకొన్నాయి.


( 3 ) హజ్రత్ హసన్ (రజి) వంశంలో ఆరు (6) బంధుత్వాలు నెలకొన్నాయి : ఆయన కుమారునితో, ఆయన యొక్క ఇద్దరు కుమార్తెలతో (రుఖయ్యహ్ మరియు నఫీసహ్), ఆయన మనుమరాలి (మలీకహ్) తో మరియు ఆయన మనుమడయిన అబ్దుల్లాహ్ (అన్నఫ్సుజ్జకియహ్) తో. అబ్దుల్లాహ్ (అన్నఫ్సుజ్జకియహ్) జుబైర్ (రజి) వంశంలో రెండు వివాహాలు చేసుకున్నారు !

( 4 ) హజ్రత్ హుసైన్ (రజి) వంశంలో ఆరు (6) బంధుత్వాలు నెలకొన్నాయి. వాటిలో ఒకటి హజ్రత్ హుసైన్ (రజి) గారి కుమార్తె అయిన సకీనహ్‌తో, ఐదు బంధుత్వాలు అలీ బిన్ హుసైన్ మనుమలతో నెలకొన్నాయి.

( 5 ) హజ్రత్ అలీ (రజి) సంతతికి ముస్అబ్ బిన్ జుబైర్ వంశంలో ఐదు బంధుత్వాలు ఏర్పడ్డాయి.

దైవప్రవక్త (స) సంతతి మరియు సహచరుల మధ్య పరస్పర ప్రేమ మరియు సామీప్యం

# హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ (రజి) సంతతి మరియు హజ్రత్ తల్హా (రజి) సంతతి మధ్య బంధుత్వాలు




రజి: దైవప్రవక్త సహచరులు (రజి). నెంబర్, సంకేత రూపం మరియు రంగు యొక్క సారూప్యత దైవప్రవక్త (స) సంతతి మరియు తల్హా (రజి) సంతతికి చెందిన గౌరవనీయులైన వ్యక్తుల మధ్య గల సంబంధాలను వెల్లడిస్తుంది

**ప్రధాన ఆధార గ్రంథాలు మరియు మూలాలు**

- అన్సాబుల్ అష్రాఫ్ అజ్ బలాజరీ, 1 / 474
- మఖాతిలుత్తాలిబీన్ అజ్ అబుల్ ఫరజ్ అస్ఫిహానీ
- తాజుల్ మవాలీద్ అజ్ తిబ్రసీ, పేజీ / 35
- అల్ మహ్బర్ అజ్ ఇబ్నె హబీబ్, పేజీ / 438, 448, 450
- అల్ మఆరిఫ్ అజ్ ఇబ్నె ఖతీబహ్, పేజీ / 232
- జమ్హరహ్ అన్సాబుల్ అరబ్ అజ్ ఇబ్నె హజమ్, పేజీ / 52
- నస్బె ఖురైష్ అజ్ జుబైరీ, పేజీ / 25
- అల్ ఇర్షాద్ అజ్ ముఫీద్, 2 / 130

**ఆవశ్యక గమనిక :**
ఈ పవిత్ర వంశవృక్షంలో కొన్ని బంధుత్వాలు మరియు వంశాలు మాత్రమే పేర్కొనబడ్డాయి. అన్నీ పేర్కొనబడలేదు

అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు : ముహమ్మద్ (స) అల్లాహ్ యొక్క ప్రవక్త మరియు ఆయనతో పాటు ఉన్నవారు అవిశ్వాసుల పట్ల కఠినంగా వ్యవహరించేవారు మరియు పరస్పరం కరుణాంతరంగులు (సూరతుల్ ఫతహ్ / 29)

ఈ పవిత్ర వంశవృక్షం ప్రాతిపదికన ముస్లింలకు చెందిన ప్రామాణిక గ్రంథాలు ' దైవప్రవక్త (స) సంతతికి చెందినవారు మరియు ఆయన సహచరులు పరస్పరం ఏకీభావంతో ఉండేవారు. ఉపద్రవానికి ముందు మరియు తర్వాత సైతం వారి మధ్య బంధుత్వాలు స్థిరంగా కొనసాగమనేది వారి పరస్పర స్నేహం మరియు ప్రేమ వారి సంతానంలోనూ పరంపరానుగతంగా స్థిరంగా కొనసాగాయి' అనే విషయానికి సాక్ష్యం పలుకుతున్నాయి. కనుక చరిత్రలో జరిగిన మోసాల పట్ల అప్రమత్తులయి ఉండాలి.

# పదహారవ  పోస్టర్

## హజ్రత్ అలీ (రజి) సంతతి మరియు హజ్రత్ తల్హ (రజి) సంతతి మధ్య బంధుత్వాలు

ఈ పోస్టర్ ద్వారా 'జమల్ యుద్ధం తర్వాత ఏయే అసత్యమైన విషయాలు వ్యాపింపజేయబడ్డాయో అవి సత్యదూరమైనవి. ఇంకా చెప్పాలంటే వాటి పట్ల అప్రమత్తులయి ఉండడం మన కొరకు ఎంతో ఆవశ్యకం.' అనే విషయానికి మరింత మద్దతు లభిస్తుంది.  ఎందుకంటే పరిశీలించదగిన విషయమేమిటంటే ఒకవేళ వారి హృదయాలలో నిజంగానే శత్రుత్వం మరియు అసూయాగ్ని జ్వలిస్తూ ఉండిన పక్షంలో మరి దైవప్రవక్త (స) సంతతికి చెందినవారు జుబైర్ సంతతికి చెందినవారిని వివాహమాడడానికి గల కారణమేమిటి? ఈ విషయం ఇంతకుముందే ప్రస్తావించబడింది. అలాగే హజ్రత్ తల్హ (రజి) సంతతితోనూ తమ బంధుత్వాలను స్థిరంగా కొనసాగించడానికి గల కారణమేమిటి ?

ఆయన తల్హ బిన్ ఉబైదుల్లాహ్ బిన్ ఉస్మాన్ బిన్ అమ్ర్ బిన్ కఅబ్ బిన్ సఅద్ బిన్ తైమ్ బిన్ మరహ్ బిన్ కఅబ్ బిన్ లవీ బిన్ గాలిబ్ ఖరషీ తైమీ. ఆయన ఉపనామం అబూ ముహమ్మద్. ఆయన స్వర్గలోక ప్రవేశపు శుభవార్తను పొందిన పదిమంది దైవప్రవక్త సహచరులలో (సహాబహ్) ఒకరు. ప్రారంభకాలంలోనే ఇస్లాంను స్వీకరించిన ఎనిమిది మంది దైవప్రవక్త సహచరులలో (రజి) ఆయన ఒకరు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) చేతి మీద ఇస్లాంను స్వీకరించిన ఐదుగురు దైవప్రవక్త సహచరులలో (రజి) ఆయన ఒకరు. అలాగే ఆయన సలహా మండలికి చెందిన ఎనిమిది మంది సభ్యులలో ఒకరు. అంతేగాకుండా ఆయనకు చెందిన ఇతర విశిష్టతలు ఎవరికీ తెలియనివి కావు.

ఈ పోస్టర్ లో క్రింద పేర్కొనబడిన కొన్ని అంశాలు పరిశీలించదగినవి :

( 1 ) హసన్ బిన్ అలీ (రజి) తల్హ (రజి) కుమార్తె అయిన ఉమ్మె ఇస్హాఖ్ ను వివాహమాడారు. ఆవిడ ద్వారా ఒక కుమారుడు పుట్టగా హజ్రత్ హసన్ (రజి) 'తల్హ' అని పేరు పెట్టారు.

( 2 ) హజ్రత్ హసన్ (రజి) మరణించిన తర్వాత ఆయన మరణశాసనం ప్రకారం ఆచరిస్తూ హజ్రత్ హుసైన్ షహీద్ (రజి) ఉమ్మె ఇస్హాఖ్ను వివాహమాడారు ! ఆవిడ ద్వారా గొప్ప మహిళ అయిన సయ్యిదహ్ ఫాతిమహ్ (సుగ్రా) పుట్టారు.

( 3 ) హజ్రత్ హసన్ (రజి) మరియు హజ్రత్ హుసైన్ (రజి) జమల్ యుద్ధంలో పాల్గొనలేదా ? ప్రాచ్యపండితులు మరియు వారికి కొమ్ముకాసేవారు పేర్కొనేవిధంగానే జమల్ యుద్ధం ఉండిన పక్షంలో  స్వర్గవాసులయిన యువకుల నాయకులయిన ఇద్దరూ ( హజ్రత్ హసన్ (రజి) మరియు హజ్రత్ హుసైన్ (రజి) ) హజ్రత్ తల్హ (రజి) కుటుంబానికి చెందినవారిని ఎందుకు వివాహం చేసుకున్నారు? ( చారిత్రక ఉల్లేఖనాలను విభేదాలను సృష్టించే స్వార్థపరులు ఎంతగానో వక్రీకరించారు. కనుక అప్రమత్తులయి ఉండవలసిన ఆవశ్యకత ఉంది )

( 4 ) అబ్దుల్లాహ్ ( అల్ మహజ్ ) బిన్ హసన్ బిన్ హసన్ బిన్ అలీ బిన్ అబూతాలిబ్ మరియు ఔన్ బిన్ ముహమ్మద్ బిన్ అలీ బిన్ అబూతాలిబ్ హజ్రత్ తల్హ (రజి) మనుమరాలయిన హఫ్సహ్ బిన్తె ఇమ్రాన్ బిన్ ఇబ్రాహీమ్ బిన్ ముహమ్మద్ బిన్ తల్హ ను వివాహం చేసుకున్నారు !


( 5 ) హజ్రత్ హుసైన్ బిన్ అలీ (రజి) మనుమరాలయిన అబ్దహ్ బిన్తె అలీ బిన్ హుసైన్ హజ్రత్ తల్హ (రజి) మునిమనుమడయిన నౌహ్ బిన్ ఇబ్రాహీమ్ బిన్ ముహమ్మద్ బిన్ తల్హ ను వివాహం చేసుకున్నారు ! ఈవిడ ఇమామ్ బాఖర్ సోదరి, ఇమామ్ సాదిఖ్ మేనత్త మరియు అలీ జైనుల్ ఆబిదీన్ కుమార్తె.

( 6 ) పాఠకులారా ! దైవప్రవక్త (స) సంతతికి చెందినవారు మరియు ఆయన సహచరులు (రజి)  ఏవిధంగా ముస్లిం సమాజాన్ని సమైక్యంగా ఉంచేందుకై కృషి చేశారో చూశారు గదా. నిశ్చయంగా వారు మన కొరకు ఆదర్శనీయులు మరియు నమూనాలు.

దైవప్రవక్త (స) సంతతి మరియు ఆయన సహచరుల (రజి) మధ్య పరస్పర ప్రేమ మరియు సామీప్యం

# హుసైన్ బిన్ అలీ బిన్ అబూతాలిబ్ (రజి) అల్లుళ్ళు దైవప్రవక్త సహచరుల (రజి) సంతానం నుంచి

క్రింద పేర్కొనబడిన బంధుత్వాలన్నీ కర్బలా సంఘటన (హి.జీ. 61) తర్వాత ఏర్పడ్డాయి. కేవలం హసన్ అల్ ముసన్నా వివాహం ఫాతిమహ్ తో మరియు అబ్దుల్లాహ్ బిన్ హసన్ వివాహం సకీనహ్ తో కర్బలా సంఘటనకు ముందు జరిగింది




సకీనహ్ పలు వివాహాలు చేసుకోవడానికి గల కారణాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో ఒక కారణం కొందరు భర్తలు వీరమరణం పొందితే లేదా హతమార్చబడితే మరికొంతమంది వివాహం జరిగిన కొన్ని రోజులకే మరణించారు. అయితే ఒకరు ఆవిడకు తలాఖ్ (విడాకులు) ఇచ్చారు

**ప్రధాన ఆధార గ్రంథాలు మరియు మూలాలు**

- మున్తహియుల్ ఆమాల్ అజ్ అబ్బాస్ ఖుమీ
- అల్ ముహబ్బర్ అజ్ ఇబ్నె హబీబ్
- అల్ అసీలీ అజ్ ఇబ్నె తఖ్తఖీ
- కష్ఫుల్ గుమహ్ అజ్ అర్బలీ
- అత్యానుష్షీఅహ్ అజ్ ముహ్సిన్ అమీన్ ఆమిలీ
- అన్సాబుల్ అష్రాఫ్ అజ్ బలాజురీ
- తజ్కిరతుల్ ఫుఖహా అజ్ హిల్లీ
- మఖాతిలుత్తాలిబీన్ అజ్ ఇబ్నె ఫరజ్ అస్ఫహానీ
- తారీఖె దమష్ఖ్ అజ్ ఇబ్నె అసాకిర్
- అత్తబఖాతుల్ కుబ్రా అజ్ ఇబ్నె సఅద్
- జమ్హరహ్ అన్సాబుల్ అరబ్ అజ్ ఇబ్నె హజమ్
- నసబె ఖురైష్ అజ్ జుబైర్ బిన్ బకార్

# పదిహేడవ పోస్టర్

## హుసైన్ బిన్ అలీ బిన్ అబూతాలిబ్ అల్లుళ్ళు దైవప్రవక్త సహచరుల (రజి) సంతానం నుంచి

రండి. కాస్త హజ్రత్ హుసైన్ (రజి) సంతానం నుంచి, ముఖ్యంగా హజ్రత్ అలీ బిన్ హుసైన్ (రజి) మరియు ఆయన యొక్క ఇద్దరు సోదరీమణులయిన ఫాతిమహ్ (రజి) మరియు సకీనహ్ (రజి) లను చూడండి. పరిశోధించిన పిమ్మట విదితమయ్యే విషయమేమిటంటే వీరందరూ కర్బలాలో తమ తండ్రి అయిన హజ్రత్ హుసైన్ షహీద్ (రజి) తో మరియు తమ పినతండ్రి కుమారులతో కలిసి పాల్గొన్నారు. కానీ ఇక్కడ మేము పేర్కొనదలచినది క్రింద పేర్కొనబడుతోంది :

( 1 ) హజ్రత్ హుసైన్ (రజి) కుమార్తె అయిన ఫాతిమహ్ (అస్సుగ్రా) భర్త హసన్ ముసన్నా బిన్ హసన్ బిన్ అలీ బిన్ అబూ తాలిబ్ . ఆయన కర్బలా యుద్ధంగా గాయపడ్డ స్థితిలో బయలుదేరారు. హసన్ ముసన్నా ద్వారా ఆవిడకు సాదాత్ హసన్ (అల్‌ముసల్లస్), అబ్దుల్లాహ్ (అల్‌మహజ్), ఇబ్రాహీమ్ (అల్‌గమర్) లు ప్రభవించారు. అదేవిధంగా ఆయన ద్వారా జైనబ్ పుట్టారు. (ఆవిడను ఉమవీ ఖలీఫహ్ అయిన వలీద్ బిన్ అబ్దుల్ మలిక్ వివాహం చేసుకున్నారు) అలాగే ఉమ్మె కుల్‌సూమ్ కూడా ( ఆవిడను ఆవిడ మేనమామ కుమారుడయిన ముహమ్మద్ బాఖర్ వివాహం చేసుకున్నారు) పుట్టారు.

( 2 ) (దాదాపు హిజ్రీ. 97) లో హసన్ అల్ ముసన్నా మరణించినప్పుడు అబ్దుల్లాహ్ ( అల్‌మత్‌రఫ్) బిన్ అమ్ర్ బిన్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ ఆవిడను వివాహం చేసుకున్నారు. ఆయన ద్వారా ముహమ్మద్ (దీబాజ్) మరియు ఒక కుమార్తె పుట్టారు.

( 3 ) ఆవిడ యొక్క రెండవ కుమార్తె అయిన సకీనహ్ భర్త అబ్దుల్లాహ్ బిన్ హసన్ బిన్ అలీ బిన్ అబూతాలిబ్. ఆయనను కొన్ని పుస్తకాలలో 'ఖాసిమ్' అని పేర్కొనడం జరిగింది. ఆయన ఉపనామం 'అబూబకర్'. ఆయన తఫ్ సంఘటనలో తమ దైవప్రవక్త (స) కుటుంబీకులతో పాటు వీరమరణం పొందారు.

( 4 ) ఆయన వీరమరణం పొందిన తర్వాత సకీనహ్‌ను ముస్‌అబ్ బిన్ జుబైర్ బిన్ అవామ్ వివాహం చేసుకున్నారు. ఆయన ద్వారా ఒక కుమార్తె పుట్టగా ఆమెకు 'ఫాతిమహ్' అని పేరు పెట్టారు.

( 5 ) హిజ్రీ. 71 లో ముస్‌అబ్ బిన్ జుబైర్ హతమార్చబడిన తర్వాత అబ్దుల్లాహ్ బిన్ ఉస్మాన్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ హకీమ్ బిన్ హజామ్ ను ఆవిడ వివాహం చేసుకున్నారు. ఆయన ద్వారా ఉస్మాన్ (ఖరీన్), హకీమ్ మరియు రబీహ పుట్టారు.

( 6 ) అబ్దుల్లాహ్ బిన్ ఉస్మాన్ మరణించిన తర్వాత జైద్ బిన్ అమ్ర్ బిన్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ ఆవిడను వివాహం చేసుకున్నారు.

( 7 ) ఆయన కూడా మరణించినప్పుడు ఇబ్రాహీమ్ బిన్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఆవిడను వివాహం చేసుకున్నారు. కానీ మూడు నెలలు గడచినంతనే ఆయన ఆవిడకు తలాఖ్ (విడాకులు) ఇచ్చేశారు.

( 8 ) ఆయన తర్వాత ఖలీఫహ్ అయిన ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్ సోదరుడయిన, అస్‌బగ్ బిన్ అబ్దుల్ అజీజ్ బిన్ మర్‌వాన్ బిన్ హకమ్ ఆవిడను వివాహం చేసుకున్నారు. అయితే కొంతకాలానికే ఆయన కూడా మరణించారు.

### పరిశీలించదగిన అంశాలు :

❋ సకీనహ్ యొక్క వివాహాలన్నింటిలోనూ బహుశా ఆవిడ సోదరుడయిన అలీ జైనుల్ ఆబిదీన్ బిన్ హుసైన్ (రజి) ఆవిడ పర్యవేక్షకులుగా వ్యవహరించి ఉంటారు.

❋ ఆవిడ ఎన్నో వివాహాలు చేసుకోవడానికి గల కారణాలలో వివాహం జరిగిన కొంత కాలానికే ఇద్దరు భర్తలు మరణించడం మరియు ఒక భర్త హతమార్చబడడం మరియు ఒక భర్త కొన్ని నెలలకే ఆవిడకు విడాకులివ్వడం కూడా ఒకటి.

❋ పరిశీలించండి ! సకీనహ్ మరియు ఫాతిమహ్ సుగ్‌రా ల భర్తలలో ఎక్కువమంది దైవప్రవక్త సహచరుల (రజి) కుమారులు లేదా వారి మనుమలు. ముఖ్యంగా ఉస్మాన్, జుబైర్ మరియు అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) లకు చెందినవారు. దీనినిబట్టి నిశ్చయంగా విదితమయ్యే విషయమేమిటంటే వారి మధ్య గల పరస్పర ప్రేమ వారి తరువాతి తరాలలోనూ స్థిరంగా కొనసాగింది.

دیवప్రవక్త (స) సంతతి మరియు సహచరులు (రజి) ప్రేమ మరియు సామీప్యం

مبرّة الآل والأصحاب

# ముహమ్మద్ అల్‌బాఖర్ (రజి)

## ముహమ్మద్ బిన్ అలీ బిన్ హుసైన్ బిన్ అలీ బిన్ అబీ తాలిబ్

( జననం : హిజ్రీ. 56 లో - మరణం : హిజ్రీ. 114 లో )

### ఆయన గురువులయిన దైవప్రవక్త సహచరులు (రజి)

- ఉమ్మె సల్‌మహ్ (హిందుల్ మఖ్‌జూమియహ్) (రజి)
- అబూ సఈద్ ఖుద్‌రీ అన్‌సారీ (రజి)
- అనస్ బిన్ మాలిక్ అన్‌సారీ (రజి)
- జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ అన్‌సారీ (రజి)
- అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ హాషిమీ (రజి)
- అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి)

### ఆయన యొక్క ఒక వాక్కు

ఆయనను కరవాలాన్ని అలంకరించడం గురించి ప్రశ్నించగా ఆయన ఇలా పేర్కొన్నారు: "ఇందులో తప్పేమీ లేదు. ఎందుకంటే హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) తమ కరవాలాన్ని అలంకరించారు."

ఆయనను ఎవరో ఇలా ప్రశ్నించారు : "ఆయనను సిద్దీఖ్ (సత్యవంతులు) అని పేర్కొంటున్నారా?" అది విని ఆయన తమ స్థానం నుంచి లేచి నిలబడి ఖిబ్లహ్ వైపుకు అభిముఖులయి ఇలా పలికారు: "అవును. సిద్దీఖ్. అవును సిద్దీఖ్. అవును. సిద్దీఖ్. ఓ అల్లాహ్ ! ఎవరయినా ఆయనను సిద్దీఖ్ అని పేర్కొనరో ఇహపరలోకాలలో అతడి ఏ మాటనూ సత్యం గావించకు "

కిస్‌అహ్ గ్రంధాలలో ఆయనచే ఉల్లేఖించబడిన 240 కి మించిన హదీసు ఉల్లేఖనాలు ఉన్నాయి

### ఆయన పరిచయం

గొప్ప ఇమామ్, తమ కాలంలోహాషిమ్ తెగ నాయకులు, తమ జ్ఞానం కారణంగా 'బాఖర్' అనే పేరుతో ప్రసిద్దులు

### ఆయన మాతృమూర్తి

ఉమ్మె అబ్దుల్లాహ్ బిన్‌తె హసన్ బిన్ అలీ బిన్ అబూతాలిబ్ (రజి)

### ఆయన యొక్క ఒక సతీమణి

ఉమ్మె ఫర్‌వహ్ బిన్‌తె ఖాసిమ్ బిన్ ముహమ్మద్ బిన్ అబూబకర్ సిద్దీఖ్ (రజి)

### ప్రధాన ఆధార గ్రంధాలు


- ఉమ్‌దతుత్తాలిబ్ అజ్ ఇబ్నె అన్‌బహ్, పేజీ / 345
- సైరె అఅ్‌లాముస్నుబ్‌లా అజ్ హాఫిజ్ జహబీ, 4 / 402
- కష్ఫుల్ గమహ్ అజ్ అర్‌బలీ, 2 / 360
- అల్ అసీలీ అజ్ ఇబ్నె తఖ్‌తఖీ, పేజీ / 149
- తహ్‌జీబుల్ కమాల్ అజ్ హాఫిజ్ మజీ, 26 / 137
- తజ్‌కిరతుల్ హుఫ్ఫాజ్ అజ్ హాఫిజ్ జహబీ, 1 / 124

# పద్దెనిమిదవ పోస్టర్

## ముహమ్మద్ అల్ బాఖర్

ఆయన అబూ జాఫర్ ముహమ్మద్ బిన్ అలీ బిన్ హుసైన్ బిన్ అలీ బిన్ అబీ తాలిబ్ అల్ మదనీ. జైనుల్ ఆబిదీన్ ఆయన తండ్రి. ఆయన హి।జ్రీ.56 లో ప్రభవించారు.

ఆయన తన గొప్ప జ్ఞానం కారణంగా 'బాఖర్' అనే బిరుదుతో గౌరవించబడ్డారు.

ఆయన యొక్క ప్రసిద్ధ గురువులలో క్రింద పేర్కొనబడిన, దైవప్రవక్త సహచరుల (రజి) పేర్లు ప్రస్తావించదగినవి :

జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ అన్సారీ (రజి), అనస్ బిన్ మాలిక్ (రజి), అబూ సఈద్ ఖుద్రీ, అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ మరియు అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) . ఇది దైవప్రవక్త (స) సంతతి మరియు ఆయన సహచరుల (రజి) మధ్య వైజ్ఞానిక మరియు సాంస్కృతిక సంబంధాలు సైతం స్థిరంగా కొనసాగాయనే విషయానికి గాను స్పష్టమైన దృష్టాంతంగా నిలుస్తుంది.

ఇంకా చెప్పాలంటే ప్రధానమైన హదీసు గ్రంథాలలో ఇమామ్ బాఖర్ ద్వారా దాదాపు 244 హదీసులు ఉల్లేఖించబడినట్లుగా పేర్కొనబడి ఉంది. ఈ సంఖ్య ఖుర్ఆన్ వ్యాఖ్యాన గ్రంథాలు మొదలయినవాటిలో పేర్కొనబడినవాటిని విడచిపెట్టగా వచ్చిన మొత్తం.

ఇంతకుముందే పేర్కొనబడిన విషయమేమిటంటే ఇమామ్ బాఖర్ ఉమ్మె ఫర్వహ్ బిన్తె ఖాసిమ్ బిన్ ముహమ్మద్ బిన్ అబూబకర్ ను వివాహం చేసుకుంటూ అబూబకర్ సిద్దీఖ్ (రజి) వంశంతో తన అత్తవారింటి సంబంధాన్ని నెలకొల్పుకున్నారు. ఆవిడ ద్వారా ఇమామ్ జాఫర్ సాదిఖ్ పుట్టారు. ఏవిధంగానయితే దైవప్రవక్త (స) విశ్వాసుల మాతృమూర్తి అయిన హజ్రత్ ఆయిషహ్ (రజి) ను వివాహం చేసుకుంటూ హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) వంశంతో బంధుత్వాన్ని నెలకొల్పుకున్నారో అదేవిధంగా ఆయన తమ తాతయ్య అయిన దైవప్రవక్త (స) పవిత్ర రీతిని అవలంబించారు, అలాగే ఆయన తండ్రి యొక్క పినతండ్రి అయిన హసన్ బిన్ అలీ బిన్ అబూతాలిబ్ కూడా హఫ్సహ్ బిన్తె అబ్దుర్రహ్మాన్ బిన్ అబూబకర్ సిద్దీఖ్ ను వివాహం చేసుకున్నారు. అలాగే స్వయంగా ఆయన సోదరుని కుమారుడయిన ఇస్హాఖ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ అలీ బిన్ హుసైన్ బిన్ అలీ బిన్ అబూతాలిబ్ కూడా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) వంశంలోనే వివాహమాడారు ! ఓహో ! వారి మధ్య ఎంతటి స్థాయిలో ప్రేమ, సోదరభావం, సామరస్యం మరియు విశ్వసనీయత ఉన్నాయో చూడండి !

ఈ పోస్టర్ ను మేము అర్బలీ చే ఉల్లేఖించబడిన ఒక హదీసుతో ముగిస్తున్నాము. అది ఇమామ్ బాఖర్ ద్వారా ఈ విధంగా ఉల్లేఖించబడింది : ఆయనను కరవాలాన్ని అలంకరించే విషయంలో ఎవరో ప్రశ్నించగా ఆయన ఈ విధంగా పేర్కొన్నారు: " ఇందులో అభ్యంతరకరమైన విషయమేమీ లేదు. ఎందుకంటే హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) తమ కరవాలాన్ని అలంకరించియున్నారు. " ఉల్లేఖకులు ఈ విధంగా పేర్కొంటున్నారు: "నేను ఇలా ప్రశ్నించాను: ' తమరు ఆయనను 'సిద్దీఖ్' (సత్యసంధులు) అని పేర్కొంటున్నారా ? " అది విని ఆయన తమ స్థానం నుంచి లేచి నిలబడి ఖిబ్లహ్ వైపుకు అభిముఖులయి ఈ విధంగా పేర్కొన్నారు: " అవును సిద్దీఖ్ (సత్యసంధులు). అవును సిద్దీఖ్ (సత్యసంధులు). అవును సిద్దీఖ్ (సత్యసంధులు). ఏ వ్యక్తయితే ఆయనను 'సిద్దీఖ్' (సత్యసంధులు) అని పేర్కొనడో అల్లాహ్ ప్రపంచంలోనూ, పరలోకంలోనూ అతడి ఏ మాటనూ సత్యమైనదిగా చేయకుండుగాక!"

( కష్ఫుల్ గమహ్ : 2 / 360 )

హదీసు గ్రంథాలలో ఆయనచే ఉల్లేఖించబడిన 565 కంటే ఎక్కువ హదీసులు ఉన్నాయి. (17)

# ఇమామ్ జాఫర్ సాదిఖ్

" అల్లాహ్ సాక్షిగా ! మమ్మల్ని పుట్టించిన మరియు మమ్మల్ని ఎంచుకున్నవానికి మేము దాసులము. మేము లాభానికీ యజమానులము కాము, నష్టానికీ యజమానులము కాము. ఒకవేళ మేము కరుణించబడితే అది ఆయన అనుగ్రహం. ఒకవేళ మేము శిక్షించబడితే అది మా పాపాల పర్యవసానం. అల్లాహ్ సాక్షిగా ! మా వద్ద ఎటువంటి విముక్తి సాధనమూ లేదు, ఎటువంటి వాదమూ లేదు " ( 1 )

## ఆయన యొక్క పలు వాక్కులు

- మీ ముందు నేను దైవప్రవక్త (స) సంతానంతో సంబంధాన్ని కలిగియున్నాను గానీ అల్లాహ్ సన్నిధిలో నా వద్ద ఏ వాదమూ లేదనే విషయానికి గాను నేను సాక్ష్యమిస్తున్నాను. ఒకవేళ నేను ఆయనకు విధేయత చూపితే ఆయన నన్ను కరుణిస్తాడు. ఒకవేళ నేను ఆయనకు అవిధేయత చూపితే ఆయన నాకు కఠిన శిక్ష విధిస్తాడు. (7)
- అల్లాహ్ సాక్షిగా ! మాకు అడగబడే ప్రశ్నలన్నింటికీ సంబంధించి మా వద్ద జ్ఞానం లేదు. మేమే కాకుండా ఇతర ప్రజలు మా కంటే ఎక్కువ జ్ఞానాన్ని కలిగియున్నారు. (8)
- పుణ్యకార్యం కొరకు మూడు విషయాలు తప్పనిసరి: త్వరపడడం. అల్పమైనదిగా భావించడం మరియు ప్రజల నుంచి దాచడం. (9)
- దైవభీతికి మించిన ఆహారసామగ్రి లేదు మౌనాన్ని మించినది లేదు. అజ్ఞానాన్ని మించిన శత్రువు లేదు. అబద్ధాన్ని మించిన వ్యాధి లేదు. (10)

## ఆయన వంశంలో ఆయిషహ్

- ఆయిషహ్ బిన్తె జాఫర్ సాదిఖ్
- ఆయిషహ్ బిన్తె మూసా కాజిమ్ బిన్ జాఫర్ సాదిఖ్ (12)
- ఆయిషహ్ బిన్తె అలీ రజా బిన్ మూసా కాజిమ్ (13)
- ఆయిషహ్ బిన్తె జాఫర్ బిన్ మూసా కాజిమ్ (14)
- ఆయిషహ్ బిన్తె అలీ అల్‌హాదీ బిన్ ముహమ్మద్ అల్‌జవాద్ (15)

## ఆయన హదీసు గురువులు ( 16 )




## ఆయన దైవప్రవక్త సహచరులతో (రజి) కలిగియున్న సంబంధం

ఆయన (ర) ఇలా పేర్కొన్నారు: " దైవప్రవక్త సహచరులు 12 వేల మంది. 8 వేలమంది మదీనా నుంచి, 2 వేలమంది మక్కా నుంచి, 2 వేలమంది తల్‌ఖా (మక్కా విజయం సందర్భంలో స్వాతంత్ర్యం ప్రసాదించబడిన-వారు) వారిలో 'ఖద్ర్' వర్గానికి చెందినవారెవరూ లేరు, మరజఈ వర్గానికి చెందినవారెవరూ లేరు, హర్‌వరీ ఎవరూ లేరు, ముత్‌తజిలహ్ వర్గానికి చెందినవారెవరూ లేరు, మనోకాంక్షల దాసుడూ ఎవరూ లేరు... "(2)

ఆయన ఇలా పేర్కొన్నారు: " ఏవిధంగానయితే నేను అలీ (రజి) సిఫారసును కోరుకుంటున్నానో అదేవిధంగా అబూబకర్ (రజి) సిఫారసునూ నేను కోరుకుంటాను. ఆయన నాకు రెండు పర్యాయాలు పుట్టుకనిచ్చారు" (3)

ఆయన ఇలా పేర్కొన్నారు: "ఎవరయినా తన తాత గురించి చెడ్డగా మాట్లాడతాడా? అబూబకర్ (రజి) నా తాతగారు. ఒకవేళ నేను వారిద్దరినీ (అబూబకర్ (రజి) మరియు ఉమర్ (రజి)) ప్రేమించని పక్షంలో, వారి శత్రువులను ద్వేషించని పక్షంలో నాకు ప్రళయ దినాన దైవప్రవక్త (స) సిఫారసు ప్రాప్తం కాదు. " (4)

ఆయనను అబూబకర్ (రజి) మరియు ఉమర్ (రజి)ల గురించి అడిగినప్పుడు ఆయన ఇలా పేర్కొన్నారు: " స్వర్గలోకపు ఫలాలను ఆరగించినవారి గురించి మీరు వాకబు చేస్తున్నారా ? " )

ఆయన ఇలా పేర్కొన్నారు : " అబూబకర్ (రజి) మరియు ఉమర్ (రజి) లను ద్వేషించేవారి విషయంలో అల్లాహ్ విముక్తుడు " (6)

## ప్రధాన ఆధార గ్రంథాలు

(1) తన్‌దీదుల్ ఉసూల్ అజ్ ఖమీ (2/76). బహారుల్ అన్‌వార్ అజ్ మజ్‌లిసీ ( 25 /289 )
(2) అల్‌ఖిసాల్ అజ్ ఖమీ (2 / 639 - 640). బహారుల్ అన్‌వార్ అజ్ మజ్‌లిసీ (22 / 305)
(3) ఫజాయిలుస్సహాబహ్ అజ్ దార్ ఖుత్నీ (57), షరహ్ ఉసూలుస్సున్నహ్ అజ్ అల్ కాఈ ( 7 / 1380 )
(4) ఫజాయిలుస్సహాబహ్ అజ్ అహ్మద్ ( 1 / 214 - 215 ). ఫజాయిలుస్సహాబహ్ అజ్ దార్ ఖుత్నీ ( 56)
(5) ఫజాయిలుస్సహాబహ్ అజ్ దార్ ఖుత్నీ (96) సైరె అత్‌లామున్నబ్‌లా అజ్ జహబీ (6 / 259)
(6) అసున్నహ్ అజ్ అబ్దుల్లాహ్ బిన్ అహ్మద్ ( 2 / 557 ) ఫజాయిలుస్సహాబహ్ అజ్ దార్ ఖుత్నీ ( 87 )
(7) రిజాల్ అల్ కషీ (299). బహారుల్ అన్‌వార్ అజ్ మజ్లిసీ ( 25 / 290 )
(8) తారీఖ్ ఇబ్నె అబీ ఖీసమహ్ (437). షరహ్ ఉసూలుల్ ఇత్‌తిఖాద్ అజ్ అల్ కాఈ (8 / 1485)
(9) హులియతుల్ ఔలియా అజ్ అబూ నఈమ్ ( 3 / 198), షత్‌బుల్ ఈమాన్ అజ్ బైహఖీ (15 / 312)
(10) హులియతుల్ ఔలియా అజ్ అబూ నఈమ్ (3 / 196), తారీఖుల్ ఇస్లామ్ అజ్ జహబీ ( 7 / 92 )
(11) అన్‌వరుల్ అబ్‌సార్ అజ్ షబ్‌లన్‌జీ (287) (జాఫర్ సాదిఖ్ సంతానంలో ఆయిషహ్). అత్‌లామున్నిసా అజ్ కహాలహ్ ( 3 ( 132 )
(12) కష్‌ఫుల్ గమహ్ (3/29) (మూసా కాజిమ్ సంతానంలో ఉమర్, హమ్‌జహ్ మరియు ఆయిషహ్)
(13) కష్‌ఫుల్ గమహ్ (3/60) (అలీ బిన్ మూసా సంతానంలో ఆయిషహ్)
(14) అల్ మజదీ (301) (జాఫర్ బిన్ మూసా సంతానంలో ఆయిషహ్)
(15) అల్ ఇర్‌షాద్ (334) (ఆయిషహ్ బిన్తె అలీ అల్ హాదీ )
(16) అత్తారీఖుల్ కుబ్‌రా అజ్ బుఖారీ (2/198) అల్ జరహ్ వత్తత్‌దీల్ అజ్ ఇబ్నె అబీ హాతిమ్ ( 2 / 487 ) తహ్‌జీబుల్ కమాల్ అజ్ మజీ (2/277) సైరె అత్‌లామున్నిసా అజ్ జహబీ (6/255). తహ్‌జీబుత్తహ్‌జీబ్ అజ్ ఇబ్నె హజర్ (7/88)
(17) హదీసు గ్రంథాలలో ఆయన ద్వారా ఉల్లేఖించబడిన హదీసుల సంఖ్యకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి : సహీహ్ ముస్లిమ్ (23), ముఅత్తా (10). ముస్‌నద్ అహ్మద్ (36) సునన్ అబూదావూద్ (13), సునన్ నసాఈ (44), సునన్ తిర్మిజీ (20), సునన్ ఇబ్నెమాజహ్ (19), సునన్ దార్‌మీ (7), అస్సుననుల్ కుబ్‌రా అజ్ నసాఈ (58), సహీహ్ ఇబ్నె ఖజీమహ్ (35), సహీహ్ ఇబ్నె హబ్బాన్ (20) ముస్తద్‌రక్ హాకిమ్ (45) , అస్సుననుల్ కుబ్‌రా అజ్ బైహఖీ (179), అల్ ముత్‌జముల్ కుబ్‌రా అజ్ తిబ్రానీ (56)

www.almabarrah.net. Email : almabarrah@gmail.com
Mabarrathul Aal Va Ashaab. Ph : 2560203 - Fax : 2560346. Post Box : 12421. Ashshamia Postal Code : 71655 - Kuwait

# పందొమ్మిదవ పోస్టర్

## ఇమామ్ జాఫర్ సాదిఖ్

**ఆయన పేరు మరియు వంశం :** ఆయన అబూ అబ్దుల్లాహ్ జాఫర్ సాదిఖ్ బిన్ ముహమ్మద్ బిన్ బాఖర్ బిన్ అలీ జైనుల్ ఆబిదీన్ బిన్ హుసైన్ బిన్ అలీ బిన్ అబూతాలిబ్ (రజి).


ఆయన దైవప్రవక్త (స) కుటుంబీకులలో సయ్యద్ వంశంతో సంబంధాన్ని కలిగియున్నారు. ఆయన గొప్ప ఇమాములలో ఒకరుగా పరిగణించబడతారు. ఆయన సత్యసంధతను బట్టి ఆయన 'సాదిఖ్' (సత్యసంధులు) అనే బిరుదును పొందారు. ఇక ఆయన విశిష్టతలు ఎంతగా ప్రసిద్ధమయ్యాయంటే వాటి గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

**ఆయన పేరు మరియు వంశం :** ఆయన పుట్టినతేదీ విషయంలో అభిప్రాయభేదముంది. ఒక వాక్కు ప్రకారం చెప్పవలసి వస్తే ఆయన హి|జీ. 80 లో పుట్టారు. మరొక వాక్కు ప్రకారం చెప్పవలసి వస్తే ఆయన హి|జీ. 83 లో రమజాన్ నెల 8 వ తేదీన, మంగళవారం నాడు పుట్టారు.

**మరణం :** ఆయన మదీనాలో హి|జీ. 148 లో షవ్వాల్ నెలలో మరణించారు. 'బఖీత్' అనే శ్మశానవాటికలో ఆయన తమ తండ్రి అయిన ముహమ్మద్ బాఖర్, తమ తాతగారయిన అలీ జైనుల్ ఆబిదీన్ మరియు ఆయన పినతండ్రి అయిన హసన్ బిన్ అలీ (రజి) ప్రక్కన ఖననం చేయబడ్డారు. ఓహో ! ఎంత మంచిదయిన, ఉత్తమ స్థానంలో ఆయన సమాధి ఉన్నదో గదా !

మేము ఇంతకుముందు ఆరవ పోస్టర్ లో ఆయన మాతృమూర్తి అయిన ఉమ్మె ఫర్వహ్ బిన్తె ఖాసిమ్ బిన్ ముహమ్మద్ బిన్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) గారి ద్వారా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) గారితో ఆయన కలిగియున్న వంశానుగత సంబంధాన్ని వెల్లడించి ఉన్నాము. కనుక ఈ పోస్టర్ లో ఆయన ఎవరి నుంచయితే జ్ఞానాన్ని ఆర్జించారో, హదీసులను ఉల్లేఖించారో ఆ సమకాలికులయిన, జ్ఞానులయిన, గొప్ప తాబిఈన్‌లతో (దైవప్రవక్త సహచరుల (రజి) యొక్క శిష్యులు ) ఆయన కలిగియున్న జ్ఞానపరమైన సంబంధాన్ని వెల్లడించేందుకు ప్రయత్నించడం జరిగింది. దీనిద్వారా జ్ఞానార్జన పట్ల అభిలాషను మరియు హదీసులను ఉల్లేఖించడానికి సంబంధించిన విశిష్టతను సైతం అంచనా వేయవచ్చు. అంతేగాకుండా దైవప్రవక్త సహచరుల (రజి) గురించి, ముఖ్యంగా 'షైఖైన్', అనగా హజ్రత్ అబూబకర్ మరియు హజ్రత్ ఉమర్ (రజి) ల గురించి ఆయన ప్రశంసాత్మకంగా పేర్కొన్న మాటలను సైతం ఈ పోస్టర్‌లో పొందుపరచడం జరిగింది. అలాగే దేవుని ఏకత్వం (తౌహీద్) మరియు ప్రార్థన (దుఆ) విషయంలోనూ ఆయన ద్వారా ఉల్లేఖించబడిన కొన్ని ప్రసిద్ధ హదీసులను సైతం ఈ పోస్టర్‌లో పొందుపరచడం జరిగింది.

నేను ఆయనచే ఉల్లేఖించబడిన హదీసులను సమీక్షించినప్పుడు హదీసు మరియు దైవప్రవక్త సహచరుల (రజి) ఆచరణలకు (ఆసార్) సంబంధించిన గ్రంథాలలో 565 కంటే ఎక్కువ హదీసులు ఆయనచే ఉల్లేఖించబడినట్లుగా కనుగొన్నాను. దీనినిబట్టి సునన్ హదీసువేత్తలు ఆయనచే ఉల్లేఖించబడిన హదీసులను పేర్కొనే విషయంలో ఎంతగానో శ్రద్ధ వహించారనే విషయాన్ని చక్కగా అంచనా వేయవచ్చు.


దైవప్రవక్త (స) సంతతికి చెందినవారు
మరియు ఆయన సహచరులు (రజి)
పరస్పరం బంధువులు మరియు స్నేహితులు
مبرة الآل والأصحاب
స్వర్గలోక ప్రవేశపు శుభవార్తను పొందిన
పదిమంది దైవప్రవక్త సహచరులు (రజి)
ఇబ్రాహీమ్ (అ)
ముహమ్మద్ (స)
అబూ ఉబైదహ్ ముస్లిం సమాజపు విశ్వాసపాత్రుడు రజి ఇబ్నె అబ్దుల్లాహ్
సఈద్ పదవ స్వర్గస్థులు రజి ఇబ్నె జైద్
ఉమర్ ఫారూఖ్ రజి ఇబ్నుల్ ఖత్తాబ్
తల్హా ఫయ్యాజ్ రజి ఇబ్నె ఉబైదుల్లాహ్
అబూబకర్ సిద్దీఖ్ రజి ఇబ్నె ఉస్మాన్ (రజి)
సఅద్ దైవప్రవక్త (స) మేనమామ రజి ఇబ్నె మాలిక్ (అబీ వఖాస్)
అబ్దుర్రహ్మాన్ సలహా మండలి సభ్యులు రజి ఇబ్నె ఔఫ్
జుబైర్ హవారీ రజి ఇబ్నుల్ అవామ్
ఉస్మాన్ జున్నూరైన్ రజి ఇబ్నె అఫ్ఫాన్
అలీ అబుస్సిబ్తైన్ రజి ఇబ్నె అబీతాలిబ్
ఇస్మాయీల్ (అ)
ముజర్
ఇల్‌యాస్
ముద్‌రికహ్
ఖుజైమహ్
కనానహ్
అన్నజర్
మాలిక్
ఫహర్ (ఖురైష్)
గాలిబ్
లుఅయ్
కఅబ్
ముర్రహ్
కిలాబ్
ఖుసై
అబ్దె మునాఫ్
హాషిమ్
అబ్దుల్ ముత్తలిబ్
అబ్దుల్లాహ్
అల్‌జర్రాహ్
హిలాల్
ఉహైబ్
జబ్బహ్
అల్‌హారిస్
అమ్ర్
నుఫైల్
అబ్దుల్ ఉజ్జా
రియాహ్
అబ్దుల్లాహ్
ఖరత్
రజాహ్
అదీ
ఉస్మాన్
ఆమిర్
అమ్ర్
కఅబ్
సఅద్
తైమ్
ఉహైబ్
అబ్దె ఔఫ్
అబ్ద్
అబ్దె మునాఫ్
అల్‌హారిస్
జుహ్రహ్
ఖువైలద్
అసద్
అబ్దుల్ ఉజ్జా
అబుల్ ఆస్
ఉమయ్యహ్
అబ్దె షమ్స్
10 మంది స్వర్గస్థులలో ఒకరు
దైవప్రవక్త (స) పూర్వీకులు
తండ్రి మరియు కుమారుని సంబంధం
ముజర్‌కు 10 వ స్థానంలో ఉన్న తాతయ్య
ఇది వంశం, చరిత్ర, జీవితచరిత్ర మరియు ప్రత్యేక జీవితచరిత్రలకు సంబంధించిన పుస్తకాలన్నింటిలోనూ పేర్కొనబడి ఉంది.
మబర్రతుల్ ఆల్ వల్ అస్‌హాబ్. ఫోన్ : 2560203. ఫ్యాక్స్ : 2560346. పోస్ట్‌బాక్స్ : 12421. అష్షామియహ్ పోస్టల్ కోడ్ : 71655. కువైట్. www.almabarrah.net. Email: almabarrah@gmail.com

# ఇరవయ్యవ  పోస్టర్

## స్వర్గలోక ప్రవేశపు శుభవార్తను పొందిన పదిమంది దైవప్రవక్త సహచరులు (రజి)

ఈ పోస్టర్ లో దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) వంశం గురించి పేర్కొనడం జరిగింది. అలాగే స్వర్గలోక ప్రవేశపు శుభవార్తను పొందిన పదిమంది దైవప్రవక్త సహచరుల (రజి) వంశం దైవప్రవక్త (స) వంశంతో ఎక్కడయితే కలుస్తుందో దానిని సైతం వెల్లడించడం జరిగింది. ఈ దైవప్రవక్త సహచరులు (రజి) స్వర్గస్తులనే విషయానికి సంబంధించి ఎన్నో హదీసులు ఉల్లేఖించబడి ఉన్నాయి. వాటిలో ఇమామ్ అబూదావూద్ తమ 'సునన్' లో ప్రస్తావించిన ( సంపుటి : 2 / పేజీ / 623 ) ఒక హదీసు ఈ విధంగా ఉంది :

హజ్రత్ సఈద్ బిన్ జైద్ (రజి) నిలబడి ఈ విధంగా పేర్కొన్నారు: నేను దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ఈ విధంగా పలుకుతూ ఉండగా విన్నాననే విషయానికి గాను సాక్ష్యం పలుకుతున్నాను : పదిమంది వ్యక్తులు స్వర్గస్తులు. దైవప్రవక్త (స) స్వర్గస్తులు, అబూబకర్ (రజి) స్వర్గస్తులు. ఉమర్ (రజి) స్వర్గస్తులు, ఉస్మాన్ (రజి) స్వర్గస్తులు, అలీ (రజి) స్వర్గస్తులు, తల్హ (రజి) స్వర్గస్తులు, జుబైర్ బిన్ అవామ్ (రజి) స్వర్గస్తులు, సఅద్ బిన్ మాలిక్ (రజి) స్వర్గస్తులు, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) స్వర్గస్తులు. ఒకవేళ నేను కోరుకుంటే పదవ వ్యక్తి పేరునూ వెల్లడించగలను " ప్రజలు " ఆ వ్యక్తి ఎవరు?" అని ప్రశ్నించగా దైవప్రవక్త (స) కొంతసేపటి వరకు మౌనం వహించారు. అప్పుడు ప్రజలు " ఆ వ్యక్తి ఎవరు? " అని ప్రశ్నించగా  దైవప్రవక్త (స) ఇలా పలికారు: " ఆయన సఈద్ బిన్ జైద్ "

పరిశీలించదగిన కొన్ని విషయాలు క్రింద పేర్కొనబడుతున్నాయి :

( 1 ) వీరు వంశం రీత్యా దైవప్రవక్త (స) కు ఎంతో దగ్గరగా ఉన్నవారు మరియు ప్రారంభ కాలంలో ఇస్లాంను స్వీకరించినవారు.

( 2 ) వీరందరి తండ్రి ఇస్మాఈల్ బిన్ ఇబ్రాహీమ్ (అ). అలాగే వీరి దైవప్రవక్త మరియు సహచరులు హజ్రత్ ముహమ్మద్ (స).

( 3 ) వీరిలో ఏ ఒక్కరి వంశాన్నయినా దూషించడమనేది స్వయంగా దైవప్రవక్త (స) వంశాన్ని దూషించడంతో సమానం.

( 4 ) వీరిలో ఇద్దరు జేహ్రహ్ తెగతో సంబంధాన్ని కలిగియున్నారు. ( దైవప్రవక్త (స) మేనమామ యొక్క వంశం). వారు సఅద్ మరియు అబ్దుర్రహ్మాన్ (రజి) .

( 5 ) అబూబకర్ సిద్దీఖ్ (రజి) మరియు తల్హ (రజి) లు తైమ్ తెగతో సంబంధాన్ని కలిగియున్నారు.

( 6 ) వారిలో ఇద్దరు దైవప్రవక్త సహచరులు (రజి), అనగా  ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) మరియు సఈద్ బిన్ జైద్ (రజి) అదీ తెగతో సంబంధాన్ని కలిగియున్నారు.

( 7 ) వారిలో కేవలం హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) మాత్రమే తమ తండ్రి సైతం ముస్లిం అయిన గౌరవాన్ని పొందియున్నారు.

( 8 ) నలుగురు ఖలీఫాలు (ఇస్లామీయ ధార్మిక ప్రతినిధులు) మరియు సలహా మండలికి చెందిన ఆరుగురు సభ్యులు సైతం వీరిలోనే చేరియున్నారు.

( 9 ) వీరిలో అందరికంటే ముందుగా మరణించినవారు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి). అందరికంటే చివర మరణించినవారు హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ (రజి).

( 10 ) వీరిలో హజ్రత్ ఉమర్ (రజి), హజ్రత్ ఉస్మాన్ (రజి), హజ్రత్ అలీ (రజి), హజ్రత్ తల్హ (రజి) మరియు హజ్రత్ జుబైర్ (రజి) లు వీరమరణం (షహాదత్) పొందారు.


( 11 ) వీరందరూ బద్ర్ యుద్ధంలో పాల్గొన్న దైవప్రవక్త సహచరులు (రజి) (వారు స్వయంగా అందులో పాల్గొన్నారు లేదా ఆదేశానుసారం పాల్గొన్నవారిగా పరిగణించబడ్డారు). అలాగే వారిలో కేవలం హజ్రత్ ఉస్మాన్ (రజి) తప్ప మిగిలినవారందరూ 'బైఅతె రిజ్వాన్' (ధర్మప్రమాణం) లోనూ పాల్గొన్నారు. వాస్తవానికి బైఅతె రిజ్వాన్ ' కు కారకులు స్వయంగా హజ్రత్ ఉస్మాన్ (రజి).

దైవప్రవక్త (స) సంతతి మరియు
సహచరులు (రజి)
ప్రేమ మరియు సామీప్యం

# విశ్వాసుల మాతృమూర్తులు

مبرّة الآل والأصحاب

## దైవప్రవక్త (స) సతీమణులు




ఈ వంశవృక్షం ముఖ్యంగా చరిత్ర, అనువాదాలు మరియు జీవితచరిత్రలకు సంబంధించిన గ్రంథాలన్నింటిలోనూ పేర్కొనబడి ఉంది. వారిలో కేవలం జువైరియహ్ బిన్‌తె హారిస్ (రజి) విషయంలో, ఆనగా ఆవిడ ఖహ్‌తాన్‌తో సంబంధాన్ని కలిగియున్నారా లేక ఖుమ్‌అహ్ బిన్ ఇల్‌యాస్ బిన్ ముజర్ బిన్ అద్‌నాన్ తో సంబంధాన్ని కలిగియున్నారా అనే విషయంలో అభిప్రాయ భేదం ఉంది. వంశచరిత్ర నిపుణులలో అత్యధికులు మొదటి అభిప్రాయాన్ని కలిగియున్నారు.

వంశ పితామహుని సంబంధం | తండ్రి మరియు సంతానం మధ్య సంబంధం | దైవప్రవక్త (స) పూర్వీకులు | దైవప్రవక్త (స) సతీమణి

మబర్రతుల్ ఆల్ వల్ అస్‌హాబ్. ఫోన్ : 2560203. ఫ్యాక్స్ : 2560346. పోస్ట్‌బాక్స్ : 12421. అష్షామియహ్ పోస్టల్ కోడ్ : 71655. కువైట్. www.almabarrah.net. Email: almabarrah@gmail.com

# ఇరవై ఒకటవ  పోస్టర్

## దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సతీమణులు

ఈ పోస్టర్ లో మీకు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) మరియు ఆయన సతీమణుల (రజి) వంశం యొక్క ఏకీభావం గోచరిస్తుంది. ఇందులో పదకొండుమంది దైవప్రవక్త (స) సతీమణుల గురించి దైవప్రవక్త (స) తో వారు కలిగియున్న వంశపరమైన సామీప్యం రీత్యా ప్రస్తావించడం జరిగింది. దైవప్రవక్త (స) సతీమణుల జీవితచరిత్రలను అధ్యయనం చేసినప్పుడు క్రింద పేర్కొనబడిన కొన్ని విషయాలు మన ముందుకొస్తాయి:

( 1 ) జువైరియహ్ బిన్తె హారిస్ ముస్తల్ఖియహ్ దైవప్రవక్త (స) వంశంతో సంబంధాన్ని కలిగిలేరు. ఎందుకంటే ప్రాధాన్యత ఇవ్వబడిన వాక్కు ప్రకారం చెప్పవలసి వస్తే ఆవిడ ఖహ్తాన్ తో సంబంధాన్ని కలిగియున్నారు. అదేవిధంగా సఫియ్యహ్ బిన్తె హై బిన్ అఖ్తబ్ కూడా ఆయన (స) వంశంతో సంబంధాన్ని కలిగిలేరు. ఎందుకంటే ఆవిడ ఇస్హాఖ్ బిన్ ఇబ్రాహీమ్ (అ) వంశానికి చెందినవారు.

( 2 ) ప్రపంచంలోని మహిళలందరికీ నాయకురాలయిన హజ్రత్ ఖదీజహ్ బిన్ ఖువైలద్ మరియు జైనబ్ బిన్తె ఖుజైమహ్ (రజి) తప్ప మిగిలిన సతీమణులందరూ దైవప్రవక్త (స) పరమపదించిన తర్వాత మరణించడం జరిగింది.

( 3 ) దైవప్రవక్త (స) సతీమణులందరూ 'బఖీత్ ' అనే శ్మశానవాటికలో ఖననం చేయబడ్డారు. కేవలం హజ్రత్ ఖదీజహ్ (రజి) మక్కాలోని 'హజూన్' అనే శ్మశానవాటికలో మరియు హజ్రత్ మైమూనహ్ (రజి) సరఫ్ అనే ప్రదేశంలో ఖననం చేయబడ్డారు.

( 4 ) దైవప్రవక్త (స) తర్వాత అందరికంటే ముందు జైనబ్ బిన్తె జహష్ (రజి) హిజ్రీ. 20 లో మరణించారు. జైనబ్ బిన్తె జహష్ (రజి) తమ మాతృమూర్తి అయిన ఉమైమహ్ బిన్తె అబ్దుల్ ముత్తలిబ్ ( దైవప్రవక్త (స) మేనత్త ) వైపు నుంచి కూడా దైవప్రవక్త (స) తో వంశపరమైన సంబంధాన్ని కలిగియున్నారు.


( 5 ) హజ్రత్ ఆయిషహ్ (రజి) ద్వారా (2210),  హజ్రత్ ఉమ్మె సల్మహ్ (రజి) ద్వారా (378), హజ్రత్ మైమూనహ్ (రజి) ద్వారా (78), హజ్రత్ ఉమ్మె హబీబహ్ (రజి) ద్వారా (65), హజ్రత్ హఫ్సహ్ (రజి) ద్వారా (60),  హజ్రత్ జైనబ్ బిన్తె జహష్ (రజి) ద్వారా (11), హజ్రత్ సఫియ్యహ్ (రజి) ద్వారా (10), హజ్రత్ జువైరియహ్ (రజి) ద్వారా (7) మరియు హజ్రత్ సౌదహ్ (రజి) ద్వారా (5) హదీసులు ఉల్లేఖించబడ్డాయి.

( 6 ) దైవప్రవక్త (స) సతీమణులందరిలో కేవలం హజ్రత్ ఆయిషహ్ (రజి) మాత్రమే దైవప్రవక్త (స) ను వివాహమాడినప్పుడు కన్యగా ఉన్నారు.

( 7 ) వారిలో అందరికంటే చివర మరణించినవారు ఉమ్మె సల్మహ్ (రజి). ఆవిడ హిజ్రీ. 61 లో మరణించారు.

( 8 ) అందరికంటే చివర దైవప్రవక్త (స) హజ్రత్ మైమూనహ్ (రజి) ను హిజ్రీ. 7 లో వివాహమాడారు.

ఇది విశ్వాసుల మాతృమూర్తులయిన, దైవప్రవక్త (స) సతీమణుల వంశం. ఇది దైవప్రవక్త (స) తో వైవాహిక సంబంధాన్ని కలిగియుండడంతో పాటు దైవప్రవక్త (స) వంశంతో కలిసి రెట్టింపు విలువను సంతరించుకుంటుంది.



దైవప్రవక్త (స) సంతతికి చెందినవారు మరియు సహచరులు (రజి) పరస్పరం బంధువులు మరియు స్నేహితులు
సహచర్యం మరియు సామీప్యం రెండింటినీ పొందినవారు
مبرة الآل والأصحاب
ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్)
ఫాతిమహ్
ఉమ్మె కుల్సూమ్
రుఖయ్యాహ్
జైనబ్
అబ్దుల్లాహ్
ఉమామహ్
అలీ
ఖాసిమ్
ఇబ్రాహీమ్
అబ్దుల్లాహ్
హారిస్
అబూతాలిబ్
జుబైర్
మఖూమ్
అబూలహబ్
అబ్దుల్లాహ్
హమ్‌జహ్
అబ్బాస్
సఫియ్యాహ్
ఆతికహ్
అర్వా
హింద్
అర్వా
అబ్దుల్లాహ్
సఫియ్యాహ్
ఉమ్ముజ్జుబైర్
ఉత్బహ్
ముతబ్
దరహ్
నబీఅహ్
ఖాలిదహ్
ఆజహ్
జైనబ్
ఉమ్మె కుల్సూమ్
హసన్
హుసైన్
అఖీల్
జాఫర్
అబ్దుల్లాహ్
ఔన్
ముహమ్మద్
ఉమ్మె తాలిబ్
ఫాతిమహ్
ఉమామహ్
యఅలా
ఉమ్మె కుల్సూమ్
ఉమ్మె హబీబ్
సఫియ్యాహ్
ఆమినహ్
ఉమ్ముల్ ఫజల్
అమ్మారహ్
మఅబద్
అబ్దుర్రహ్మాన్
హారిస్
ఔన్
తమామ్
ఫజల్
ఉబైదుల్లాహ్
కసీర్
అబ్దుల్లాహ్
ఖుసమ్
ఖదీజహ్ బిన్తె ఖువైలిద్
ఉమ్మె సల్‌మహ్ హింద్ బిన్తె అబీ ఉమయ్యాహ్
సౌదహ్ బిన్తె జమ్‌అహ్
మైమూనహ్ బిన్తె అల్ హారిస్
జైనబ్ బిన్తె ఖుజైమహ్
జువైరియహ్ బిన్తె అల్ హారిస్
ఉమ్మె హబీబహ్ బిన్తె అబీ సుఫ్‌యాన్
ఆయిషహ్ బిన్తె అబీ బకర్
హఫ్‌సహ్ బిన్తె ఉమర్
జైనబ్ బిన్తె జహష్
సఫియ్యాహ్ బిన్తె హై
అబ్దుల్ ముత్తలిబ్
హాషిమ్
అబ్దె మునాఫ్
ఖుసయ్
కిలాబ్
మురహ్
కఅబ్
లుఅయ్
గాలిబ్
ఫహర్ (ఖురైష్)
మాలిక్
నజర్
కనానహ్
ఖుజైమహ్
ముద్‌రకహ్
ఇల్‌యాస్
ముజర్
ఇస్మాఈల్ (అ)
ఇబ్రాహీమ్ (అ)
వీరు దైవప్రవక్త సహచరులు (రజి) అనే విషయంలో అభిప్రాయ భేదముంది
వీరు సంతానమా కాదా అనే విషయంలో అభిప్రాయ భేదముంది
వీరు దైవప్రవక్త (స) కుటుంబీకులా కాదా అనే విషయంలో అభిప్రాయ భేదముంది
వీరు ముస్లింలు అనే విషయంలో అభిప్రాయ భేదముంది
దైవప్రవక్త (స) కుమారులు
దైవప్రవక్త (స) కుమార్తెలు
దైవప్రవక్త (స) సతీమణులు (విశ్వాసుల మాతృమూర్తులు)
దైవప్రవక్త (స) యొక్క ముస్లింలయిన పినతండ్రులు
దైవప్రవక్త (స) యొక్క ముస్లింలు కాని పినతండ్రులు
దైవప్రవక్త (స) మేనత్తలు
పురుషులు
స్త్రీలు
సంతానం లేనివారు
పితామహుని సంబంధం
సఫియ్యాహ్ బిన్తె హై బిన్ అఖ్‌తబ్ ఇస్‌హాఖ్ సంతతికి చెందినవారు
జువైరియహ్ బిన్తె హారిస్ (రజి) విషయంలో ఆవిడ ఖుజాఅహ్‌తో సంబంధాన్ని కలిగియున్నారా లేక ఖమ్‌అహ్ బిన్ ఇల్‌యాస్ బిన్ ముజర్ బిన్ అద్‌నాన్ తో సంబంధాన్ని కలిగియున్నారా? అనే విషయంలో అభిప్రాయభేదముంది. వంశచరిత్ర నిపుణులు మొదటి అభిప్రాయాన్ని కలిగియున్నారు.
ఇది వంశం, చరిత్ర, జీవితచరిత్రకు సంబంధించిన గ్రంథాలలో పేర్కొనబడి ఉంది. అయితే ఇందులో ఉన్న వైరుధ్యాన్ని మేము సంకేతరూపం ద్వారా స్పష్టీకరించాము
ఇవి దైవప్రవక్త (స) సంతతితో సంబంధాన్ని కలిగియుండిన, దైవప్రవక్త (స) యొక్క పవిత్ర కాలపు సౌభాగ్యాన్ని పొందిన, దైవప్రవక్త (స) ను విశ్వసించిన గౌరవనీయ వ్యక్తుల పేర్లు, కనుక వారికి సామీప్యం మరియు ప్రేమ అనే రెండు గౌరవాలూ ప్రాప్తమయ్యాయి
www.almabarrah.net. E-mail : almabarrah@gmail.com. Ph : 2560203 - 2552340 - Fax : 2560346.
Post Box G 12421, Asshamia - Code No: 71655 - Kuwait

# ఇరవై రెండవ  పోస్టర్

## దైవప్రవక్త (స) సహచర్యం మరియు సామీప్యం రెండింటినీ పొందినవారు

పాఠకులారా ! మీ ముందు వందకు మించిన సంఖ్యలో దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సామీప్యం మరియు సహచర్యం రెండింటి గౌరవాన్ని పొందిన శుభప్రదులయిన వ్యక్తుల పేర్లు ఉన్నాయి.

వీరు ఎటువంటి శుభప్రదులయిన వ్యక్తులంటే వీరికి వంశం రీత్యా దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) గారి సామీప్యం ప్రాప్తమయితే, ఆయన (స) జీవితకాలంలో ఆయనను విశ్వసించి ఆయనను అనుసరించిన కారణంగా వీరికి దైవప్రవక్త సహచరులుగా పరిగణించబడే సౌభాగ్యమూ ప్రాప్తమయింది.


గౌరవనీయ పాఠకులారా ! వంశం రీత్యా దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) గారి సామీప్యాన్ని పొందడమనేది స్వయంగా ఒక విశిష్టత మరియు గౌరవమనే విషయం మీకు తెలిసే ఉంటుంది. అటువంటి గౌరవాన్ని పొందినవారు దైవప్రవక్త (స) తాతగారయిన హాషిమ్ సంతతికి చెందినవారు. వారికి దానం చేయడం నిషిద్ధం (హరామ్). వారితో పాటు దైవప్రవక్త (స) సతీమణులు (విశ్వాసుల మాతృమూర్తులు) సైతం చేరియున్నారు.

ఈ శుభప్రదులయిన వ్యక్తుల పట్ల మనం కలిగియున్న ప్రేమ మనం వారి పేర్లను ప్రస్తావించాలని, వారి పట్ల సంతుష్టిని కలిగియున్నట్లుగా మనం ప్రకటించాలని, వారి విలువను మరియు స్థాయిని గుర్తించాలని కోరుతుంది.

వీరు ఎటువంటి గొప్ప వ్యక్తులంటే వీరికి 'సహాబీ' (దైవప్రవక్త సహచరుడు) అనే పదం యొక్క నిర్వచనం పూర్తిగా వర్తిస్తుంది. అనగా వీరు ఎటువంటి వ్యక్తులంటే వీరు విశ్వాసపు స్థితిలోనే దైవప్రవక్త (స)ను కలుసుకున్నారు మరియు విశ్వాసపు స్థితిలోనే వీరి మరణం సంభవించింది.

మేము ఈ పోస్టర్‌లో దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) కుమార్తెలను, సతీమణులను, మేనత్తలను మరియు కుమారులను ప్రత్యేకపరిచాము. అలాగే స్త్రీపురుషుల మధ్య సైతం మేము వ్యత్యాసాన్ని కనబరిచాము. అలాగే అభిప్రాయభేదమున్న మరియు నిశ్చయంగా నిరూపితమయిన పేర్ల మధ్య సైతం మేము వ్యత్యాసాన్ని వ్యక్తపరిచాము.

అల్లాహ్ మనల్ని వారి అడుగుజాడలలో నడుచుకునేవారిగా మలచుగాక మరియు వారితో పాటే మనకూ 'జన్నతుల్ ఫిర్‌దౌస్' గా పిలువబడే అత్యున్నత స్వర్గంలో స్థలాన్ని ప్రసాదించుగాక ! (ఆమీన్)


దైవప్రవక్త (స) సంతతి మరియు సహచరుల (రజి) మధ్య పరస్పర ప్రేమ మరియు సామీప్యం
హఫ్సహ్ బిన్తె ముహమ్మద్ (దీబాజ్)
مبرة الآل والأصحاب
ఖలీఫాలు, తల్హా మరియు జుబైర్ ల మనవరాలు (కుమారుని మరియు కుమార్తె యొక్క కుమార్తె)
జుబైర్ బిన్ అవామ్ (రజి) అసదీ
అబూబకర్ సిద్దీఖ్ (రజి) తైమీ
ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) అదవీ
ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) ఉమవీ
తల్హా బిన్ ఉబైదుల్లాహ్(రజి) తైమీ
అలీ బిన్ అబూతాలిబ్ (రజి) హాషిమీ
అస్మా బిన్తె అబూబకర్ (రజి) తైమియహ్
అబ్దుల్లాహ్ (రజి) అదవీ
ఉమ్మె ఇస్హాఖ్ బిన్తె తల్హా తైమియహ్
హుసైన్ షహీద్ (రజి) హాషిమీ
ఉర్వహ్ అసదీ
హఫ్సహ్ అదవీ
అమ్ర్ ఉమవీ
ఉస్మాన్ అసదీ
అబ్దుల్లాహ్ అల్‌మత్‌రఫ్ ఉమవీ
ఫాతిమహ్ బిన్తె హుసైన్ హాషిమియహ్
ఖదీజహ్ అసదియహ్
ముహమ్మద్ అద్దీబాజ్ ఉమవీ
హఫ్సహ్ ఉమవియ్యహ్
ప్రధాన ఆధార గ్రంథాలు
- అల్‌ముహబ్బర్ అబ్ ఇబ్నె హబీబ్ 1 / 404
- అల్ మద్‌హష్ అబ్ ఇబ్నె జాజీ, పేజీ /69
- అల్‌జూహరహ్ ఫీ నస్‌బిన్నబీ వల్ అస్హాబ్ అబ్ బరీ, 1 / 273
- అల్ మఆరిఫ్ అబ్ ఇబ్నె ఖతీబహ్, పేజీ / 200
- షరహ్ నహజుల్ బలాగహ్ అబ్ ఇబ్నె అబీ అల్ హదీద్, 15 / 266
ఈ పట్టిక ద్వారా దైవప్రవక్త (స) సంతతి మరియు దైవప్రవక్త సహచరుల (రజి) మధ్య గల వంశానుగతమైన మరియు అత్తవారింటి బంధుత్వాలు వెల్లడవుతాయి. దీనిద్వారా తెలిసే మరొక విషయమేమిటంటే హఫ్సహ్ బిన్ ముహమ్మద్ (అద్దీబాజ్), అబూబకర్ సిద్దీఖ్ (రజి), ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి), ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి), అలీ బిన్ అబూతాలిబ్ (రజి), తల్హా బిన్ ఉబైదుల్లాహ్ మరియు జుబైర్ బిన్ అవామ్ (రజి) ల మనుమరాలు (కుమారుని లేదా కుమార్తె యొక్క కుమార్తె).
ఇది దైవప్రవక్త (స) సంతతి మరియు దైవప్రవక్త సహచరుల (రజి) మధ్య మనోజ్ఞమయిన పరస్పర సంబంధాలుండేవనే విషయానికి స్పష్టమైన ఆధార ప్రమాణంగానూ నిలుస్తుంది.
తండ్రి మరియు సంతానం మధ్య గల సంబంధం
వైవాహిక సంబంధం
హఫ్సహ్ (రజి) కు యొక్క స్వర్గస్థులైన తాతయ్య (తల్లి యొక్క మరియు తండ్రి యొక్క తండ్రి)

# ఇరవై మూడవ  పోస్టర్

## ఖలీఫాల (ఇస్లామీయ ధార్మిక ప్రతినిధులు), తల్‌హ (రజి) మరియు జుబైర్ (రజి) ల మనుమరాలు (కుమారుని కుమార్తె మరియు కుమార్తె యొక్క కుమార్తె)

### హఫ్సహ్ బిన్‌తె ముహమ్మద్ అద్దీబాజ్

దాదాపు నూటయాభై (150) సంవత్సరాల సుదీర్ఘకాలం తర్వాత కూడా దైవప్రవక్త (స) సంతతి మరియు దైవప్రవక్త సహచరుల (రజి) మనుమల మధ్య మంచి సంబంధాలు స్థిరంగా కొనసాగాయి. దానికి సంబంధించిన ఆధార ప్రమాణం మీ ముందు ఉన్న ఈ పోస్టరే !

ఈవిడ న్యాయాన్ని కాంక్షించే ఇమామ్ మరియు సన్మార్గాన్ని పొందిన ఖలీఫహ్ అయిన ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) గారి మనుమడయిన అబ్దుల్లాహ్  అల్ మత్‌రఫ్ మనుమరాలయిన హఫ్సహ్ అద్దీబాజ్.

ఈవిడ దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) , హజ్రత్ అబూబకర్ (రజి), హజ్రత్ ఉమర్ (రజి), హజ్రత్ ఉస్మాన్ (రజి), హజ్రత్ అలీ (రజి), హజ్రత్ తల్‌హ (రజి) మరియు హజ్రత్ జుబైర్ (రజి) ల ద్వారా ప్రభవించిన మహిళ !

ఆవిడ మాతృమూర్తి ఖదీజహ్ బిన్‌తె ఉస్మాన్ బిన్ ఉర్‌వహ్ బిన్  జుబైర్.

ఉర్‌వహ్ బిన్ జుబైర్ మాతృమూర్తి అస్‌మా బిన్‌తె అబూబకర్ సిద్దీఖ్ (రజి)

ఆవిడ తండ్రి అయిన ముహమ్మద్ (అద్దీబాజ్) గారి మాతృమూర్తి ఫాతిమహ్ బిన్‌తె హుసైన్ బిన్ అలీ.

ఫాతిమహ్ బిన్‌తె హుసైన్ మాతృమూర్తి ఉమ్మె ఇస్‌హాఖ్ బిన్‌తె తల్‌హ బిన్ ఉబైదుల్లాహ్.

అలాగే అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ మాతృమూర్తి అయిన హఫ్సహ్ బిన్‌తె అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ బిన్ ఖత్తాబ్. ఆవిడనే 'జైనబ్ బిన్‌తె అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ' అని కూడా పిలుస్తారు.

గౌరవనీయ పాఠకులారా ! వారి మధ్య ఎంతటి స్థాయిలో సామూహికత మరియు సమైక్యత ఉన్నాయో మీరు స్వయంగా పరిశీలించి ఉంటారు.

అలాగే దైవప్రవక్త (స) సంతతి మరియు దైవప్రవక్త సహచరుల (రజి) సంతానం అసత్య ప్రచారాలకు మరియు వైరుధ్యాలకు ఎంతగా దూరంగా ఉండేవారో కూడా మీరు పరిశీలించి ఉంటారు.


ఇస్లామీయ ధార్మిక ప్రతినిధుల (ఖులఫాయె రాషిదీన్) ఆఖరి పరిపాలనాకాలం వరకు ఇస్లామీయ విజయాలు
దైవప్రవక్త (స) సంతతి
మరియు సహచరులు (రజి)
ప్రేమ మరియు సామీప్యం
مبرة الآل والأصحاب
యూరప్
రూమ్
కాన్స్టాంటినోపిల్ (ఇస్తాంబోల్)
సఖలియహ్
ఖైర్వాన్
ఖజ్వీన్ సముద్రం
పురాత్ ద్వీపం
పురాత్
సరియా దేశం
కూఫహ్
అలెగ్జాండ్రియా
ఫస్తాత్
ఈజిప్టు
ఆఫ్రికా
ఆసియా
సింధ్
భారతదేశం
మదీనహ్ మునవ్వరహ్
మక్కా ముకర్రమహ్
అరేబియా ద్వీపం
యమన్
అరేబియా సముద్రం
ఎర్రసముద్రం
సూడాన్
నైలునది
బహ్రైన్ అఖాతము (అరేబియా అఖాతము)
ముఆవియహ్ బిన్ అబీ సుఫ్యాన్
అబ్దుల్లాహ్ బిన్ అబీ సరహ్ (రజి)
సఅద్ బిన్ అబీ వఖాస్
ముసన్నా బిన్ హారిసహ్
హుజైఫహ్ బిన్ యమాన్
నుఅమాన్ బిన్ మఖ్రన్
అబూ మూసా అష్అరీ
ఖాలిద్ బిన్ వలీద్
అబూ ఉబైద్ అస్సఖఫీ
(రజి)
అబూ ఉబైదహ్ బిన్ జరాహ్
ఖాలిద్ బిన్ వలీద్
షర్జీల్ బిన్ హసనహ్
యజీద్ బిన్ అబీ సుఫ్యాన్
అమ్ర్ బిన్ ఆస్
(రజి)
అమ్ర్ బిన్ ఆస్ (రజి)
అబ్దుల్లాహ్ బిన్ అమిర్ కరీజ్
అబ్దుర్రహ్మాన్ బిన్ సమ్రహ్
అబ్దుల్లాహ్ బిన్ ఖాజిమ్ అస్సల్మీ
సహల్ బిన్ అదీ అల్ ఖజ్రజీ
సఈద్ బిన్ ఆస్ (రజి)
అలీ బిన్ అబూతాలిబ్ (రజి) హారిస్ బిన్ మర్రహ్ అబ్దీ నేతృత్వంలో ఒక సైన్యాన్ని సింధ్ వైపుకు పంపారు
అబ్దుల్లాహ్ బిన్ అబీ సరహ్ అఖ్బహ్ బిన్ నాఫి ఫహ్రీ (రజి)
ధర్మ పరివర్తన సంఘటన తర్వాత అబూబకర్ (రజి) ద్వారా అరేబియా సమైక్యత
అబూబకర్ (రజి) పరిపాలనాకాలంలో విజయాలు
ఉమర్ (రజి) పరిపాలనాకాలంలో విజయాలు
ఉస్మాన్ (రజి) పరిపాలనాకాలంలో విజయాలు
అలీ బిన్ అబూతాలిబ్ (రజి) పరిపాలనా-కాలంలో జరిగిన యుద్ధం
సర్వసైన్యాధ్యక్షులయిన దైవప్రవక్త సహచరులు (రజి)
ఈ యుద్ధంలో హసన్ (రజి), హుసైన్ (రజి) అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి), అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి), అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (రజి) మరియు అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆసీ (రజి) లు పాల్గొన్నారు
చరిత్ర గ్రంథాలలో ఈ విజయాలకు సంబంధించిన ప్రస్తావన పరంపరానుగతంగా లభిస్తుంది. కొన్ని ప్రధాన ఆధారాలు క్రింద పేర్కొనబడుతున్నాయి :
1. తారీఖె తిబ్రీ
2. తారీఖుల్ ఇస్లామ్ అజ్ జహబీ
3. అల్‌బదాయహ్ వన్నహాయహ్ అల్ హాఫిజ్ ఇబ్నె కసీర్
4. అల్ కామిల్ ఫిత్తారీఖ్ అజ్ ఇబ్నె అసీర్.
5. అల్‌మున్‌తజిమ్ అజ్ ఇబ్నె జౌజీ
6. మురవ్విజుజ్జహబ్ అజ్ మస్ఊదీ.
7. తారీఖుల్ యాఖూబీ
మబర్రతుల్ ఆల్ వల్ అస్‌హాబ్. ఫోన్ : 2560203. ఫ్యాక్స్ : 2560346. పోస్ట్‌బాక్స్ : 12421. అష్షామియహ్ పోస్టల్ కోడ్ : 71655. కువైట్.
www.almabarrah.net. Email: almabarrah@gmail.com

# ఇరవై  నాల్గవ పోస్టర్

## ఖలీఫాల (ఇస్లామీయ ధార్మిక ప్రతినిధులు) ఆఖరి పరిపాలనా కాలం వరకు ఇస్లామీయ విజయాలు

ఇస్లామీయ ఖలీఫాల (ఇస్లామీయ ధార్మిక ప్రతినిధులు) 30 సంవత్సరాల స్వల్పమైన పరిపాలనా కాలపరిమితిలో కొనసాగిన ఇస్లామీయ విజయాల విస్తృత పరంపర ఈ పట్టిక ద్వారా వెల్లడవుతుంది. ఎన్ని దేశాలయితే జయించబడ్డాయో వాటి నివాసులు ఇస్లాంను మరియు భాషను రెండింటినీ స్వీకరించారు. అలాగే వారు స్వయంగా సైన్యంలోనూ చేరారు. అనగా దైవప్రవక్త (స) సంతతి మరియు దైవప్రవక్త సహచరులు (రజి) ప్రజల ప్రాంతాల కంటే ముందు వారి హృదయాలను గెలుచుకున్నారు.

కాస్త మీరు ఆ కాలానికి చెందిన రవాణా సాధనాలను, వారి యుద్ధసామగ్రిని మరియు ఆయుధ సంపత్తిని అంచనా వేయండి. దానితోపాటే వారు విస్తృత స్థాయిలో సాధించిన విజయాలను చూడండి. నిశ్చయంగా మీకు దైవప్రవక్త (స) సంతతి మరియు దైవప్రవక్త సహచరుల (రజి) ధైర్యం మరియు వారి స్వచ్ఛమైన సంకల్పం గురించి తెలుస్తుంది.  మహోన్నతుడయిన అల్లాహ్ సత్యం పలికాడు : " ఇన్ తన్సురుల్లాహ  యన్సుర్కుమ్ వ యుసబ్బిత్ అఖ్దామకుమ్ "  ( ఒకవేళ మీరు అల్లాహ్‌కు ( ఆయన ధర్మానికి ) సహకరించిన పక్షంలో ఆయన మీకు సహకరిస్తాడు మరియు మిమ్మల్ని స్థిరంగా నిలుపుతాడు )  ( ఖుర్ఆన్, సూరహ్ : ముహమ్మద్ : ఆయత్ నెం : 7 )

అదేవిధంగా ఈ పట్టికలో మీకు ఎందరో సైన్యాధ్యక్షులయిన దైవప్రవక్త (స) సహచరులు కనిపిస్తారు. వారు ధర్మప్రచారం కొరకు మరియు ధర్మశాస్త్ర స్థాపన కొరకు భూమిలో ప్రాక్పశ్చిమాలను చుట్టేసారు.

ఇది దైవప్రవక్త (స) కుటుంబీకులకు సంబంధించిన ఒక ఉదాహరణ. దీని ద్వారా మీరు వారు ధర్మం కొరకు వివిధ దేశాలలో వ్యాపించడాన్ని చక్కగా అంచనా వేయగలరు. ఇబ్నె అబ్దుల్ బిర్ర్ ఉందులుసీ ఈ విధంగా పేర్కొన్నారు: " అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ (రజి) కుమారుల సమాధులు ఎంత దూరంగా ఉన్నాయో అంతగా మరెవరి సమాధులూ లేవు. వారి మాతృమూర్తి అయిన ఉమ్ముల్ ఫజల్ అందరినీ ఒకే ఇంటిలో కన్నారు. కానీ ఫజల్ అజ్నాదీన్ లో వీరమరణం పొందగా, మఅబద్ మరియు అబ్దుర్రహ్మాన్ లు ఆఫ్రికాలో మరణించారు. ఇక అబ్దుల్లాహ్ తాయిఫ్‌లో, ఉబైదుల్లాహ్ యమన్‌లో, ఖసమ్ సమర్ఖండ్‌లో మరియు కసీర్ యంబూత్‌లో మరణించారు.  ( అల్ ఇస్తీఆబ్ : 1 / 59 )

ఈ పట్టిక ద్వారా వెల్లడయ్యే మరొక విషయమేమిటంటే హసన్ (రజి), హుసైన్ (రజి), అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి), అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి), అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (రజి) మరియు అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ అల్ ఆస్ (రజి) తూర్పు దిశగా జర్జాన్ మరియు తమీసహ్ విజయంలో పాల్గొన్నారు. అలాగే పశ్చిమ దిశగా ఆఫ్రికా మరియు సబీతలహ్ విజయంలోనూ వారు పాలుపంచుకున్నారు.

# అల్‌ఫారూఖ్ పబ్లికేషన్స్ - కడప

## ప్రచురణ-జాబితా

### ఉర్దూ పుస్తకాల జాబితా

| | |
|---|---|
| 1. ముస్లిం ఔరత్ ఔర్ ఉస్‌కీ జిమ్మేదారియాఁ | రూ. 26 |
| 2. హజ్రత్ ఖదీజతుల్ కుబ్‌రా -ఉస్వహ్ - పైగామ్ | రూ. 30 |
| 3. నేక్ ఔరత్ కే బునియాదీ ఔసాఫ్ | రూ. 20 |
| 4. దౌరె హాజిర్ కే మజాహిబ్ ఔర్ ఫిర్ఖే | రూ.120 |
| 5. ఫైజానె రిసాలత్ | రూ.220 |
| 6. జౌజైన్ కే దర్‌మియాన్ ఇస్లామ్ కా నిజామె ముఆషిరత్ | రూ.100 |
| 7. పర్‌దహ్ క్యోఁ ? | రూ. 30 |
| 8. కుర్సీ పర్ నమాజ్ కే అహ్‌కామ్ | రూ. 60 |
| 9. దావతె ఇస్లామ్ అఖ్‌వామె ఆలమ్ ఔర్ బిరాదరానె వతన్ మే | రూ.120 |

### తెలుగు పుస్తకాల జాబితా

| | |
|---|---|
| 1. ఉత్తమ ఇల్లాలి లక్షణాలు | రూ. 20 |
| 2. నమాజ్ వైపుకు రండి | రూ. 40 |
| 3. పరదా ఎందుకు ? | రూ. 25 |
| 4. ముస్లిం మహిళ - ఆమె బాధ్యతలు | రూ. 20 |
| 5. హిందూ ధర్మగ్రంథాలలో మహాప్రవక్త (స) ప్రస్తావన | రూ. 25 |
| 6. డైలాగ్ | రూ. 40 |
| 7. ఖుర్‌ఆన్ మరియు ఆధునిక సైన్స్ | రూ. 100 |
| 8. హజ్, ఉమ్రహ్ యాత్రికుల మార్గదర్శి | రూ. 30 |
| 9. అజాన్ అంటే ఏమిటి ? | రూ. 30 |
| 10. హిస్నుల్ ముస్లిమ్ | రూ. 30 |
| 11. వరకట్నం ఒక సామాజిక ఉపద్రవం | రూ. 15 |
| 12. ఇస్లామీయ వ్యవస్థలో నికాహ్ | రూ. 15 |
| 13. తలాఖ్ - ఎప్పుడు ? ఎలా ? | రూ. 10 |
| 14. కువైట్ కబుర్లు | రూ. 40 |
| 15. హదీసు కానుక | రూ. 90 |
| 16. సన్మార్గ దర్శిని | రూ. 50 |
| 17. ముస్లిం పర్సనల్ లా | రూ. 40 |
| 18. భారత రాజ్యాంగం - యూనిఫాం సివిల్ కోడ్ | రూ. 20 |
| 19. ముస్లిమేతర సోదరులతో ఇస్లాం ప్రవక్త (స) వ్యవహార సరళి | రూ. 20 |
| 20. మహాప్రవక్త (స) జీవిత చరిత్ర | రూ. 325 |
| 21. హదీసు కిరణాలు - సంపుటి - 1 | రూ. 450 |
| 22. దైవప్రవక్త (స)కుటుంబీకులు మరియు సహచరులు (రజి) ప్రేమ మరియు సామీప్యం | రూ. |
| 23. విశ్వాసుల మాతృమూర్తుల విశిష్టతల పరిమళభరిత ప్రస్తావన | రూ. |
| 24. బైబిల్ దేవుని వాక్యమా | రూ. 50 |
| 25. సత్యాన్వేషణ | రూ. 20 |
| 26. హజ్‌యాత్ర | రూ. |

#### ముఖ్య గమనిక

' దైవప్రవక్త (స) కుటుంబీకులు మరియు సహచరులు (రజి) - ప్రేమ మరియు సామీప్యం ' అనే ఈ పుస్తకంలోని అంశాలకు సంబంధించి ఎవరయినా ఏమయినా సందేహాలను కలిగియున్న పక్షంలో క్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరు :

ఫోన్ : 9440708070, 9441403883

**అల్‌ఫారూఖ్ పబ్లికేషన్స్- కడప**

20 / 373, మస్తాన్‌వలీ స్ట్రీట్, కడప, ఆంధ్రప్రదేశ్, ఇండియా

Ph : 9440708070, 9441403883

08562 - 245161

Emails : alfarooqpublications@gmail.com

ciwskadapa@gmail.com


Website : www.kadapaciws.org

Account No : 400701010013133,

Vijaya Bank, Kadapa Branch


IFSC Code : VIJB0004007

















Ph : 2560203 - 2552340 - Fax : 2560346
Post Box : 12421, Ashshamiyah -
Code No. 7165 - KUWAIT
www.almabarrah.net.
Email : almabarrah@gmail.com
almabarrah

AL-FAROOQ PUBLICATIONS
20 / 373, Mastanvali Street, Kadapa
Ph : 9440708070, 9441403883